సూర్య
18 వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఆదివారం | 20 ఏప్రిల్ 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 177
| పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, చైత్ర బహుళ సప్తమి మ.2.06, పూర్వాషాఢ ఉ.7.36 వరకు, వర్జ్యం మ.3.46 నుంచి 5.24 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.32 నుంచి 5.21 వరకు

## ఈడీ ఛార్జిషీట్‌తో భయపడే ప్రసక్తే లేదు



6 లో

వక్ఫ్ (సవరణ) చట్టంలో పలు అంశాలపై కాంగ్రెస్ సహా ఇతర విపక్ష పార్టీలు లేవనెత్తిన అంశాలకు సుప్రీం కోర్టు కూడా ప్రాధాన్యం కల్పించిందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. వక్ఫ్ ఆస్తులపై వివాదాన్ని సృష్టించేందుకే ప్రభుత్వం 'వక్ఫ్ బై యూజర్' అంశాన్ని లేవనెత్తిందన్నారు.

## ఆధ్యాత్మిక యాత్రికులపై సైబర్ నేరగాళ్ల కన్ను

### కేంద్రం అలర్ట్!



6 లో

దేశంలో వేగంగా వృద్ధి చెందుతున్న ఆధ్యాత్మిక పర్యటకంపై సైబర్ నేరగాళ్ల కన్నుపడింది. ఈ పర్యటనకు వెళ్లేవారే లక్ష్యంగా ఆన్‌లైన్ కేటుగాళ్లు ఉచ్చులు పన్నుతున్నారు. ఫేక్ వెబ్‌సైట్లు, ఫేస్‌బుక్ పోస్టులు, గూగుల్ వంటి సెర్చింజన్లలో నకిలీ పెయిడ్ అడ్వర్టైజ్‌మెంట్లతో బోల్తా కొట్టిస్తున్నారు.

## నా పని నన్ను చేసుకోనివ్వండి..

● అమెరికాను గ్రేట్‌గా మారుస్తా : ట్రంప్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న డిపోర్టేషన్ విధానంపై ఇతర దేశాల్లోనే కాకుండా అగ్రరాజ్యంలోనూ వ్యతిరేకతలు నెలకొంటున్నాయి. కిల్మార్ అబ్రెగో గార్సియా అనే వ్యక్తిని ట్రంప్ యంత్రాంగం ఎల్ సాల్వెడార్‌కు బహిష్కరించిన విషయంపై తీవ్ర దుమారం రేగింది.



6 లో

## వాణిజ్య యుద్ధంపై
# భారత్-అమెరికా చర్చలు

● 23 నుంచి ఇరు దేశాలు చర్చలు జరపనున్నాయంటూ సమాచారం ● భారత్ - అమెరికా 'ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం' ● 'టర్మ్స్ ఆఫ్ రెఫరెన్సెస్'తో 19 అధ్యాయాలు

ట్రంప్ విధించిన సుంకాలతో ప్రపంచ మార్కెట్లు కుదేల్ అయిపోయాయి. లక్షల కోట్ల సంపద ఆవిరైపోయింది. అన్ని దేశాల నుంచి, ఆర్థిక నిపుణుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. దీంతో ట్రంప్ వెనుకడుగు వేశారు. దాదాపు 90 రోజుల పాటు సుంకాలను వాయిదా వేశారు.

వివరాలు-6లో



## తెలంగాణలో ఐటీ, ఫార్మా రంగంలో
# ప్రగతి సాధించాం

● రాష్ట్రంలో డ్రై పోర్ట్ ఏర్పాటు చేసుకోబోతున్నాం ● ప్రపంచంతో పోటీ పడేలా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందాం ● జపాన్ తెలుగు సమాఖ్యలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



2 లో

తెలంగాణలో ఐటీ, ఫార్మా రంగంలో సాధించాల్సినంత ప్రగతి సాధించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో డ్రై పోర్ట్ ఏర్పాటు చేసుకోబోతున్నామని, ప్రపంచంతో పోటీ పడేలా అభివృద్ధి చేసుకుందామని సీఎం పేర్కొన్నారు. జపాన్ తెలుగు సమాఖ్య నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. టోక్యోలో అభివృద్ధి చేసిన రివర్ ఫ్రంట్ పరిశీలించాం. నీరు మన సంస్కృతికి, అభివృద్ధికి ప్రతీక మూసీ నది ప్రక్షాళనకు కొంతమంది అడ్డుపడుతున్నారు.

## అఫ్గాన్‌లో భూకంపం

ఢిల్లీలోనూ ప్రకంపనలు

వివరాలు-6లో

## బీజేపీకి కేటీఆర్ కట్టు బానిస

● హెచ్‌సీయూపై బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీ నేతల దుష్ప్రచారం
● టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్


సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


## ధరణితో
# దందాలు

● అలాంటి వాటికి భూ భారతిలో చోటు లేదు ● భూ భారతిలో వాళ్ల ఆగడాలు బయటకు వస్తాయని అసత్య ఆరోపణలు ● మంత్రి సీతక్క



3 లో

దరణితో దందాలు చేసిన వారికి భూభారతిలో చోటు లేదని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

ఆదిలాబాద్ జిల్లాలో భూ భారతి చట్టంపై అవగాహన కార్యక్రమంలో మంత్రి సీతక్క పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.

## ప్రణాళికాబద్ధంగా యాసంగి
# ధాన్యం కొనుగోళ్ళు



3 లో

● దేశంలో అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించింది ● భారత ఆహార సంస్థ మార్గదర్శకాలు ప్రకారం బియ్యంలో నూకల 25 తగ్గకుండా చూడాలి ● 13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నాం : ఉత్తమ్ కుమార్ రెడ్డి

## సన్నబియ్యంతో భోజనం పెట్టిన దంపతులు

### నూతన వస్త్రాలు పెట్టిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న సన్నబియ్యం పంపిణీ పేదల కడుపు నింపుతోంది. ఇన్నాళ్లు దొడ్డు బియ్యం అన్నం తినలేక ఇబ్బంది పడిన వారు ఇప్పుడు రేవంత్ సర్కార్ సన్న బియ్యం అందిస్తుండడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మంత్రులు స్వయంగ లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి భోజనం చేస్తున్నారు. ఈ క్రమంలో రఘునాథాపలెం మండలం బూడిదేం పాడులో గుడిబండ్ల రాజారావు మంత్రి తుమ్మల నాగేశ్వరరావును భోజనానికి ఆహ్వానించారు.



2 లో

## 22న తెలంగాణ ఇంటర్
# ఫలితాలు



ఫలితాలను విడుదల చేయనున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

తెలంగాణలో విద్యార్థులు ఉత్కంఠగా ఎదురు చూస్తున్న ఇంటర్ రిజల్ట్స్ విడుదల చేసేందుకు ఇంటర్మీడియట్ బోర్డ్ రెడీ అయింది. ఈ నెల 22వ తేదీన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా ఫలితాలను రిలీజ్ చేయనున్నట్లు తెలిపింది. ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ ఫలితాలను ఒకేసారి విడుదల చేయబోతున్నారు.

## అంతా ఇంతే!




అప్పట్లో ఇస్తాంబుల్‌తో అన్నారు కదా మామా...!

## గగనతలంలో
# 'స్మైలీ ఫేస్'



6 లో

### ఆవిష్కృతం కానున్న అద్భుతం..!

ఎన్నో అద్భుతాలకు నెలవైన ఖగోళంలో ఓ అందమైన దృశ్యం ఆవిష్కృతం కానుంది. సౌర కుటుంబంలోని రెండు గ్రహాలు, నెలవంక (చంద్రుడు) సమీపంలోకి రానుండటంతో గగనతలంలో 'స్మైలీ ఫేస్' ఏర్పడనుంది. ఏప్రిల్ 25న ఈ దృశ్యం కనిపించనుందని సైన్స్ వెబ్‌సైట్ లైవ్‌సైన్స్ వెల్లడించింది.

## సమాజ సైనికులు
# జర్నలిస్టులు

రాజకీయ నేతలకు జర్నలిస్టులకు విడదీయరాని అనుబంధం ● జర్నలిస్టులకు అండగా నిలిచిన వడ్డేపల్లి రాజేశ్వరరావు ● జర్నలిస్టుల సంక్షేమానికి కోటి విరాళం ● తన జన్మదిన వేడుకల సందర్భంగా రూ. 25 లక్షల చెక్కు అందజేత ● అభినందించిన మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్



3 లో

సమాజంలో పని చేస్తున్న జర్నలిస్టులు సమాజానికి సైనికులని మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. శనివారం మల్కాజ్ గిరి పార్లమెంట్ పరిధిలోని పలు ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి రాజేశ్వరరావు జన్మదిన సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

## బీఆర్ఎస్ ఆవిర్భావ సభ



● తెలంఆణ ప్రజల ఇంటి పండుగ ● 27న జరిగే ఆవిర్భావ సభ కోసం దండులా కదలాలి ● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు

వివరాలు-2లో

## తెలంగాణ డిజిపిగా
# గర్విస్తున్నా

దేశంలోనే ప్రథమ స్థానం పొందిన తెలంగాణ పోలీస్ శాఖలో పనిచేస్తున్నందుకు గర్వపడుతున్నాను : డిజిపి డాక్టర్ జితేందర్



3 లో

ఇండియా జస్టిస్ రిపోర్ట్ 2025 పోలీస్ ర్యాంకింగ్ ప్రకారంగా మన తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ కు దేశంలోనే ప్రథమ స్థానం లభించిందని ఇక్కడ పని చేస్తున్నందుకు గర్వపడుతున్నానని రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ ఐపీఎస్ అన్నారు.



# ఐటీ, ఫార్మా రంగంలో ప్రగతి సాధించాం

- రాష్ట్రంలో డ్రై పోర్ట్ ఏర్పాటు
- ప్రపంచంతో పోటీ పడేలా రాష్ట్రాన్ని అభివృద్ధి
- జపాన్ తెలుగు సమాఖ్యలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణలో ఐటీ, ఫార్మా రంగంలో సాధించాల్సినంత ప్రగతి సాధించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో డ్రై పోర్ట్ ఏర్పాటు చేసుకోబోతున్నామని, ప్రపంచంతో పోటీ పడేలా అభివృద్ధి చేసుకుందామని సీఎం పేర్కొన్నారు. జపాన్ తెలుగు సమాఖ్య నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. టోక్యోలో అభివృద్ధి చేసిన రివర్ ఫ్రంట్ పరిశీలించాం. నీరు మన సంస్కృతి, అభివృద్ధికి ప్రతీక మూసీ నది ప్రక్షాళనకు కొంతమంది అడ్డుపడుతున్నారు. ఢిల్లీలో కాలుష్యంతో అన్ని సంస్థలకు సెలవులు ఇస్తున్న పరిస్థితి ఉంది. కేవలం కాలుష్యంతో ఢిల్లీ నగరం స్థంభించే పరిస్థితి ఉంటే.. మనం గుణపాఠం నేర్చుకోవాల్సిన అవసరం లేదా అని ప్రశ్నించారు. అందుకే హైదరాబాద్ లో మూసీ ప్రక్షాళన చేయాలని నేను చెబుతున్నా. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజనల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి అత్యంత కీలకమైన అంశాలు. తెలంగాణలో పెట్టుబడులు పెరగాలి, పరిశ్రమలు పెరగాలి, ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచాలనేదే ప్రభుత్వ ఉద్దేశం. ఈ తెలంగాణ అభివృద్ధిలో మీ అందరి సహకారం అవసరం.ఎవరికి చేతనైనంత వారు చేయగలిగింది చేస్తే.. ప్రపంచంతోనే మనం పోటీ పడొచ్చు. మీ ఆలోచనలను రాష్ట్ర ప్రభుత్వంతో పంచుకోండి. సొంత ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడంలో ఉన్న ఆనందం ఏమిటో మీకు తెలుసు అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

# బీజేపీకి కట్టు బానిస కేటీఆర్

- హెచ్‌సీయూపై బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీ నేతల దుష్ప్రచారం
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: కేటీఆర్కి టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. దొంగల ముఠాలా రాష్ట్రాన్ని పదేళ్లు దోచుకున్న మీరు అవినీతి కేసుల నుంచి తప్పించుకోవడానికి బీజేపీతో లోపాయికారీ ఒప్పందం పెట్టుకున్నారని, పదేళ్లలో రాష్ట్రాన్ని దోచుకోవడమే లక్ష్యంగా పనిచేసిన మీరు, మీ అక్రమాలపై కేంద్రం చర్యలు తీసుకోకుండా నరేంద్ర మోడీకి దాసోహమయ్యారని ఆయన మండిపడ్డారు. మీ బలహీనతలను ఆసరాగా తీసుకున్న బీజేపీ రాష్ట్రానికి న్యాయంగా రావాల్సిన వాటాలను, నిధులను ఇవ్వకుండా అన్యాయం చేసిందని మహేష్ గౌడ్ ఆరోపించారు. సొంత ప్రయోజనాలకే పెద్ద పీట వేసిన మీరు బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించకపోవడంతో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిందని, పదేళ్లలో కేంద్రంలోని బీజేపీ సర్కార్ ప్రవేశ పెట్టిన బిల్లులకు మద్దతు ఇచ్చింది మీరు కాదా కేటీఆర్ అని ఆయన ఆయన ధ్వజమెత్తారు. పదేళ్లలో మోడీ తీసుకున్న అనాలోచన నిర్ణయాలన్నింటికీ మద్దతిచ్చిన మీరు ఇప్పుడు కాంగ్రెస్ను ప్రశ్నించడం హాస్యాస్పదమని, కవితని లిక్కర్ స్కాం నుంచి కాపాడడానికి బీజేపీ కి ఊడిగం చేసిది నిజం కాదా? అని మహేష్ గౌడ్ ప్రశ్నించారు.

బీజేపీ కి కట్టు బానిసలా కేటీఆర్ పని చేస్తున్నారని, బీజేపీపై బీఆర్ఎస్ ప్రేమతోనే హెచ్సీయూ పై రెండు పార్టీ నేతల దుష్ప్రచారమన్నారు. సంఖ్యా బలం లేని బీజేపీ మీ పార్టీ అండ చూసుకొని పోటీ చేస్తోందని, లోకల్ బాడీ ఎన్నికలో బీజేపీని గెలిపించేందుకే కేటీఆర్ తాపత్రయమన్నారు. పదిహేను నెలల స్వల్ప కాలంలో రికార్డు స్థాయిలో పెద్ద ఎత్తున ఉద్యోగాలివ్వడం, రైతు, మహిళా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం, బీసీలకు 42 రిజర్వేషన్లు ఇవ్వడం, ఎస్సీ వర్గీకరణ చేయడం, పేదలకు సన్న బియ్యం అందించడం వంటి గొప్ప పనులను రేవంత్ రెడ్డి సర్కార్ చేపట్టినా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం మీ అజ్ఞానానికి నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు.

# సన్నబియ్యంతో భోజనం

## నూతన వస్త్రాలు పెట్టిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న సన్నబియ్యం పంపిణీ పేదల కడుపు నింపుతోంది. ఇన్నాళ్లు దొడ్డు బియ్యం అన్నం తినలేక ఇబ్బంది పడిన వారు ఇప్పుడు రేవంత్ సర్కార్ సన్న బియ్యం అందిస్తుండడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మంత్రులు స్వయంగ లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి భోజనం చేస్తున్నారు. ఈ క్రమంలో రఘునాథపాలెం మండలం బూడిదేం పాడులో గుడిబండ్ల రాజారావు మంత్రి తుమ్మల నాగేశ్వరరావును భోజనానికి ఆహ్వానించారు. గుడిబండ్ల రాజారావు దంపతులు సన్నబియ్యంతో భోజనం వడ్డించారు. సన్నబియ్యంతో భోజనం పెట్టిన దంపతులకు.. నూతన వస్త్రాలు పెట్టారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. దళిత నిరుపేదలు వారి ఇంట్లో కడువునిండా భోజనం పెట్టారు.. ఇంటిల్లిపాది సన్నబియ్యంతో కడువునిండా భోజనం చేస్తున్నామని సంతోషంగా చెప్పారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు.. దొడ్డుబియ్యంతో చాలా ఇబ్బంది పడ్డామని చెప్పారు.. సన్నబియ్యంకు బోనస్ ఇచ్చి మరీ కొని ఇవుడు తిరిగి వారికే ఇస్తున్నాం.. పేదలకు ప్రజలకు ఆహార భద్రత.. రైతుకు గిట్టుబాటు ధర. దేశంలోనే పేదలకు సన్నబియ్యం ఇస్తున్న ఏకైక ప్రభుత్వం రేవంత్ ప్రభుత్వం.. మొన్నటి వరకు సంపాదన మొత్తం తిండికే ఖర్చు అయ్యే పరిస్థితి ఉండేది.. పేదల నోట్లో మన్నుకొట్టి ఇన్నాళ్లు దళారులు దోచుకున్నారు.. జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఆఖరు లబ్ధిదారుడి వరకూ సన్నబియ్యం అందేలా చూడాలి.. ప్రజలు కూడా ఈ పథకాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు.

# 22న తెలంగాణ ఇంటర్ ఫలితాలు

## ఫలితాలను విడుదల చేయనున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణలో విద్యార్థులు ఉత్కంఠగా ఎదురు చూస్తున్న ఇంటర్ రిజల్ట్స్ విడుదల చేసేందుకు ఇంటర్మీడియట్ బోర్డ్ రెడీ అయింది. ఈ నెల 22వ తేదీన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా ఫలితాలను రిలీజ్ చేయనున్నట్లు తెలిపింది. ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ ఫలితాలను ఒకేసారి విడుదల చేయబోతున్నారు. నాంపల్లిలోని ఇంటర్మీడియట్ బోర్డు ఆఫీసులో 22వ తేదీన ఉదయం 11 గంటలకు డిప్యూటీ సీఎం భట్టి ఫలితాలను విడుదల చేస్తారని ఇంటర్ బోర్డు వెల్లడించింది. ఈ కార్యక్రమంలో ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య సహా ఇతర అధికారులు పాల్గొనే అవకాశం ఉంది. ఇంటర్ ఫలితాలు నేరుగా ఇంటర్మీడియట్ బోర్డు అధికారిక వెబ్సైట్ లో అందుబాటులో ఉండనున్నాయి. అయితే, తెలంగాణ వ్యాప్తంగా ఇంటర్ పరీక్షలు మార్చ్ 5 నుంచి 25వ తేదీ వరకు జరిగాయి. 9, 96,971 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు. మార్చ్ 18వ తేదీ నుంచే 19 కేంద్రాల్లో స్పాట్ వాల్యుయేషన్ ను ఇంటర్ బోర్డు స్టార్ట్ చేసింది. అనుకున్న సమయానికే ఫలితాలు విడుదల చేసేలా పకడ్బందీగా చర్యలు చేపట్టింది. కాగా, తొలిసారిగా ర్యాండం రీవాల్యుయేషన్ సైతం నిర్వహించి ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఇంటర్మీడియట్ బోర్డ్ తగిన జాగ్రత్తలు తీసుకుంది. ఫలితాల వెల్లడి తర్వాత రీకౌంటింగ్, రీవాల్యుయేషన్కు సైతం అవకాశం ఇవ్వనున్నారు. నెల రోజుల్లో సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించేలా ఏర్పాట్లు చేయనున్నారు.

# 2 వేల మంది రీపోస్టు చేశారు

- వారిపై చర్యలు తీసుకుంటున్నారా?
- ఐఏఎస్ అధికారిణి స్మితా సభర్వాల్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: ఐఏఎస్ అధికారిణి స్మితా సభర్వాల్ కు గచ్చిబౌలి పోలీసులు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. కంచ గచ్చిబౌలి భూముల అంశంలో ఆమెకు ఈనెల 12న నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసులపై ఆమె ఎక్స్ వేదికగా స్పందించారు. పోలీసులకు పూర్తిగా సహకరించినట్లు తెలిపారు. చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా పోలీసులు అడిగిన ప్రశ్నలకు వివరణ ఇచ్చినట్లు చెప్పారు. తాను రీపోస్టు చేసినట్లే రెండు వేల మంది చేసినట్లు పేర్కొన్నారు. వాళ్లందరిపైనా ఇలాంటి చర్య తీసుకుం టున్నారా..? అని ప్రశ్నిం చారు. చట్టం అందరికీ సమానమా.. ? ఎంపిక చేసిన వారినే టార్గెట్ చేస్తున్నా రా..? అని స్మితా సభర్వాల్ అడిగారు. కంచ గచ్చి బౌలిలో వన్యప్రాణుల పరిస్థితి ఇదం టూ వైరల్ అయిన నకిలీ ఫొటో లను ఆమె సోషల్మీడియాలో షేర్ చేసిన నేప థ్యంలో పోలీసులు నోటీసులు ఇచ్చారు.

# జై బాపు, జై భీం, జై సంవిధాన్

- ప్రగతిశీల భారత్ సైద్ధాంతిక పునాది
- తెలంగాణ సాంస్కృతిక సారథి డాక్టర్ జి. వెన్నెల గద్దర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారత జాతీయ కాంగ్రెస్ జై బావు, జై భీమ్, జై సంవిధాన్ అనే కొత్త నినాదాన్ని ఆవిష్కరించింది – ఇది అహింస, సామాజిక న్యాయం రాజ్యాంగ సూత్రాల పరిరక్షణ ప్రధాన విలువలు దాని అచంచలమైన నిబద్ధతను తెలువుతుంది. ఈ నినాదం భారతదేశ చారిత్రక చిహ్నాలకు కేవలం నివాళి మాత్రమే కాదు, మన దేశ ప్రజాస్వామ్య స్ఫూర్తిని వునరుజ్జీవింప జేస్తూ మరింత సమగ్రమైన చైతన్యవంతమైన దేశాన్ని వునర్నిర్మించడానికి ఒక వ్యూహాత్మక ప్రణాళిక. జై బావు – మహాత్మా గాంధీ ఎల్లప్పుడూ భారతీయ రాజకీయాల నైతిక ఆధ్యాత్మిక దిక్సూచిని మూర్తీ భవించారు, సత్యం, అహింస, ఐక్యతను ప్రోత్సహిస్తున్నారు. శాంతియుత ప్రతిఘటన, సమ్మిళిత పాలన ఆయన సూత్రాలు లక్షలాది మందికి స్ఫూర్తినిస్తూ ఉన్నాయి. రాజకీయ విభజన, సామాజిక అసమ్మతి పెరుగుతున్న కొద్దీ, నేడు గాంధీని ప్రార్థించడం అట్టడుగు స్థాయిలో కరుణ, నైతిక నాయకత్వం సాధికారత యొక్క కీలకమైన అవసరాన్ని గుర్తు చేస్తుంది.జై భీమ్ – భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, దళితులు, ఆదివాసీలు, ఓబీసీలు మహిళలు వంటి అణగారిన వర్గాలకు పీడిత తాడిత ప్రజలకు మార్గదర్శి. జై భీమ్ కేవలం నినాదం కాదు, ఇది పాతుకుపోయిన అసమానతలను నిర్మూలించడానికి మరియు సమాన సమాజాన్ని నిర్మించడానికి నిబద్ధత. ఏ పౌరుడు కూడా వెనుకబడి ఉండకుండా చూసుకోవడానికి అంబేద్కర్ ప్రతిష్టించిన సామాజిక న్యాయ సూత్రాలను నిలబెట్టడానికి కాంగ్రెస్ ప్రతిజ్ఞ చేసింది. జై సంవిధాన్ – ప్రజాస్వామ్య సంస్థలు పెరుగుతున్న సవాళ్లను ఎదుర్కొంటున్న యుగంలో, రాజ్యాంగం ప్రతి పౌరుడి హక్కులకు అంతిమ రక్షణగా నిలుస్తుంది. జై సంవిధాన్ పిలువు నేటి రాజకీయ పరిస్థితుల్లో ఉన్న ప్రాథమిక సూత్రాలు లౌకికవాదం, సమాఖ్యవాదం చట్ట పాలన, విలువలు కాపాడడానికి కాంగ్రెస్ అంకితభావానికి అద్దం పడుతుంది. ఈ మూడు స్తంభాలు – గాంధీ నైతిక విలువలు, సామాజిక న్యాయం, అంబేద్కర్ దృష్టి రాజ్యాంగం హక్కుల హామీ – కాంగ్రెస్ యొక్క వునరుద్ధరించబడిన రాజకీయ దిశకు వునాదిని ఏర్పరుస్తాయి. ఇది కేవలం నినాదం కాదు, ప్రజల విశ్వాసాన్ని వునరుద్ధరించడానికి, సంస్థలను బలోపేతం చేయడానికి న్యాయమైన సంపన్నమైన భవిష్యత్తు కోసం భారత ప్రజలతో కాంగ్రెస్ నిలబడుతుందని నిర్ధారించడానికి ఇది ఒక సమగ్ర రోడ్మ్యాప్. ఈ వునరుద్ధరించబడిన సైద్ధాంతిక చట్రంతో, కాంగ్రెస్ పార్టీ భారత రాజకీయాల్లో దాని ఔచిత్యాన్ని వునరుజ్జీవింప చేసుకునే దిశగా ఒక మార్గాన్ని రూపొందిస్తోంది. ఎన్నికల ఎదురుదెబ్బలు సంస్థాగత సవాళ్లను భరించిన తర్వాత, కొత్త తరం నాయకులకు అధికారం ఇవ్వడం, దాని అట్టడుగు నెట్వర్కు్న వునరుజ్జీవింపజేయడం భారతీయ సమాజంలోని విభిన్న నిర్మాణాలను ప్రతిబింబించడం ద్వారా కాంగ్రెస్ వునరుజ్జీవనానికి అవకాశాన్ని చూస్తోంది.

మహిళా నాయకత్వం ప్రాతినిధ్యానికి నిబద్ధత

ప్రతిభావంతులైన మహిళా నాయకుల చరిత్ర ఉన్నప్పటికీ, నాయకత్వ పాత్రలలో, ఎన్నికల వేదికపై మహిళలు తక్కువగా ప్రాతినిధ్యం వహిస్తున్నారని కాంగ్రెస్ గుర్తించింది. 2024 లో కాంగ్రెస్ అభ్యర్థులలో 14% మాత్రమే మహిళలు, అలాగే పార్టీలో కీలక పదవుల్లో 20% కంటే తక్కువ మంది మహిళలు ఉన్నారు. రాయ్పూర్ 2023 తీర్మానాన్ని అమలు చేయడానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది, అఖిల భారత కాంగ్రెస్, ప్రదేశ్ కాంగ్రెస్ లలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు మహిళలకు 50% రిజర్వేషన్లు ఉండేలా చూసుకుంటుంది. న్యాయ్, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం, ఎంఎస్పీ, అగ్నిపథ్, రిజర్వేషన్ విధానాలు, సమగ్ర కుల గణన వంటి విజయాల గురించి మెరుగైన కమ్యూనికేషన్ ద్వారా ఆశించిన స్థాయిలో ప్రచారం లేదు . కాంగ్రెస్ తన విజయాలు విస్తృతం చేసుకోవడానికి, ప్రజలతో కనెక్ట్ అవ్వడానికి మరింత ప్రభావవంతమైన కమ్యూనికేషన్ వ్యూహంలో భాగమే ఈ కార్యక్రమం. 2029 ఎన్నికల వైపు అడుగులు వేస్తున్నప్పుడు, అది మరింత సమ్మిళితమైన ప్రాతినిధ్య శక్తిగా అభివృద్ధి చెందాలి. ఇందులో దళిత, వెనుకబడిన తరగతులు, మైనారిటీ ప్రాంతీయ వర్గాల నుంచి ఎక్కువ మంది నాయకులు నిర్ణయం తీసుకునే పాత్రల్లో చేర్చడం దీని పర్యవసానం. బీహార్ , కేరళ, అస్సాం, తమిళనాడు, పుదుచ్చేరి పశ్చిమ బెంగాల్ (2026) వంటి రాష్ట్రాల్లో జరగబోయే ఎన్నికలు ఈ పరివర్తనను పరీక్షించడం కీలకమైనవి. 2029 కోసం కార్యాచరణకు పిలువునిస్తోంది.

# సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ తనిఖీ

## దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ నిన్న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లో తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో ఆయనతో పాటు సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ భర్తేష్ కుమార్ జైన్ ఇతర సీనియర్ రైల్వే అధికారులు కూడా ఉన్నారు.సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లో జరుగుతున్న వునరాభివృద్ధి పనులపై ఆయన వివరణాత్మక సమీక్ష నిర్వహించారు. రైల్వే స్టేషన్‌కు ఇరువైవులా (అంటే ప్లాట్ఫామ్ నంబర్ 1 నంబర్ 10 వైవు) వునరభివృద్ధి పనుల వురోగతిని ఆయన పరిశీలించారు. ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయడానికి పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. జనరల్ మేనేజర్ స్టేషన్‌లోని ప్రయాణీకుల సౌకర్యాలను కూడా సమీక్షించారు. ప్లాట్‌ఫారమ్ ల విస్తరణ పనులను సులభతరం చేయడానికి కొన్ని ప్లాట్‌ఫారమ్‌లను తాత్కాలికంగా మూసివేసినందున ట్రాఫిక్ రద్దీని నివారించడానికి అదనవు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాబోయే స్టేషన్ బుకింగ్, పార్కింగ్ మరియు సర్క్యులేటింగ్ ప్రాంతాలలో కొనసాగుతున్న పనులను కూడా ఆయన పరిశీలించారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వునరాభివృద్ధి పనులను, అత్యున్నత ప్రమాణాల భద్రతను కొనసాగిస్తూ ప్రయాణీకుల సజావుగా రాకపోకలను నిర్ధారించడానికి సికింద్రాబాద్ డివిజన్ అధికారులు చేపట్టిన సమగ్ర చర్యలను జనరల్ మేనేజర్ వివరణాత్మకంగా సమీక్షించారు.గణనీయమైన మౌలిక సదుపాయాల మార్పులతో కూడిన వునరాభివృద్ధి పనుల దృష్ట్యా సమర్థవంతమైన జనసమూహ నిర్వహణ, భద్రతా వ్యవస్థ లో మెరుగుదలలు మరియు ప్రయాణీకుల సహాయ చొరవలు అవసరమని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రయాణీకులకు ఇబ్బంది లేని ప్రయాణాన్ని సులభతరం చేయడానికి సరైన సంకేతాల ఏర్పాటుతో సహా అనేక కీలక చర్యల అమలును ఆయన పరిశీలించారు.

# ధరణితో దందాలు

- అలాంటి వాటికి భూ భారతిలో చోటు లేదు
- భూ భారతిలో వాళ్ల ఆగడాలు బయటకు వస్తాయని అసత్య ఆరోపణలు
- మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరోప్రతినిధి: ధరణితో దందాలు చేసిన వారికి భూభారతిలో చోటు లేదని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఆదిలాబాద్ జిల్లాలో భూ భారతి చట్టంపై అవగాహన కార్యక్రమంలో మంత్రి సీతక్క పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. గత పదేళ్లుగా ఆక్రమించిన భూ భాగోతం మొత్తం బయటకొస్తుందనే భయం వారికి పట్టుకుంది.. ఇంట్లో కూర్చొని ధరణి తయారు చేశారు.. విచ్చల విడిగా దొంగ వార్తలు ప్రచురిస్తున్నారు.. భూ భారతిలో వాళ్ల ఆగడాలు బయటకు వస్తాయనే అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారు.. తప్పుడు వార్తలకు ప్రయార్టీ ఇస్తున్నారు.. ప్రజలు ఆలోచించాలి అని సూచించారు. వాళ్ల లాగా దొంగ మాటలు చెప్పి అధికారంలోకి రాలేదు.. మాది ప్రజల ప్రభుత్వం.. ధరణికి భూ భాతరతికి చాలా తేడా ఉంద అని మంత్రి సీతక్క వెల్లడించింది. అయితే, అధికారులు తప్పుడు పనులు చేయకండి అని మంత్రి సీతక్క కోరారు. గత ప్రభుత్వం వీఆర్ఓలను వాడుకోని వదిలేశారు.. పేదల హక్కులు తీసేసి బడా బాబులకు అనుకూలంగా వాడుకున్నారు.. ఇక, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో కొంత మంది లీడర్లు డిక్టేటర్లుగా వ్యవహరిస్తున్నారు.. మంత్రి వర్గ విస్తరణలో ఉమ్మడి జిల్లాకు ప్రయార్టీ ఉంటదని తేల్చి చెప్పింది. స్థానిక సంస్థల ఎన్నికలు ఉంటాయి.. బీసీ బిల్లు కోసం ఎదురు చూస్తున్నాం అని పేర్కొనింది. జిల్లాలో ఎన్ని గ్రూవులు ఉన్నా సరే నేను సిన్సియర్ గా పని చేస్తున్నాను.. కొంత మంది తప్పును ప్రశ్నిస్తే వాళ్లకు నచ్చడం లేదు.. ఎంపీ ఎన్నికల్లో 4 లక్షల ఓట్లు తెప్పించాం.. అక్కడక్కడ లీడర్లు వేరే వాళ్లకు పదవు ఇవ్వొద్దని అంటున్నారు.. అలాంటి ఆలోచన తప్పు అన్నారు. రాజకీయం అంటేనే అందరు ఉండాలి.. అప్పుడు పబ్లిక్ లీడర్ గా పేరు వస్తుందని సీతక్క తెలియజేశారు.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది కాంగ్రెస్

## వన్ నేషన్ వన్ ఎలక్షన్స్ కార్యక్రమంలో ఎంపీ ఈటల



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ ఖూనీ చేసింది. అందుకు ఇందిరా గాంధీ జైలు పాలైందనీ ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎమర్జెన్సీ కోసం, రాష్ట్రాల్లో ప్రభుత్వాలను కూలగొట్టడానికి రాజ్యాంగ సవరణలు చేస్తే.. 370 ఆర్టికల్ రద్దు చేసి జమ్మూ కాశ్మీర్ ను దేశంలో అంతర్భాగం చేసింది. సవరణలు దేశహితం కోసం చేసిన పార్టీ బీజేపీ. కనుచూవు మేరలో కాంగ్రెస్ గెలవదు. పెట్టుబడులు రేవంత్ రెడ్డి తిరిగితే రావు.మోదీ అందిస్తున్న సురక్షిత పాలన వల్ల వస్తున్నాయి. అంబేద్కర్ ను అవమానించిన కాంగ్రెస్ కు రాజ్యాంగాన్ని పట్టుకొనే నైతికహక్కు లేదు. మహిళలకు 33 % రిజర్వేషన్ ఇచ్చింది బీజేపీ. వన్ నేషన్ వన్ ఎలక్షన్ చేయాలనుకుంటే ఆపే శక్తి ఎవరికీ లేదు. అంబేద్కర్ అందించిన రాజ్యాంగం అందరికీ ఒకే ఓటు హక్కు కల్పించింది. పదవి కొనుక్కుంటే వచ్చేది కాదు, ప్రజల ఆత్మను ఆవిష్కరించి ఓటు వేస్తే వచ్చేది. పదవి ఎవరి తాత జాగీరు కాదు. రాజ్యాంగబద్ధమైనదన్నారు. వన్ నేషన్, వన్ ఎలక్షన్ ఇప్పుడేదో కొత్తగా తీసుకువస్తున్న కార్యక్రమం కాదు. 1951, 57, 62, 67 నాలుగు సార్లు దేశంలో రాష్ట్రాలకుదేశానికి ఒకేసారి ఎన్నికలు జరిగాయి. కానీ స్వార్థం పెరగడం, దేశహితం లేకపోవడంతో రాష్ట్రాలు విడివిడిగా ఎన్నికలు నిర్వహించుకున్నాయి. . కానీ 1980 లో బీజేపీ ఏర్పడ్డప్పుడే వన్ నేషన్ వన్ ఎలక్షన్ విధానం ఉండాలని చెప్పారు. భారత్ లోన్ కాదు ఇండోనేషియా, అమెరికా, స్విట్జర్ ల్యాండ్ అనేక దేశాల్లో వన్ నేషన్ వన్ ఎలక్షన్ విధానం అమల్లో ఉంది. కానీ మన దేశంలో గాడి తప్పిందన్నారు. కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా ప్రగతినగర్ లో జరిగిన ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి, ఐఆర్ఎస్ చీఫ్ కమీషనర్ ( రిటైర్డ్) వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు మాధవి, జయశ్రీ, మాజీ శాసనసభ్యులు సుభాష్ రెడ్డి, కాంతారావు, వేణుగోపాల్ రెడ్డి, గిరివర్ధన్ రెడ్డి, దివాకర్, విఘ్నేశ్వర చారి, ప్రసన్న, పట్నాయక్, కార్పొరేటర్లు శేషగిరి, మహేందర్, విజయలక్ష్మి, సుబ్బారావు, నరేంద్ర, ప్రసాద్, భిక్షపతి తదితరులు హాజరయ్యారు.



# బీఆర్ఎస్ అబద్ధాల పార్టీ

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి ఉంది : కేకే మహేందర్ రెడ్డి

తెలంగాణ బ్యూరోప్రతినిధి: బీఆర్ఎస్ అబద్ధాల పార్టీ అని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్దంగా ఉందని కాంగ్రెస్ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి స్పష్టం చేశారు. సిరిసిల్ల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేకే మహేందర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ వుట్టింది అబద్ధవు ప్రచారాలతో అని ఆయన విమర్శించారు. ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారని అని ఆరోపించారు. కేసీఆర్ నిరాహార దీక్ష చేస్తానని చెప్పి, జ్యూస్ తాగిన వ్యవహారాన్ని ప్రజలు మర్చిపోలేరు అని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది సోనియా గాంధీ తీర్మానంతోనే అని గుర్తుచేశారు. ఆమె మాటకు నిలబడిన గొప్పతనం గుర్తు చేస్తూ, రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా పని చేస్తోందన్నారు కేకే. ఆర్థికంగా రాష్ట్రం కష్టాల్లో ఉన్నా, సోనియా గాంధీ ఆదేశాలతో, రాహుల్ గాంధీ మార్గదర్శకత్వంలో ప్రతి ఒక్క హామీని అమలు చేస్తోంది కాంగ్రెస్ సర్కార్ అని తెలిపారు. రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనల ద్వారా లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చారని చెప్పారు కేకే. ఉచిత బస్సు సేవలు, ఉచిత విద్యుత్, రైతు బంధు, మహిళా సంక్షేమం వంటి పథకాలు ప్రజలకు అందిస్తున్నామని ఆయన తెలిపారు. సెంట్రల్ యూనివర్సిటీకి భూమి కేటాయించిందెవరు? కాంగ్రెస్ ప్రభుత్వం కదా.. అని కేకే ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలు దాన్ని అడవి ప్రాంతమని చెబుతూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని కేకే మహేందర్ ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పార్టీని అబద్ధాల యూనివర్సిటీగా అభివర్ణిస్తూ.. వారి నాయకులు ఒక మాట, వారి వారసులు మరో మాట మాట్లాడుతున్నారంటూ ఆయన విమర్శించారు. ఫేక్ మాస్టర్ లవి అన్నీ ఫేక్ ముచ్చట్లే, అంటూ ఆయన ఎద్దేవా చేశారు కేకే మహేందర్. బీజేపీ ఎప్పుడూ ప్రజల కోసం పోరాడలేదని, కాంగ్రెస్ మాత్రం చట్టాలపై నమ్మకంతో ముందుకు సాగుతుందని చెప్పారు. అసెంబ్లీకి బయపడే బీఆర్ఎస్ నేతలు, అసెంబ్లీ పని ఎరిగని బీజేపీ నేతల మధ్య ప్రజలకు అన్యాయం జరగకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుదిట్టంగా ముందుకు వెళ్తుందని కేకే మహేందర్ రెడ్డి స్పష్టం చేశారు.

# చంద్రబాబు జన్మదిన వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తాం

## టీడీపీ జాతీయ ప్రచార కార్యదర్శి జే.దశరథ్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: నేడు తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా టీటీడీపీ ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జాతీయ ప్రచార కార్య దర్శి జె దశరథ్ మీడియా ప్రతినిధులు తో చెప్పారు ముఖ్యంగా దేశంలోనే అత్యంత ప్రాచుర్యం పొందిన నాయకులలో ఒకరైన చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని ఒక సంవత్సరంపాటు నిర్వహించేలా అధిష్ఠానవర్గం ఆదేశాలు ఇవ్వాలని ఈసందర్భంగా కోరారు. తెలుగు దేశం పార్టీ జాతీయ స్థాయిలో గతంలో దేశంలోనే ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న విషయం అధిష్ఠానవర్గం పరిగణలోకి తీసుకొని వివిధ రాష్ట్రాల్లో పాటు తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ఘనంగా నిర్వహించారని పేర్కొన్నారు ముఖ్యంగా హైదరాబాద్ నుండి ఆదిలాబాద్ వరకూ ఎంతో ఘనంగా నారాచంద్రబాబు పుట్టిన రోజు వేడుకలను జరపాలని పేర్కొన్నారు.

## 27న వరంగల్‌లో జరిగే సభకు

# దండులా కదలిరండి

- తెలంఆణ ప్రజల ఇంటి పండుగ
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: హైదరాబాద్లోని కాలనీలు, బస్తీల్లో పార్టీ జెండా ఎగురవేసి, 27న జరిగే ఆవిర్భావ సభ కోసం దండులా కదలాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలువునిచ్చారు. ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ ఆవిర్భావ సభ తెలంఆణ ప్రజల ఇంటి పండుగ అని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ నేతలు, కార్యకర్తలతో తెలంగాణ భవన్లో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ సన్నాహక సమావేశంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరిస్తామని తెలిపారు. కౌన్సిలర్లకు విప్ జారీ చేస్తామని, ధిక్కరించిన వారిపై చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. సీఎం రేవంత్ రెడ్డి పిచ్చి పనులతో కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో అసహ్యం పెరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రజలే బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తారని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ సాధించిన విజయాలు అసమాన్యమైనవని, అనితర సాధ్యమైనవని కొనియాడారు. 2017 జీహెచ్ఎంసీ ఎన్నికల్లో 150కి 99 కార్పొరేట్ స్థానాలు గెలిచి బీఆర్ఎస్ చరిత్ర సృష్టించిందని చెప్పారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్లో క్లీన్ స్వీప్ చేశామన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఓఆర్ఆర్ లోపల గులాబీ జెండానే ఎగిరిందని తెలిపారు. హైదరాబాద్ వాసుల ముందు కాంగ్రెస్, బీజేపీ మాయమాటలు, దొంగనాటకాలు పనిచేయవని అన్నారు. హైడ్రా పేరుతో సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అరాచకం సృష్టించారని కేటీఆర్ అన్నారు. తన అన్న ఇంటిని కూల్చలేదు, ధనవంతుల ఇళ్లను ముట్టుకోలేదని తెలిపారు. గరీబోళ్ల ఇండ్లను కోర్టు సెలవులు చూసుకుని హైడ్రా ప్రతాపం చూపించిందని విమర్శించారు. హైకోర్టు మొట్టికాయలు వేసినా హైడ్రా తన పనితీరు మార్చుకోలేదని అన్నారు. హైడ్రా దెబ్బ, రేవంత్ చేతగానితనానికి హైదరాబాద్లో రియల్ ఎస్టేట్ పతనమైందని తెలిపారు. లక్ష మంది ఉపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రెక్కాడితే గాని డొక్కాడని పేదల కడువు కాంగ్రెస్ కొట్టిందని అన్నారు. ఆరు గ్యారంటీల అమలుకు డబ్బులు లేవని అంటున్న సీఎం రేవంత్ రెడ్డి.. లక్షన్నర కోట్లతో మూసీ సుందరీకరణ అంటున్నారని మండిపడ్డారు. మూసీతో మురిసే రైతులు ఎందరు? వచ్చే ఉద్యోగాలు ఎన్ని? అని అంటే రేవంత్ రెడ్డి దగ్గర సమాధానం లేదని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఎస్టీపీలను కట్టి మూసీలోకి వ్యర్థాలు పోకుండా చేశామని గుర్తుచేశారు. మూసీ కోసం ఇండ్లను కోల్పోయినవారు బూతులు తిడితే కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా, ఈ సన్నాహక సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేషన్ ఛైర్మన్లు, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు



# కురుమ-యాదవులకు మంత్రి పదవి ఇవ్వకపోతే రాష్ట్రం అగ్నిగుండమే !

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:భవిష్యత్తులో జరగబోయే క్యాబినెట్ విస్తరణలో కురుమ-యాదవులకు మంత్రి పదవి ఇవ్వాలని బీసీ జనసభ అధ్యక్షుడు రాజారామ్ యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం ఉదయం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో యాదవ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్యతోపాటు రాజారామ్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజకీయంగా బీసీలను.. ముఖ్యంగా కురుమ-యాదవులను అణిచివేసే కుట్ర సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్నారని ఆరోపించారు. రాబోయే రోజుల్లో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో కురుమ-యాదవులకు మంత్రి పదవి ఇవ్వకపోతే రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుందని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరుతో ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. బీసీ బిల్లులను అసెంబ్లీలో ప్రవేశపెట్టి చేతులు దులువుకున్నారని విమర్శించారు. బీసీల పట్ల ముఖ్యమంత్రికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే బీసీ బిల్లులను గవర్నర్ చేత ఆమోదింపజేసి స్థానిక సంస్థలు-విద్యా, ఉద్యోగ రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని అన్నారు. రాజ్యాంగ రక్షణ, 9వ షెడ్యూల్ పేరుతో బీసీలను మరోసారి వచించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. మంత్రివర్గంలో స్థానం కల్పించకపోతే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కురుమ-యాదవుల సత్తా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. మంత్రివర్గ విస్తరణలో స్థానం కల్పించకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గద్దె దించేందుకు కురుమ-యాదవులంతా సిద్ధంగా ఉండాలని రాజారాం యాదవ్ కోరారు.

# ప్రణాళికాబద్ధంగా యాసంగి ధాన్యం కొనుగోళ్లు

● దేశంలో అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ● భారత ఆహార సంస్థ మార్గదర్శకాలు ప్రకారం బియ్యంలో నూకల 25 తగ్గకుండా చూడాలి ● ఐకెపి, సహకార సంఘాలు ద్వారా కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

● 13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ

● నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో ఎక్కడైనా త్రాగు నీటి సరఫరా ఇబ్బందులు, కొరత ఉంటే సమాచారం అందించాలి

● రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి




మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి......ప్రణాళికాబద్ధంగా యాసంగి ధాన్యం కొనుగోలు చేయాలని. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.శనివారం హైదరాబాద్ డా బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సన్న బియ్యం సరఫరా, యాసంగి ధాన్యం కొనుగోలుపై పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కు నర్సాపూర్ ఆర్టీవో కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , పౌర సరఫరాల అధికారి సురేష్ రెడ్డి ఇతర జిల్లా అధికారులతో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాలు కారణంగా తడిసిన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి ఆదేశించారు. దేశంలో అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిందని

అన్నారు. వానాకాలంలో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, యాసంగిలో 127.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చిందని అన్నారు. వానాకాలం పంట కొనుగోలులో.ఎలాంటి ఇబ్బందులు లేకుండా కోనుగోలు జరిగిందని, యాసంగి పంట కూడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా సజావుగా కొనుగోలు చేయాలని సూచించారు. వానా కాలం పంట కొనుగోలుపై కలెక్టర్ లను, అదనపు కలెక్టర్ లను, పౌర సరఫరాల అధికారులను, ఇతర సిబ్బందిని మంత్రి అభినందించారు. ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాలు, తరుగు పేరుతో కోతలు లేకుండా కొనుగోలు చేయు విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, అందుకు అనుగుణంగా జిల్లాలలో ఐకెపి, సహకార సంఘాలు ద్వారా కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలలో ఎక్కడైనా కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు పరికరాలు కొరత ఉంటే తక్షణమే కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. భారత ఆహార సంస్థ మార్గదర్శకాలు ప్రకారం బియ్యంలో నూకల శాతం 25 దాటకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వం అందించే ధర కంటే అధిక ధర అందిస్తే మాత్రమే రైతులు ప్రైవేట్ గా విక్రయాలు చేసుకోవాలని, తక్కువ ధరకు ఎట్టి పరిస్థితుల్లో అమ్ముకోవద్దని అన్నారు. మన రాష్ట్రంలో ప్రజలు దొడ్డు రకం బియ్యం తినడం మానేశారని ఆపేసారని తెలిపారు. 84 శాతం జనాభాకు రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అయిందని, పేదలు, ప్రజలు సన్న బియ్యాన్ని సంతోషంతో తీసుకుంటున్నారని దీని ద్వారా 84 శాతం జనాభాకు ఆహార భద్రతకు సుస్థిరత ఏర్పడిందని అన్నారు.13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. సన్న బియ్యం నాణ్యతపై సామాజిక మాధ్యమాల్లో అక్కడక్కడ వస్తున్న వ్యతిరేక వార్తలను పరిశీలించి తప్పుడు వార్తలైతే వెంటనే ఖండించాలని మంత్రి అధికారులకు



సూచించారు.నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో ఎక్కడైనా త్రాగు నీటి సరఫరా ఇబ్బందులు, కొరత ఉంటే సమాచారం అందించాలని పరిష్కరించేందుకు కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ యాసంగి ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీగా కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ధాన్యం కొనుగోలుపై అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి కొనుగోలు ప్రక్రియపై సన్నద్ధత పై ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. సహకార సంఘాలు, మహిళ స్వయం సహాయక సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం ఏ గ్రేడ్ రకానికి 2320, బి గ్రేడ్ రకానికి 2300 ధరలను సూచించే విధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 50 శాతం కొనుగోలు కేంద్రాలు

మహిళా సమాఖ్యలకుకేటాయిస్తున్నామని, గ్రామ సమాఖ్యలకు ధాన్యం కొనుగోలుపై డిఆర్డీఏ ద్వారా శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో రైతులు ధాన్యం విక్రయాల్లో పాటించాల్సిన జాగ్రత్తల ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు నీడ కొరకు షామియానా, తాగునీరు, ప్యాడి క్లీనర్, మాయిశ్చర్స్, తూకపు యంత్రాలు, టార్పాలిన్లు, వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. సన్నరకం, దొడ్డు రకం ధాన్యం విడి విడిగా కొనుగోలు చేసేందుకు వీలుగా గుర్తింపునకు మార్కింగ్ చేయనున్నట్లు తెలిపారు.

తెలంగాణ యువతకు జపాన్‌లో

# ఉద్యోగ అవకాశాలు

రెండు జపనీస్ సంస్థలతో టామ్ కామ్ ఒప్పందాలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ యువతకు అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలను విస్తరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకేసింది. కార్మిక ఉపాధి శిక్షణ శాఖ అధ్వర్యంలోని తెలంగాణ ఓవర్సీస్ మాన్పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) జపాన్లోని రెండు ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. టెర్న్ (టీజీయూకే టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్), రాజ్ గ్రూప్ తో రాష్ట్ర ప్రభుత్వం ఎంవోయూలు చేసుకుంది. జపాన్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలో అధికారుల బృందం ఆ రెండు సంస్థల ప్రతినిధులతో చర్చలు జరిపింది. తెలంగాణలో నైపుణ్యమున్న నిపుణులను జపాన్లోని అధిక డిమాండ్ ఉన్న రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. టెర్న్ గ్రూప్ టోక్యోలో ప్రాంతీయ కార్యాలయంతో పాటు సాఫ్ట్వేర్, ఇంజనీరింగ్, స్కిల్డ్ వర్కర్ రంగాలలో అంతర్జాతీయ నియామకాలు చేపడుతుంది. రాజ్ గ్రూప్ జపాన్లో పేరొందిన నర్సింగ్ కేర్ సంస్థ త్సుకుయి కార్పొరేషన్ లిమిటెడ్ భాగస్వామ్యంతో గతంలో టామ్ కామ్ తో కలిసి పని చేసింది. కొత్త ఒప్పందంతో హెల్త్ కేర్ రంగంలో పాటు ఇతర రంగాల్లోనే సహకారం విస్తరించనుంది. ఈ రెండు జపనీస్ సంస్థలు రాబోయే ఒకటి నుండి రెండు సంవత్సరాలలో సుమారు 500 ఉద్యోగ అవకాశాలను అందించనున్నాయి. హెల్త్ కేర్, నర్సింగ్ రంగంలో 200 ఉద్యోగాలు, ఇంజనీరింగ్ రంగంలో (ఆటోమోటివ్, మెకానికల్, కంప్యూటర్ సైన్స్/ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) 100 ఉద్యోగాలు, హాస్పిటాలిటీ రంగంలో 100 ఉద్యోగాలు, నిర్మాణ రంగంలో (సివిల్ ఇంజనీరింగ్, భవన నిర్మాణం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, సామగ్రి నిర్వహణ మరియు నిర్వహణ) 100 ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయి. యువతకు నైపుణ్యాల శిక్షణతో పాటు అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలను మెరుగుపరచాలనే రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యాలకు ఈ ఒప్పందాలు అద్దం పట్టాయి.



రాజకీయ నేతలకు జర్నలిస్టులకు విడదీయరాని అనుబంధం

# జర్నలిస్టులు సమాజ సైనికులు

● కూకట్ పల్లి జర్నలిస్టులకు అండగా నిలిచిన వడ్డేపల్లి రాజేశ్వరరావు

● జర్నలిస్టుల సంక్షేమానికి కోటి విరాళం ● తన జన్మదిన వేడుకల సందర్భంగా రూ. 25 లక్షల చెక్కు అందజేత

● అభినందించిన మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సమాజంలో పని చేస్తున్న జర్నలిస్టులు సమాజానికి సైనికులని మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. శనివారం మల్కాజ్ గిరి పార్లమెంట్ పరిధిలోని పలు ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి రాజేశ్వరరావు జన్మదిన సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ, నిరుపేదలకు సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేయగా ఆయన ప్రారంభించారు. అనంతరం నిత్యం ప్రజల పక్షాన పోరాటం చేసే జర్నలిస్ట్ యోధులకు బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అండగా నిలిచారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం, శాశ్వత నిధిని ఏర్పాటు చేసుకోవాలని సూచించిన ఆయన కోటి రూపాయల విరాళాన్ని ప్రకటించారు. ఆయన నివాసం వద్ద జరిగిన వడ్డేపల్లి రాజేశ్వరరావు జన్మదిన వేడుకల సందర్భంగా రూ. 25 లక్షల చెక్కును మల్కాజ్ ఎంపీ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు అందజేశారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజ హితం కోసం పనిచేస్తారని, అయితే వారి పనికి తగ్గ విధంగా ప్రతిఫలం లేకపోవడంతో అన్ని రకాలుగా ఇబ్బందులు పడుతున్న పడతారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టులను చూసి వారి కుటుంబ సభ్యులకు భరోసా కల్పిస్తూ తాను చెల్లించానని ఈ సందర్భంగా తెలిపారు. తన సూచన మేరకు సీనియర్ జర్నలిస్టులు ఏకతాటిపైకి వచ్చి కూకట్ పల్లి జర్నలిస్టు మ్యూచువల్లీ ఎయిడెడ్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీని ఏర్పాటు చేసుకున్నారని, ఇది హర్షనీయమన్నారు.

తాను ఇస్తున్న కోటి రూపాయలను జర్నలిస్టులు శాశ్వత అవసరాలైన భూమి కొనుగోలు కోసం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ జర్నలిస్టులకు అండగా నిలిచిన వడ్డేపల్లి రాజును అభినందించారు. నాయకులకు, జర్నలిస్టులకు ఎంతో విడదీయరాని బంధం ఉంటుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు చేసిన పని మరింత బలోపేతం చేసిందని ఈటల ఆశాభావం వ్యక్తం చేశారు. జర్నలిస్టులు తమ సొంత కుటుంబాలను సైతం వదిలేసి ప్రజల సమస్యలే పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తుంటారని కొనియాడారు. యాజమాన్యాల నుంచి వచ్చే జీతభత్యాలు అంతంతమాత్రంగానే ఉంటాయని అన్నారు. జర్నలిస్టులకు పెద్ద మొత్తంలో డబ్బులను అందజేసేందుకు ముందుకు వచ్చిన రాజు మనసు ఎంతో గొప్పది అన్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని జర్నలిస్టులకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, ప్రధాన కార్యదర్శి ఆర్. కె.దయాసాగర్, కోశాధికారి ఎం ఏ కరీం, సీనియర్ జర్నలిస్టులు విద్య వెంకట్, తొట్ల పరమేష్, నిమ్మల శ్రీనివాస్, నవీన్ రెడ్డి, వేణు మాధవ్, మాణిక్య రెడ్డి, కోహిర్ నాగరాజు, లక్ష్మణ్, హరి, దామోదర్, విష్ణు, శ్రీనివాస్ యాదవ్, రాము, కైలాష్, మహేందర్, సాగర్ రెడ్డి, ప్రవీణ్ ,రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

తొలి అడుగు విజయవంతం

వ్యాపార విస్తరణ దిశలో సింగరేణి ముందడుగు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ అభినందనలు తెలిపిన సింగరేణి అధికారులు, కార్మిక సంఘాల నేతలు సింగరేణి భవన్, ఏప్రిల్ 19, 2025 సింగరేణి ఇతర రాష్ట్రాల విస్తరణలో తొలి అడుగుగా ఒడిశా రాష్ట్రంలో నైనీ బొగ్గు గనిని విజయవంతంగా ప్రారంభించడం జరిగిందని, ఇదే స్ఫూర్తితో ఇతర రాష్ట్రాల్లో, ఇతర దేశాల్లో మరిన్ని గనులు, ఇతర ఖనిజ ఉత్పత్తులను కూడా చేపట్టేందుకు సన్నద్ధంగా ఉన్నట్లు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. నైనీ బొగ్గు గని ప్రారంభంతో సింగరేణి ఎక్కడైనా విస్తరించగలదన్న భరోసా, నమ్మకం అందరిలో కలిగిందన్నారు. నైనీ బొగ్గు బ్లాకును ప్రారంభించిన సందర్భంగా శనివారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ కు అభినందనలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ నైనీ బొగ్గు బ్లాకు సాధన వెనుక రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో పాటు, కేంద్ర బొగ్గు శాఖ మంత్రి, ఒడిశా రాష్ట్ర ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే, వివిధ శాఖల అధికారుల సహకారం ఉందని, తాను ఈ ప్రక్రియలో సమన్వయ బాధ్యతను స్వీకరించడం ఒక అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. తొమ్మిదేళ్ల సుదీర్ఘకాలంలో అనేక మంది మాజీ సింగరేణి అధికారులు కూడా తమ వంతుగా కృషి చేశారని వారికి అభినందనలు తెలిపారు.

# తెలంగాణ డిజిపిగా గర్విస్తున్నా

దేశంలోనే ప్రథమ స్థానం పొందిన తెలంగాణ పోలీస్ శాఖకు అభినందనలు : డిజిపి డాక్టర్ జితేందర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఇండియా జస్టిస్ రిపోర్ట్ 2025 పోలీస్ ర్యాంకింగ్ ప్రకారంగా మన తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ కు దేశంలోనే ప్రథమ స్థానం లభించిందని ఇక్కడ పని చేస్తున్నందుకు గర్వపడుతున్నానని రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ ఐపీఎస్ అన్నారు. రాష్ట్రంలోని అన్ని యూనిట్ల నుండి వచ్చిన స్టేషన్ హౌస్ ఆఫీసర్లతో డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ శనివారం నాడు తన కార్యాలయంలో వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ తాను సివిల్ సర్వీసెస్ కు సెలెక్ట్ అయిన తర్వాత ఏ సర్వీస్ ఎంపిక చేసుకోవాలని పలువురితో చర్చించానని చాలామంది ఐపీఎస్ ఎంపిక పట్ల విముఖత కనబరిచారన్నారు. కానీ 33 సంవత్సరాలు పనిచేసిన తర్వాత దేశంలోనే ప్రథమ స్థానం పొందిన తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖలో పనిచేస్తున్నందుకు తాను గర్వపడుతున్నానని హర్షధ్వానాల మధ్య సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ పనితీరు, విధానాలను పరిశీలించి మన పోలీస్ సిబ్బంది శిక్షణ, రిసెప్షన్ , తదితర 32 ప్రామాణికాలను బేరీజు వేయడం ద్వారా దేశంలోనే మొదటి స్థానాన్ని పొందామన్నారు. ఈ గౌరవాన్ని నిలువుకునేందుకు తెలంగాణ రాష్ట్ర పోలీసు యంత్రాంగం మరింత సమర్థంగా, జాగ్రత్తగా పని చేయాల్సి ఉంటుందని తెలిపారు. రాష్ట్ర పోలీస్ శాఖకు దక్కిన ప్రధాన స్థానాన్ని నిలువుకోవాలంటే స్టేషన్ హౌస్ ఆఫీసర్ల పనితీరు మెరుగుపడాలనీ, బాధితులకు న్యాయం చేయాలనే ప్రధాన ఉద్దేశంతో ఎస్ హెచ్ ఓ లు పనిచేయాలని, ఫిర్యాదులను స్వీకరించి దర్యాప్తు చేయడం ద్వారా వాస్తవాలను తెలుసుకోవాలని స్పష్టం చేశారు. పోలీస్ శాఖ ప్రజల రక్షణ కోసం ఉన్నదన్న విషయాన్ని ఎల్లప్పుడూ గుర్తు పెట్టుకోవాలని, బాధితులకు న్యాయం జరిగనప్పుడు పోలీసు శాఖకు చెడ్డ పేరు వస్తుందని డిజిపి అభిప్రాయపడ్డారు. ఎస్ హెచ్ ఓల పనితీరు తెలుసుకునేందుకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లో క్యూఆర్ కోడ్ పద్ధతిని ప్రవేశపెట్టామని, దాని ద్వారా పనితీరును తెలుసుకుంటున్నామని పేర్కొన్నారు. సీసీటీఎన్ఎస్ పనితీరును క్షుణ్ణంగా తెలుసుకోవాలని సూచించారు. తమ పనితీరును కుటుంబ సభ్యులను, చుట్టూ ఉన్నవారి నుండి తెలుసుకోవచ్చని అన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు పనిచేయడం ద్వారా ఉత్తమ పోలీస్ అధికారులుగా గుర్తింపు తెచ్చుకోవాలని డిజిపి డాక్టర్ జితేందర్ సూచించారు. శాంతిభద్రతల అడిషనల్ డిజిపి మహేష్ ఏం భగవత్ మాట్లాడుతూ కింది స్థాయిలో పోలీస్ సిబ్బంది తప్పులు చేస్తే ఉన్నతాధికారులు సమాధానం చెప్పుకోవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్లు బాధ్యతాయుతంగా పనిచేసి ప్రజలలో, పోలీస్ స్టేషన్ల సిబ్బందిలో మంచి పేరు తెచ్చుకోవాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. కొన్ని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే అధికంగా వేతనాలు తీసుకుంటున్న తెలంగాణ రాష్ట్ర పోలీస్ సిబ్బంది అవినీతికి పాల్పడవద్దని తద్వారా చెడ్డ పేరు తెచ్చుకోవద్దని స్పష్టం చేశారు. ఎస్హెచ్ఓలతో ముఖాముఖి 10 వ కార్యక్రమం నిర్వహిస్తున్నామని దీనికి సహకరిస్తున్న సింక్రోనీ యాజమాన్యానికి ఏడీజి ధన్యవాదాలు తెలియజేశారు. ఏఐజి రమణ కుమార్, డీఎస్పీ సత్యనారాయణ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బెంగాల్ లో రాష్ట్రపతి పాలన విధించాలి : వీహెచ్‌పి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బెంగాల్ రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోందని.. హిందువులే లక్ష్యంగా జిహాదీలు కొనసాగిస్తున్న హింసను అరికట్టాలని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి డిమాండ్ చేశారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో హిందువులపై జరుగుతున్న మరణకాండను నిలువరించడంలో ఆ రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. బెంగాల్ లో హిందువులపై దాడులకు పాల్పడుతున్న దుండగులపై చర్యలు తీసుకోకపోవడం నిరసిస్తూ విశ్వహిందూ పరిషత్ శనివారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన నిర్వహించింది. అందులో భాగంగా హైదరాబాద్ నగరంలోని ఆబిడ్స్ సెంటర్ లో నిరసన ప్రదర్శన నిర్వహించింది. విశ్వ హిందూ పరిషత్, బజరంగ్దళ్ కార్యకర్తలు భారీ ఎత్తున నిరసనకు దిగారు. బెంగాల్ రాష్ట్రంలో రాష్ట్రపతి పరిపాలన విధించాలని డిమాండ్ చేశారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు ప్రాధాన్యమిస్తూ ప్రజాస్వామ్యాన్ని సమాధి చేయడం తగదని ప్రతిస్పందించారు. బాలస్వామి మాట్లాడుతూ గత వారం రోజులుగా పశ్చిమ బెంగాల్లో వక్ఫ్ చట్ట నిరసనల సాకుతో హిందువులపై జిహాదీ హింస పెద్ద ఎత్తున జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సున్నితమైన బంగ్లాదేశ్ సరిహద్దు ప్రాంతం గల బెంగాల్ లో కాశ్మీర్ తరహా హిందువుల ఊచ కోత సాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో దిక్కుతోచని హిందువులు వేలాది మంది వలస బాట పడుతున్నారని చెప్పారు. మరి కొంతమందిని బలవంతంగా కట్టుబట్టలతో తరిమేస్తున్నారని ఆరోపించారు. ఇంత జరుగుతున్న కూడా హిందూ కుటుంబాల భద్రత, రక్షణ కోసం మమతా బెనర్జీ ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం దారుణం అన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ముస్లింలను సంతృప్తి పరచడం, పశ్చిమ బెంగాల్లో ఘజ్వా ఎజెండా అమలు చేస్తున్నారని పేర్కొన్నారు.

బంగ్లా దేశ్ సరిహద్దు రాష్ట్రం పశ్చిమ బెంగాల్ అత్యంత సున్నితమైనదని చెప్పారు. అక్కడ హిందువుల మాన ప్రాణాలను రక్షించడం ప్రథమ కర్తవ్యం అని, వెంబడే రాష్ట్రపతి పరిపాలన విధించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం హైదరాబాద్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ను కలిసి వినతి పత్రం సమర్పించారు. బెంగాల్ రాష్ట్రంలో హిందువుల రక్షణ నిమిత్తం వెంటనే రాష్ట్రపతి పరిపాలన విధించాలని విజ్ఞప్తి చేశారు. విజ్ఞాపన పత్రాన్ని రాష్ట్రపతికి పంపాలని కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్, బజరంగ్దళ్ నాయకులు రామారావు, అజయ్ ,అఖిల్, మోహన కృష్ణ ,ప్రవీణ్, అంకిత్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బుల్డోజర్ విధానాన్ని బిజెపి వ్యతిరేకిస్తుంది



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాంగ్రెస్ ప్రభుత్వం బుల్డోజర్ విధానాన్ని కొనసాగిస్తే భారతీయ జనతా పార్టీ చూస్తూ ఊరుకోదని బిజెపి ఎంపీ రఘునందన్ రావు హెచ్చరించారు.భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడారు. రాష్ట్రంలో పర్యావరణాన్ని పరిరక్షిస్తామని, గాలి, నీరు కలుషితం కాకుండా చూడాలని చెబుతున్నవాళ్లే తమ అభివృద్ధిని ఢిల్లీవాళ్లు భరించలేకపోతున్నారని మాట్లాడుతున్నారు. పర్యావరణ పరిరక్షణ విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య పెద్దగా తేడా లేదు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో పర్యావరణ విధ్వంసం జరిగింది. ఇప్పుడు అదే పనిని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోందన్నారు.1965లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం, అటవీ భూములే కాకుండా వృక్ష సమృద్ధిగా ఉన్న ప్రాంతాలను కూడా అడవులుగా గుర్తించాల్సిన అవసరం ఉంది. ఈ విషయాన్ని ఇటీవల కేటీఆర్ పదేపదే గుర్తుచేస్తున్నారు. హెచ్సీయూ భూముల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన 400 ఎకరాల విధ్వంసాన్ని భారతీయ జనతా పార్టీ మొదటి నుంచీ తీవ్రంగా ఖండించింది. ఈ బుల్డోజర్ విధ్వంసాన్ని బిజెపి తరఫున నిరంతరం వ్యతిరేకిస్తూ, కేంద్ర మంత్రులు ధర్మేంద్ర ప్రధాన్, భూపేందర్ యాదవ్ ని కలిసి ఫిర్యాదు చేశాం. హెచ్సీయూ భూముల విషయంలో ఓ బిజెపి ఎంపీ పాత్ర ఉందంటూ, కాంగ్రెస్ పార్టీకి డబ్బులు ఇస్తున్నారని ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్న కేటీఆర్ వ్యాఖ్యలను ఖండిస్తున్నాం అని స్పష్టం చేశారు. కంచె గచ్చిబౌలి భూముల్లో విధ్వంసంపై 8 మంది బిజెపి ఎంపీలు, ఇద్దరు కేంద్రమంత్రులు కలిసి కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖకు వినతిపత్రాలు సమర్పించారు. అటవీ భూముల్లోకి బుల్డోజర్లను పంపడాన్ని వ్యతిరేకిస్తున్నామని, ఈ విషయంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. కేటీఆర్ ప్రధానిగా మోదీ చిత్తశుద్ధి నిరూపించుకోవాల్సిన సమయం వచ్చింది అంటూ ట్వీట్ చేశారు. మోదీ విధేయతకు తెలంగాణ ప్రజలు గౌరవం చూపారు.

DBS

వేలం ప్రకటన

మా బ్యాంక్ యొక్క దిగువ పేర్కొన్న జ్యువెల్ లోన్ కస్టమర్‌లు మా రిమైండర్‌లు మరియు రిజిస్టర్డ్ అడ్రస్ కారణంగా రసీదుతో కూడిన రిజిస్టర్ చేసిన పోస్ట్‌ను ఇప్పటికే వారికి పంపిన తర్వాత కూడా వారి రుణ ఖాతాలను సెటిల్ చేయడంలో విఫలమయ్యారని సమాచారం.
పూర్తి రుణ మొత్తాన్ని **25.04.2025**న లేదా అంతకు ముందు సెటిల్ చేయకపోతే, కస్టమర్ తాకట్టు పెట్టిన సెక్యూరిటీలు **25.04.2025**న **ఉదయం 11.00 గంటలకు** లేదా బ్యాంకుకు అనుకూలమైన మరేదైనా తేదీకి వేలం ద్వారా విక్రయించబడతాయి.తదుపరి నోటీసు లేకుండా మరియు బ్యాంక్ ప్రాంగణంలో లేదా ఈ-వేలం ప్లాట్‌ఫారమ్‌లో బహిరంగ వేలం విక్రయం ద్వారా బ్యాంక్ యొక్క పూర్తి సంతృప్తి కోసం. https://egold.auctiontiger.net

| Ref. No. | Customer Name | Branch Name | Gross weight | Net weight |
|---|---|---|---|---|
| 13636088 | గోవిందం రవిబాబు | A.S.RAO NAGAR, HYDERABAD | 48.00 | 39.00 |
| 94231073 | బొడ్డు సైదులు | KESAMADURAM | 16.90 | 16.90 |
| 34437527 | దాచేపల్లి నిష్వంత్ కుమార్ | JADCHERLA | 9.90 | 9.90 |
| 34437730 | దాచేపల్లి నిష్వంత్ కుమార్ | JADCHERLA | 139.20 | 130.00 |
| 34438216 | దాచేపల్లి నిష్వంత్ కుమార్ | JADCHERLA | 76.40 | 72.80 |
| 34437891 | సునీల్ కుమార్ రెడ్డి డి | JADCHERLA | 53.40 | 51.90 |
| 96234198 | భాస్కర్ కందూర్ | MAHABUBNAGAR | 12.60 | 12.60 |
| 96232501 | హబీబ్ అలం షేక్ | MAHABUBNAGAR | 56.10 | 56.10 |
| 96234301 | హబీబ్ అలం షేక్ | MAHABUBNAGAR | 63.70 | 53.70 |
| 96233917 | కొండా ఆంజనేయులు | MAHABUBNAGAR | 29.90 | 29.90 |
| 96233940 | M A బాసిత్ అమీర్ | MAHABUBNAGAR | 30.50 | 30.50 |
| 96234134 | మద్మోని తిరుపతయ్య | MAHABUBNAGAR | 12.20 | 12.20 |
| 13939416 | నరేందర్ K | ALWAL, SECUNDERABAD | 19.64 | 19.50 |
| 29938136 | సంతన్ హ్యారి నెల్సన్ జాయ్ | HABSIGUDA, HYDERABAD | 28.48 | 27.48 |
| 68036958 | లింగిడి అచ్చమ్మ | SURYAPET | 24.80 | 23.00 |
| 68032041 | నారాయణ్‌దాసు మహేష్ | SURYAPET | 15.80 | 14.00 |
| 49834781 | గోపాల్ | NAVANDGI | 15.05 | 14.45 |
| 49833825 | రాములు | NAVANDGI | 151.35 | 144.20 |

తేది : 17.04.2025
స్థలం : చెన్నై
అధీకృత అధికారి
డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్
* DBS బ్యాంక్ ఇండియా లిమిటెడ్ అనేది DBS బ్యాంక్ లిమిటెడ్ సింగపూర్ నుండి పూర్తి లైసెన్స్ క్రింద అనుబంధ సంస్థ

సూర్య
హైదరాబాద్
ఆదివారం
20 ఏప్రియల్ 2025

సంపాదకీయం
editpage@suryaa.com

# పెట్టుబడులు సరే, అప్పుల మాటేమిటి ?

తెలంగాణ రాష్ట్రం 2014లో ఆంధ్రప్రదేశ్ నుండి విడిపోయి ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడినప్పుడు ఆర్థికంగా స్థిరంగా ప్రారంభమైంది. కానీ, గత దశాబ్దంలో ఆర్థిక పరిస్థితులు తీవ్రంగా మారాయి. ప్రస్తుతం రాష్ట్రం భారీ అప్పుల భారాన్ని మోస్తున్నది.గతంలో కెసి ఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో తెలంగాణాలో అప్పుల భారం పెరిగిపోయిందని,దానిని తామే మోస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సందర్భాల్లో బహిరంగంగానే అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో జపాన్ పర్యటనతో ఆ దేశ పెట్టుబడులను ఆకర్షించడం మాత్రం ఆశాజనకమైన అంశమే.

ప్రస్తుతం తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు జపాను చెందిన రెండు దిగ్గజ కంపెనీలు ముందుకొచ్చాయి. ఆ దేశ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' బృందంతో రెండో రోజైన ఏప్రిల్ 18 న రూ.11,062 కోట్లతో పరిశ్రమలను నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్నాయి. హైదరాబాద్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు సంబంధించి ఎన్టీటీ డేటా, నెయిసా సంయుక్తంగా రూ.10,500 కోట్లు, విద్యుత్తు సరఫరా, పంపిణీ రంగంలో పెట్టుబడులు, ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు తోషిబా కార్పొరేషన్ అనుబంధ సంస్థ ట్రాన్స్మిషన్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ ఇండియా (టీడీఎస్ఐ) రూ.562 కోట్లు పెట్టుబడులు పెట్టనున్నాయి. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో ఆయా కంపెనీల ప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు ఒప్పందాలపై సంతకాలు చేశారు.

డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్, ఐటీ సర్వీసుల్లో ప్రపంచంలోనే పేరొందిన ఎన్టీటీ డేటా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫస్ట్ క్లౌడ్ ప్లాట్ఫాం సంస్థ నెయిసా నెట్వర్క్స్ సంయుక్తంగా తెలంగాణ ప్రభుత్వంతో కలిసి హైదరాబాద్లో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటు చేయనున్నాయి. టోక్యోలో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో దీనిపై సీఎం రేవంత్రెడ్డి సమక్షంలో ఎన్టీటీ డేటా, నెయిసా నెట్వర్క్స్ నుంచి బోర్డు సభ్యులు కెన్ కట్సుయామా, డైరెక్టర్ తదావోకి నిషిమురా, ఎన్టీటీ గ్లోబల్ డేటా సెంటర్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అలోక్ బాజ్పాయ్, నెయిసా సీఈవో, ఎన్టీటీ గ్లోబల్ డేటా చైర్మన్ శరద్ సంఘీ త్రైపాక్షిక ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకున్నారు.

ఇందులో భాగంగా 400 మెగావాట్ల డాటా సెంటర్లు హైదరాబాద్లో నిర్మిస్తారు. 25 వేల గ్రాఫిక్స్ ప్రాసెసింగ్ యూనిట్ల (జీపీయూ)తో దేశంలోనే అత్యంత శక్తిమంతమైన ఏఐ సూపర్ కంప్యూటింగ్ మౌలిక సదుపాయాలను సమకూరుస్తారు. ఏఐ- ఫస్ట్ సొల్యూషన్స్ అభివృద్ధి చేస్తారు. దీనిని 500 మెగావాట్ల వరకు గ్రిడ్, పునరుత్పాదక విద్యుత్తు మిశ్రమంతో నిర్వహిస్తారు. ఇక్కడ లిక్విడ్ ఇమర్షన్ వంటి అత్యాధునిక కూలింగ్ టెక్నాలజీలను అవలంబిస్తారు. ఎన్టీటీ డాటా కంపెనీ ప్రధాన కార్యాలయం టోక్యోలో ఉంది. ఐటీ సేవలు, డేటా సెంటర్లు, డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్లో పేరొందిన ఈ కంపెనీ.. ప్రపంచంలోని టాప్ 3 డేటా సెంటర్ ప్రొవైడర్లలో ఒకటి. ఇందులో 50కిపైగా దేశాల్లో 1,93,000 మంది పని చేస్తున్నారు. పబ్లిక్ సర్వీసెస్, బీఎఫ్ఎస్ఐ, హెల్త్ కేర్, మాన్యుఫాక్చరింగ్, టెలికం వంటి రంగాలకు సేవలందిస్తుంది.

భారతదేశంలో రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఆర్థిక అవసరాలను తీర్చేందుకు రుణాలను తీసుకోవడం సాధారణం. కానీ, కొన్ని రాష్ట్రాలు అధిక రుణ భారంతో బాధపడుతున్నాయి. ఈ పరిస్థితి ఆర్థిక సంక్షోభానికి దారితీస్తుంది. తెలంగాణ రాష్ట్రం కూడా ఈ సమస్యను ఎదుర్కొంటోంది.తెలంగాణ రాష్ట్రం 2014లో ఆంధ్రప్రదేశ్ నుండి ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడింది. ఆ సమయంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి స్థిరంగా ఉండేది. కానీ, 2014-15లో రాష్ట్ర అప్పు ₹72,658 కోట్లుగా ఉండగా, 2023-24లో అది ₹6.71 లక్షల కోట్లకు చేరుకుంది . ఇది దాదాపు 10 రెట్లు పెరిగింది.

ఈ అప్పుల పెరుగుదలకు ఒక కారణం ప్రభుత్వం ఆఫ్-బడ్జెట్ బారోరింగ్స్ను ఉపయోగించి భారీగా రుణాలు తీసుకుంది. ఈ రుణాలు ప్రత్యేక సంస్థల ద్వారా తీసుకోబడి, ప్రభుత్వ హామీలతో తిరిగి చెల్లించబడ్డాయి. ఉదాహరణకు, కాళేశ్వరం ప్రాజెక్టు కోసం ₹74,590 కోట్ల రుణం తీసుకోబడింది .ఈ అప్పుల పెరుగుదలకు ప్రధానంగా ప్రభుత్వ విధానాలు, ప్రాజెక్టుల అమలు, మరియు ఆర్థిక నిర్వహణలో లోపాలు కారణమయ్యాయి. ప్రజల సంక్షేమం కోసం తీసుకున్న ప్రాజెక్టులు, వాటి అమలులో అవ్యవస్థలు, మరియు ఆర్థిక నిర్వహణలో లోపాలు ఈ పరిస్థితికి దారితీయాయి.అప్పులపై వడ్డీ చెల్లించడానికి రాష్ట్రం పెద్ద మొత్తంలో డబ్బును ఖర్చు చేస్తోంది. 2023-24లో అప్పు సేవలపై ఖర్చు ₹32,939 కోట్లుగా ఉంది .అప్పుల భారంతో సంక్షేమ పథకాలకు అవసరమైన నిధులు అందించడం కష్టంగా మారింది. ఫలితంగా, ప్రజలకు అందించే సేవలు ప్రభావితమవుతున్నాయి.

ప్రభుత్వం ఆర్థిక నిర్వహణలో పారదర్శకతను పాటించాలి. ప్రాజెక్టుల ఖర్చులు, రుణాలు, మరియు ఆదాయాలు ప్రజలకు అందుబాటులో ఉంచాలి.ఆఫ్-బడ్జెట్ బారోరింగ్స్ నియంత్రించాలి. ప్రాజెక్టుల కోసం రుణాలు తీసుకునేటప్పుడు వాటి భవిష్యత్తు భారం గురించి ఆలోచించాలి.అవసర లేని ఖర్చులను తగ్గించాలి. ప్రాధాన్యత లేని పథకాలను నిలిపివేయాలి.పరిశ్రమలకు అనుకూల వాతావరణం, మౌలిక వసతులు, మరియు సులభమైన అనుమతులు అందించాలి.ప్రజల భాగస్వామ్యంతో ఆర్థిక ప్రణాళికలు రూపొందించాలి. ప్రజల అవసరాలు, అభిప్రాయాలు, మరియు సూచనలు పరిగణలోకి తీసుకోవాలి.

తెలంగాణలో పెరిగిన అప్పుల నేపథ్యం కేవలం ఆ రాష్ట్రానికి సంబంధించినది కాదు. ఇది దేశంలో రాష్ట్రాల ఆర్థిక నిర్వహణ విధానాలలో ఉన్న లోపాలను కళ్ళకు కట్టినట్లు చూపిస్తోంది. సంక్షేమం, అభివృద్ధి, ప్రజల బాగోగులు అన్నీ ముఖ్యమైనవే. కానీ అవన్నీ పరిమిత వనరులతో సాధించాల్సినవి. అప్పు అనేది చివరి శరణ్యం కావాలి కానీ మొదటి ఎంపిక కాకూడదు. ఒక రాష్ట్ర భవిష్యత్తు తరాల భద్రత కోసం ప్రభుత్వాలు ఆర్థికంగా బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. అప్పుల వలయం నుండి బయటపడేందుకు దీర్ఘకాలిక వ్యూహాలు, పాలనా మౌలికతలో మార్పులు, ప్రజల భాగస్వామ్యం అవసరం.ఈ నేపథ్యంలో ఇలా ఊరటగా వచ్చే ఈ పెట్టుబడులు ఏమాత్రం అనుకూలిస్తాయో వేచి చూడాల్సిందే!

# రెడ్ బుక్ , పింక్ బుక్... తర్వాత ?

■ అన్ని పార్టీలను తాకుతున్న బుక్ ల సునామీ ■ కక్షసాధింపులకే ఈ పుస్తకాలంటున్న రాజకీయ నేతలు

■ పాలన ప్రగతులను పక్కకు నెట్టేసేలా పెరుగుతున్న విమర్శలు

■ తాము అధికారం లోకి వస్తే అధికారుల గడ్డలిప్పదీస్తామనే విపరీత వ్యాఖ్యలు

■ బహిరంగ ప్రతీకారేశ్చలతో రగలిపోతున్న నేతల అనుసరులు




**తేజస్వి**
**హైదరాబాద్**

తెలంగాణా రాజకీయాలు రోజురోజుకి వేడెక్కుతున్నాయి. ఆంధ్రాలో జగన్ తో అధికారుల మీద మొదలైన కక్ష సాధింపు చర్యల సెగలు తెలుగు దేశం పార్టీని తాకి రెడ్ బుక్ అవతరిస్తే, ఇప్పుడు తెలంగాణాలో లోకేష్ బాటను అనుసరిస్తూ కల్వకుంట్ల కవిత కూడా 'పింక్ బుక్' డిక్లరేషన్ చేసింది. ప్రభుత్వానికి,బ్యూరోక్రాట్స్ మధ్య అవినావభావ సంబంధం ఉంది.ప్రభుత్వం,బ్యురోక్రసి సమన్వయంతో పని చేస్తేనే రాష్ట్రం ప్రగతి పథాన నడుస్తుంది. కానీ స్వార్థ ప్రయోజనాల కోసమో లేక భయంతోనో అధికారులు ప్రభుత్వానికి లొంగిపోతూ ఉంటే, ఇంకో పక్క ప్రభుత్వం అధికారులను తన అధికారంతో గుప్పిట్లో ఉంచుకోవాలని చూస్తుంది. ఒక ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పని చేసిన అధికారులు ఒకవేళ ఆ ప్రభుత్వానికి లోబడి పని చేస్తే, వెంటనే ఇంకో ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆ అధికారులపై కక్ష సాధింపు చర్యలకు దిగుతుంది.

వాస్తవానికి ఒక పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాలక పార్టీకి అనుకూలంగా ఉండి, తమను ఇబ్బంది పెట్టారు అనుకున్న అధికారులపై లోపాయికారిగా తాము అధికారంలోకి రాగానే ఎదో విధంగా కక్ష తీసుకోవాలని అనుకోవడం కొత్త కాదు.కానీ ఆ చర్యలను మీడియా ముందు,ప్రజల ముందు బహిరంగంగా తాము ఎలా ప్రతీకారం తీర్చుకోబోతున్నామో వెల్లడించడమే ఇప్పుడు ప్రజాస్వామ్యానికి పెద్ద సమస్యగా మారింది. జగన్ అధికారంలోకి వచ్చాక చేసిన రెండో సంతకం పోలిస్ అధికారి వెంకటేశ్వర్లు బదిలీ మీదే. ఆ ఆర్డర్ మీద సంతకం చేసినా,తనకు పోస్టింగ్ ఇవ్వలేదని,జీతం ఎన్నో నెలలు రాలేదనిబీ అ ఆ విషయాన్నే తానూ అధికారికంగా అడిగినందుకు, తన మీద కక్ష పట్టి తనను సస్పెండ్ చేసారనిబీఅసలు తనను ఎందుకు సస్పెండ్ చేసారో తెలుసుకుందామనే తానూ కోర్టుకి వెళ్ళాలని బహిరంగంగానే వెంకటేశ్వర్లు చెప్పారు. అంతే కాదు తానూ కమ్మ వర్గం కావడం కూడా ప్రధాన కారణమని అన్నారు. ఈ ఒక్క అధికారి విషయంలోనే కాదు ఎందఱో అధికారులు స్వతంత్రంగా వ్యవహరించినందుకు బదిలీలు, సస్పెన్షన్ వేట్లు ఎదుర్కున్నారు.

లోకేష్ తానూ ప్రజలను,తమ కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన వారిపై తాము అధికారంలోకి వచ్చాక చట్టపరమైన చర్యలు తీసుకునేందుకే తానూ రెడ్ బుక్ లో పేర్లు రాస్తానని చెప్పారు. కానీ అది ఇప్పుడు చాలా మేరకు ఒక రకమైన ప్రతీకార చర్యకు సంకేతంగానే కనబడుతోంది. ఇదే సంస్కృతి ఇప్పుడు ఆంధ్రా నుండి తెలంగాణాకు కూడా వ్యాపించింది. ఇప్పుడు కవిత కూడా లోకేష్ బాటలోనే నడుస్తూ తాము కూడా పింక్ బుక్ ను తీసుకువస్తున్నామని చెప్పింది.

వాస్తవానికి ప్రభుత్వానికి సహాయకారిగా ఉంటూ తమ బాధ్యతలు నిర్వహించాల్సిన అధికారులను తమ అధికారంతో తమ మాట మాత్రమే వినేలా ,అది రాజ్యాంగబద్ధమైనా కాకపోయినా,నీతి అయినా కాకపోయినా సరే తమ కనుసన్నల్లో ఉంచుకోవాలన్న పాలక వర్గంలోని రాజకీయ నాయకుల ధోరణే ఇప్పుడు ఒక ప్రమాదంగా పరిణమిస్తోంది.

అధికారంలో ఉన్న పార్టీకి తగ్గ స్థాయిలో ప్రతిపక్ష పార్టీ కూడా ప్రజల సమస్యలు తీరేలా పని చేస్తేనే ప్రజలకి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు,సంక్షేమ పథకాలు అన్ని సమగ్ర స్థాయిలో అమలవుతాయి. కానీ ఇవేమీ పట్టించుకోకుండా రాజకీయ పార్టీల మధ్య రణరంగ వాతావరణం ఏర్పడుతూ ఉంటే, వీరి మధ్యలో బ్యురోక్రాట్స్ ని బలి చేయడం ఏం న్యాయం? ఇప్పటి పరిస్థితుల్లో అధికారులు స్వతంత్రంగా పని చేసే అవకాశం ఉందా?అంటే దాదాపుగా లేదనే చెప్పాలి.

కానీ ఈ పరిణామాలు ప్రజలను ఇబ్బందులకు గురి చేసే సందర్భం వస్తే మాత్రం పౌర సమాజం ఉపేక్షించదనే చెప్పాలి. మొన్నటి హెచ్ సి యు వివాదం నుండి నిన్నటి వక్ఫ్ సవరణ బిల్లు వరకూ పౌర సమాజం తీవ్రంగానే స్పందించింది. ఈ నేపథ్యంలో ఈ కక్షాపూరిత రాజకీయాలు ప్రజల సహనాన్ని పరీక్షిస్తే మాత్రం రాజకీయ నాయకుల భవిష్యత్తే అగమ్యగోచరం కావొచ్చు.

ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించడంలోనూ,అలాగే వివిధ వర్గాల అభ్యున్నతికి అంతో ఇంతో ప్రజల నమ్మకంతో వచ్చినందుకు కొంత సామరస్య ధోరణితో రాజకీయ నాయకులు వ్యవహరించాలని ప్రజలు కోరుకుంటారు. వారి ఆకాంక్షలకు వ్యతిరేకంగా ప్రభుత్వాలు ఎక్కువకాలం మనుగడ సాగించలేవు.

పాలక మరియు ప్రతిపక్ష పార్టీల మధ్య పరస్పర ప్రతీకారం తీసుకోవడం వల్ల ప్రజలలో రాజకీయ నాయకులపై నమ్మకం తగ్గుతుంది. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపిస్తుంది.రాజకీయ వివాదాల కారణంగా ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు ఆలస్యం అవుతాయి. ప్రజల సంక్షేమం కోసం తీసుకునే చర్యలు ప్రభావితం అవుతాయి.పాలక మరియు ప్రతిపక్ష పార్టీల మధ్య విభేదాలు ప్రజల మధ్య రాజకీయ వర్గీకరణను పెంచుతాయి. ఇది సామాజిక సామరస్యాన్ని దెబ్బతీస్తుంది.

పాలక మరియు ప్రతిపక్ష పార్టీల మధ్య సమన్వయం ఉంటే, అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవుతాయి. ప్రజల సంక్షేమం కోసం తీసుకునే చర్యలు ప్రభావవంతంగా ఉంటాయి.రాజకీయ నాయకులు పరస్పర గౌరవంతో వ్యవహరించడంతో ప్రజలలో వారి పై నమ్మకం పెరుగుతుంది. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేస్తుంది.రాజకీయ పార్టీల మధ్య పరస్పర గౌరవంతో వ్యవహరించడం వల్ల సామాజిక సమరసత పెరుగుతుంది. ప్రజల మధ్య ఐక్యత ఏర్పడుతుంది.

పాలక మరియు ప్రతిపక్ష పార్టీల మధ్య నిరంతర సంభాషణలు, చర్చలు జరిపి, పరస్పర అవగాహన పెంచుకోవాలి.రాజకీయ నాయకులు పరస్పర గౌరవంతో వ్యవహరించే సంస్కృతిని ప్రోత్సహించాలి. ఇది రాజకీయ వ్యవస్థలో మార్పును తీసుకురావచ్చు.

భారతదేశంలో పాలక మరియు ప్రతిపక్ష పార్టీల మధ్య పరస్పర గౌరవంతో పనిచేయడం అత్యంత అవసరం. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేస్తుంది. ప్రజల సంక్షేమం కోసం ఈ రెండు పార్టీల మధ్య సమన్వయం ఉంటే, అభివృద్ధి సాధ్యమవుతుంది.అంతేగాని దీనికి భిన్నంగా పని చేస్తే మాత్రం ప్రజల ఆగ్రహానికి గురి కాక తప్పదు

# స్వచ్ఛంద భూదాన్ డెబ్బయి ఐదేళ్ళు

■ నాంది పలికిన సర్వోదయ దార్శనికుడు 'ఆచార్య వినోబా భావే' ■ 'స్వచ్ఛంద భూసేకరణ', 'చట్ట బద్ధమైన భూవితరణ' జరగాలని పోరాటం ■ 'భూదాన్ మూవ్మెంట్' పేరుతో అఖండ భారత దేశమంతా పాదయాత్ర

■ ఒక మారుమూల పల్లె 'పోచంపల్లి'- 'భూదాన్ పోచంపల్లి'గా పేరుగాంచింది

■ నూరెకరాల భూమిని తొట్ట తొలి భూదానంగా ఇచ్చిన పోచంపల్లి జమీన్ దార్




**నీలం రాంబాబు నాయుడు**
**8977247578**

**(నిన్నటి సంచిక తరువాయి)**

సుమారు రెండు గంటలపాటు వారిరువురి మధ్య జరిగిన సంభాషణలో స్వాతంత్ర్య ఉద్యమ కాలం నుండి, స్వాతంత్ర్యం సిద్ధించేంత వరకు దేశం, దేశ ప్రజలు, పోరాట యోధులు ఎదుర్కొన్న పరిస్థితులన్నిటినీ ఆ భూస్వామికి వివరించారు ఆచార్య వినోబా. లెక్కలేనన్ని భారతీయుల ప్రాణాలను ఫణంగా పెట్టి, మనం సాధించుకున్న స్వాతంత్ర్యం మరలా ప్రజల తిరుగుబాట్లు, అంతుర్యుద్ధాల వలన విచ్ఛిన్నం కావడం సబబేనంటారా? చెప్పండని ఆ భూస్వామిని ప్రశ్నించారు వినోబా. గ్రామమైనా, జిల్లా అయినా, రాష్ట్రమైనా, దేశమైనా మనమంతా ఒక కుటుంబం. మన కుటుంబంలో సమస్యలు తలెత్తితే మనమే పరిష్కరించు కోవాలిగాని, పరాయివారికి అవకాశం ఇవ్వకూడదు.

అలాగే ఈ దేశంలో ప్రజలందరూ ఒకరికొకరు పరస్పర సహాయం చేసుకుంటూ, సంయుక్త భారత దేశాన్ని నిర్మించుకోవాలన్నదే జాతిపిత మహాత్మ గాంధీ కలఅని, ఆ కలను నెరవేర్చడం మనందరి బాధ్యత అని ఆయనకు వివరించారు. ఈ భూమి మీద భూమి లేనివాడు నిజమైన పేదవాడు కాదని, చేయగలిగి ఉండి కూడా సాటి మనిషికి సహాయం చేయలేనివాడే నిజమైన పేదవాడని చెబుతూ, ఎన్ని ఆస్థిపాస్తులు ఉన్నా, లేకున్నా సాటి మనిషికి సహాయం చేసే ప్రతి ఒక్కరూ భారత దేశ సుసంపన్నులేనని ఆ భూస్వామికి చెప్పారు. చివరిగా మీ గ్రామంలో మీరు వేలాది ఎకరాల భూమిని కలిగి ఉన్న భూస్వామి. అలాగే మీ కళ్ళ ముందే ఒక సెంటు భూమి కూడా లేని నిరుపేద కుటుంబాలు ఎన్నో కష్టాలతో జీవిస్తుండడం మీరు చూస్తున్నారు. ఈ భూమి ఎవరికీ శాశ్వతమైన సొత్తు కాదు. ఎవరూ కూడా మరణిస్తూ ఒక సెంటు భూమిని కూడా వారితో పాటుగా తీసుకు వెళ్ళినట్లు చరిత్ర పాతాల్లో మనమెక్కడా వినలేదు. కనలేదు. కనుక మీరు పెద్ద మనస్సు చేసుకుని సహృదయంతో స్వచ్ఛందంగా కొంత భూమిని ఆయా కుటుంబాలవారికి వ్యవసాయం చేసుకోవడానికి దానంగా ఇస్తే మీరు చరిత్రలో దాతృత్వం కలిగిన దాతగా మిగిలిపోతారు. దేశమంతా మీ దాతృత్వాన్ని కొనియాడుతుంది. అది మీకు, మీ తరతరాలకు ఎంతో ఆశీర్వాదం అని చెప్పి, ఇక నిర్ణయం మీదేనంటూ ఆయన తన ప్రసంగాన్ని ముగించారు.

**'భావే' భావోద్వేగం భూస్వాముల్లో దాతృత్వాన్ని పుట్టించింది..**

'ఆచార్యవి నోబాబ, వే'ఇ, వోద్వేగమైన వసంగానికివ ఎంత్రవ బగ్గుడైన పోచంపల్లిజ మీనానిదిరేం -మచంద్రారెడ్డి, క్షణమే స్పందించి, పోచంపల్లి గ్రామంలో భూమి లేని నిరు పేద కుటుంబాలకు పంచడానికి 100 ఎకరాల భూమిని దానంగా ఇస్తున్నట్లు ప్రకటించారు. ఆ దానం వెను వెంటనే అమలులోకి వచ్చే విధముగా దాన పత్రాన్ని సిద్ధం చేసి వినోబా భావేకు అందించారు. ఇది భారత దేశంలోనే తొట్ట తొలి స్వచ్ఛంద భూదానంగా ప్రకటించబడింది. ఆయనను వినోబా భావే ఎంతగానో అభినందించి ఆ భూమి ని కుటుంబానికి 2 ఎకరాల చొప్పున అధికారుల సమక్షంలో ఆ గ్రామంలో భూమి లేని నిరుపేద కుటుంబాలకు అప్పగించారు. స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత భారత దేశంలోనే మొదటిసారి అధికారికంగా 'స్వచ్ఛంద భూదానం – వితరణ' జరిగిన ఆ రోజే 1951, ఏప్రిల్ 18. అందుకే ఈ రోజును భారత దేశ సామాన్య ప్రజలంతా 'భూదాన్ డే'గా జరుపుకుంటున్నారు. ఇది 'ఆచార్య వినోబా భావే' శాంతియుతంగా సాధించిన విజయంగా నమోదైంది.

**భూదాన్ ఉద్యమ స్ఫూర్తి కొనసాగిన విధానం..**

భారత దేశంలోని తెలంగాణ గ్రామీణ ప్రాంతంలో ప్రారంభమైన 'భూదాన్ ఉద్యమ' స్ఫూర్తి భారత దేశమంతా వ్యాపించి ఒక స్వాతంత్ర్య సంబరంలా కొనసాగింది. 'ఆచార్య వినోబా భావే' రెట్టించిన ఉత్సాహంతో పోచంపల్లి నుండి బయలుదేరి తెలంగాణలోని అనేక జిల్లాలను, గ్రామాలను దాటుకుంటూ, సందర్శించుకుంటూ కొన్ని నెలలకు మహారాష్ట్రలోని పౌనార్కు చేరుకున్నారు. ఈ భూదాన్ ఉద్యమం గ్రామ గ్రామాల్లోని లాంనసాగేదంటే... పతిం రోజూ ఆచార్యవి నోబాబ "వే'ఆ యనన" హచరులుం శబ్ద, క్తిగీ తాలుఏరుకుంటూ గ్రామాల్లోకి ప్రవేశించేవారు. ఆయన వెంట ఒక పెద్ద దండే కదిలేది. ప్రతి గ్రామం నుండి వందలసంఖ్యలో జనం ఆయనను వెంబడించేవారు. అలా ఒక ఉత్సవంలా సంబరం చేసుకుంటూ ఆచార్య వినోబా దండు ఆ గ్రామ దావిడి దగ్గరకు చేరుకుని అక్కడ బస చేసేవారు. గ్రామ పెద్దలు, ప్రజలు వచ్చి వారిని కలుసుకుని గ్రామ పరిస్థితులన్నీ విరించగానే, కొన్ని పరిస్థితులను ప్రత్యక్షంగా వీక్షించేవారు. వాటిపైన ప్రజలకు అవగాహన కలిగే విధముగా జానపథ గీతాలతో, కళా రూపాలతో వారిని చైతన్య పరిచేవారు. అవసరమైతే వారు జోలి పట్టి గ్రామంలో ఉన్న ధనవంతుల వద్దకు వెళ్ళి యాచించి, వచ్చిన వస్తు, ధన మొత్తంతో వారికి తక్షణ అవసరాలను తీర్చేవారు. అక్కడున్న పరిస్థితులు తీవ్రతను బట్టి కొన్ని రోజులు వారితో గడిపి, ఆ గ్రామంలోని భూస్వాములను కలిసి వారిని మెప్పించి, ఒప్పించి వారి నుండి దాస పత్రాలు తీసుకొన్న తరువాతనే ఆ గ్రామం నుండి ఇంకో గ్రామానికి వేళ్ళేవారు ఆచార్య వినోబా దండు.

**సామాన్యుడి సర్వోదయానికి పునాది వేసిన 'ఆచార్య వినోబా'**

ఇలా 1951 నుండి 1957 వరకూ సుమారు ఆరున్నర సంవత్సరాల కాలం పాటు విడతలు విడతలుగా, నిర్విరామంగా భారత దేశంలోని అన్ని రాష్ట్రాలను తన పాదయాత్ర ద్వారా సందర్శించారు 'ఆచార్య వినోబా భావే'. దేశ వ్యాప్తంగా సుమారు 50 లక్షల ఎకరాల భూమిని దానంగా స్వీకరించి సామాన్యుడి సర్వోదయానికి బలమైన పునాది వేశారు ఆచార్య వినోబా భావే. ఇది ప్రపంచమంతా నివ్వెరపోయే సత్యం. ఒక మనిషి ఉక్కు మనిషిలా మారి తన ధృడ సంకల్పంతో పాదచారై ముందుకు సాగితే ధనికుల నుండి, భూస్వాముల నుండి, ప్రజల నుండి ఇంతటి స్పందనా అని దేశం యావత్తూ ముక్కున వేలేసుకున్న పరిణామాలు ప్రపంచాన్ని సైతం ప్రభావితం చేశాయి. అహింసా విధానంలో శాంతియుతంగా, గాంధేయ వాదిగా 'ఆచార్య వినోబా భావే' నడిపించిన 'భూదాన్' మూవ్మెంట్ ప్రపంచ దేశాలను ఎంతగా ప్రభావితం చేసిందంటే ఎర్నెస్ట్ బార్డర్ అనే ఒక బ్రిటీష్ వ్యాపార వేత్త గాంధేయ వాద పరస్పర సహాయ విధానానికి ఎంతగానో ఆకర్షితుడై తన పరిశ్రమలో పని చేస్తున్న కార్మికులందరికీ 90 శాతం వాటాను కేటాయిస్తూ వారిని కూడా వ్యాపార భాగస్వాములుగా, ప్రత్యక్ష యజమానులుగా ప్రకటించాడు. ఆ విషయం తెలుసుకుని చాలా మంది భారతీయ, విదేశీయ పారిశ్రామిక వేత్తలు అదే బాటలో నడిచారు. ఆ తరువాత చాలా మంది 'ఆచార్య వినోబా భావే'ని ప్రత్యక్షంగా కలుసుకొని వారి సంతోషాన్ని వ్యక్తం చేసి, ఆయన ఉద్యమ స్ఫూర్తికి మద్దతుగా కొన్ని రోజులు ఆయనతో నడిచారు.. గడిపారు. ఇది వారి జీవితాలలో ఎంతో ధన్యత కలిగిన సందర్భంగాను, వారి జీవితాలను నూతన సామరస్య జీవన విధానం వైపు మరల్చిన ఒక అద్భుతమైన ఘట్టంగాను వారి జీవిత గ్రంధాలలో కూడా వ్రాసుకున్నారు.

**పటిష్టమైన చట్టం ద్వారా భూదానం జరగాలి..**

'ఆచార్య వినోబా భావే' భారత దేశమంతా తిరిగి దాతృత్వం కలిగిన భూస్వాముల నుండి తాను దానంగా స్వీకరించిన భూదాన పత్రాలన్నిటినీ 1958లో అప్పటి భారత ప్రధాని జవహర్లాల్ నెహ్రూ దగ్గరికి తీసుకెళ్ళారు. వాటిని చూసిన ఆయన బహు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేసి, 'ఆచార్య వినోబా భావే'ను బహుగా ప్రశంసించారు. ఆ తరువాత వారిరువురి మధ్య ఒక సుదీర్ఘమైన చర్చ జరిగింది. ఆ చర్చ సారాంశం ఏమిటంటే భారత దేశంలోని ప్రజలంతా స్వాతంత్ర్య సమర యోధులపట్ల, వారు చేసిన నిశ్వార్ధమైన పోరాటం పట్ల ఎంతో గౌరవ మర్యాదలు కలిగి ఉన్నారని, దేశ సమగ్ర శాంతియుత పరిపాలన పట్ల ఎంతో సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని, ఉన్న దానిలోనే సంతృప్తి చెందుతూ, స్వాతంత్ర్య స్ఫూర్తితో ఒకరికొకరు సహాయ సహకారాలు అందించుకుంటున్నారని వివరించారు. మహాత్మ గాంధీ యొక్క అహింసా విధానాన్ని, సామాన్య పౌర జీవన వైవిద్యానికి ఆయన చూపిన మార్గాలను ప్రతి ఒక్కరూ గౌరవిస్తున్నారని, వాటిని ఆచరించడానికి ప్రయత్నిస్తున్నారని తన సమగ్ర భారత దేశ యాత్రలో ఇది నిశితంగా గమనించానని 'ఆచార్య వినోబా భావే ప్రధాని నెహ్రూకి వివరించారు. అయితే సామాన్య ప్రజలకనీస అవసరాలను తీర్చడానికి, వాటిని మెరుగు పరచడానికి, ప్రజలందరిలో సామాజిక, ఆర్థిక సమానత్వాన్ని సాధించడానికి ప్రభుత్వం ఇంకా చొరవ చూపాలని కోరారు. తన అఖండ భారత దేశ 'భూదాన్' పాదయాత్ర ద్వారా ప్రతి ఒక్కరి హృదయాన్ని తట్టి చూశానని, భారత దేశ సుస్థిరత్వంపై అందరికీ ప్రగాఢమైన విశ్వాసం ఉందని తెలిపారు.ఈ ప్రయత్నంలో దేశ వ్యాప్తంగా తాను దానంగా స్వీకరించిన సుమారు 50 లక్షల ఎకరాల భూమిని తానే స్వయంగా ప్రజలకు పంచేస్తే, దానిని ప్రజలు తాను చేసిన సహాయంగానే చూస్తారని, మరి ముఖ్యంగా దానికి చట్ట బద్ధత ఉండదని, ఈ కారణంగా వారు భవిష్యత్లో కొన్ని సమస్యలు ఎదుర్కోవలసి వస్తుందని దాని వలన తాను ప్రాణాలకు తెగించి చేసిన ఈ ప్రయత్నం నిరుపయోగమైపోతుందని ప్రధానికి తెలిపారు. అందుకే ఈ భూమిని భూమి లేని నిరుపేద ప్రజలకు పంచడానికి ఒక సమగ్ర చట్టాన్ని రూపొందించి, తాను భూదానంగా స్వీకరించిన భూమున్నిటినీ, దాతృత్వంతో దాతలు అందించిన దాన పత్రాలన్నిటినీ ముందుగా చట్ట పరిధిలోకి తీసుకువచ్చి, ఆ చట్టం ద్వారా ప్రభుత్వ ప్రమేయంతో తానే స్వయంగా ప్రజలందరికీ న్యాయంగా, చట్ట బద్దంగా ఆ భూములను పంచేందుకు సహకరించాలని, ఆ చట్టంలో గాంధేయవిధానానికి, తాను చేసిన కృషికి తగిన గౌరవం దక్కేలా వెసులుబాటు కల్పించాలని 'ఆచార్య వినోబా భావే' భారత ప్రధాని జవహర్లాల్ నెహ్రూని కోరాడు.

**మానవీయ మట్టి మనిషి 'ఆచార్య వినోబా భావే'**

భారత ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ ఆచార్య వినోబా భావే అందించిన సమాచారానికి ఎంతో సానుకూలంగా స్పందించి ప్రభుత్వం చేయవలసిన పనిని ఒక భారతీయుడిగా మీరు భుజాలకెత్తుకుని బహు పట్టుదలతో, కృషితో చేశారు. మానవీయ విలువలను ఎంతగానో ఆరాదించే మట్టి మనిషి మీరని ఆయనను ప్రశంసించారు. మీ సాహసాన్ని, త్యాగాన్ని భారత దేశం ఎప్పటికీ గుర్తుంచుకునేంత గౌరవంగా, పటిష్టంగా చట్టాన్ని రూపొందిస్తామని, దానికి తక్షణమే కార్యాచరణ ప్రకటిస్తానని ఆయన హామీ ఇచ్చారు. దీని కోసం వెంటనే నెహ్రూ అధ్యక్షతన దేశ మేధావులందరితో ఒక సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో 'భూదాన్– గ్రామదాన్' చట్టాన్ని రూపొందిచడానికి ఒక కో-ఆర్డినేషన్ కమిటీని నియమించి, దానికి 'ఆచార్య వినోబా భావే నేతృత్వం వహించేలా తీర్మానం చేశారు. ఆ తరువాత ఆ కమిటీ అనేక పర్యాయాలు సమావేశమై, అనేక అంశాలపైన సుదీర్ఘమైన చర్చలు జరిపి ఒక నిర్దుష్టమైన చట్టానికి రూపకల్పన చేసి ప్రభుత్వానికి సమర్పించారు. ఈ చట్టం అమలు జరిపే సాధ్యా సాధ్యాలపైన ప్రభుత్వం కూడా అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలతోనూ, ముఖ్య మంత్రులతోనూ, అధికారులతోనూ అధికారికంగా చర్చోప చర్చలు జరిపి, చివరికి 1965లో అప్పటి భారత ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి ఆధ్వర్యంలో దీనిని భారత దేశ సమగ్ర చట్టంగా ఆమోదించారు. అయితే ఈ చట్టాన్ని అమలు చేసే బాధ్యతను మాత్రం ఆయా రాష్ట్రాలకు అప్పగిస్తూ, ఆయా రాష్ట్రాలభౌగోళిక, సామాజిక, ఆర్థిక, పరిపాలనా విధానాలను క్రోడీకరించుకొని వాటికనుగుణంగా ఈ చట్టాన్ని తూచ తప్పకుండా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విధముగా భారత దేశ 13వ సంఖ్య కలిగిన చట్టంగా 1965, మే 10వ తేదీ నుండి ఈ 'భూదాన్-గ్రామదాన్' చట్టం భారత దేశ వ్యాప్తంగా అమలులోకి వచ్చింది.

**దేశంలోని రాష్ట్రాల భూదాన్ యజ్ఞ బోర్డుల నిర్మాణం..**

భారత ప్రభుత్వం విడుదలచేసిన 'భూదాన్-గ్రామదాన్' 1966 చట్టాన్ని అమలు చేయడానికి భారత దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు బేషరతుగా ముందుకొచ్చాయి. కేంద్ర ప్రభుత్వం 1965 'భూదాన్-గ్రామదాన్' చట్టం ద్వారా సూచించిన ఆదేశాల మేరకు 'ఆచార్య వినోబా భావే' స్వీకరించిన దానపత్రాలన్నిటినీ ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు ముందుగా చట్ట పరిధిలోకి తీసుకుని 'గెజిట్' రూపంలోకి మార్చాయి. దాంతో ఆ భూములన్నీ ఆయా భూస్వాముల ఖాతాలో నుండి 'భూదాన్' ఖాతాలోకి మార్చబడి ప్రభుత్వ స్వయం నేతృత్వంలోకి వచ్చేశాయి. ఆయా ప్రభుత్వాల వద్ద భూముల లెక్కల్లో ఇవి శాశ్వత కాలం 'భూదాన్' భూములుగా చేర్చబడి ఉండే విధంగా ప్రభుత్వాలు పలు జాగ్రత్తలు తీసుకుని, ఈ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయడం మొదలు పెట్టారు. దీని ద్వారా 'భూదాన్' భూములన్నీ ఆయా రాష్ట్రాల ప్రభుత్వాల స్వీయ సంరక్షణలోనికి చేర్చబడ్డాయి.

ఇక మిగిలింది ఆ భూములను పారదర్శకంగా నిరుపేద ప్రజలకు పంచడమే. దానికి 1965 'భూడాన్– గ్రామదాన్' చట్టంలో సూచించిన ప్రకారంగా ఆయా రాష్ట్రాలలో 'ఆచార్య వినోబా భావే' సూచించిన వారికి అధికారాన్ని ప్రకటిస్తూ ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు 11 మంది సభ్యులతో కూడిన 'భూదాన్ యజ్ఞ బోర్డు'ను నిర్మాణం చేయాలి. ఆ బోర్డుని ఆ రాష్ట్ర 'భూదాన్ యజ్ఞ బోర్డు'గా గుర్తిస్తూ, నాలుగేళ్ళ పాటు కాలపరిమితి కలిగిన అధికారాలను కలిగి ఉండేలా అధికారికంగా గెజిట్ ద్వారా ప్రభుత్వాలు ప్రకటించాలి. సభ్యుల విషయంలో ఏ ప్రభుత్వం కూడా తలదూర్చకూడదు. సభ్యుల ఎంపిక పూర్తిగా 'ఆచార్య వినోబా భావే'కు గాని, ఆయన ధృవీకరించిన గాంధేయవాద సంస్థ 'సర్వ సేవా సంఘ్'కు గాని శాశ్వత కాలం అనగా భూదాన్ భూములు చివరి సెంటు భూమి వరకూ పేద ప్రజలకు పంపిణీ జరిగే వరకూ ఈ చట్టం యధావిదిగా అమలులో ఉండాలి. ఈ విధంగా మన ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్తో పాటు అనేక రాష్ట్రాలలో 1969లో మొదటగా ఆయా రాష్ట్రాల'భూదాన్ యజ్ఞ బోర్డు'లు ఏర్పడి, వాటి పనిని ప్రారంభించాయి. వీటి యొక్క ప్రధాన కార్యాచరణ ఏమిటంటే.. 'ఆచార్య వినోబా భావే' ఆ రాష్ట్రంలో దానంగా స్వీకరించిన భూములు ఎక్కడెక్కడ ఉన్నాయో వాటిని పరిశీలించి, ఆయా ప్రాంతాలను ప్రత్యక్షంగా సందర్శించి, అక్కడ సెంటు భూమి కూడా లేని నిరుపేద కుటుంబాలను గుర్తించి, వారికి భూమి అవసరత ఏ మేరకు ఉన్నది, దేని నిమిత్తమై అవసరమై ఉన్నది. ఏ మేరకు వారికి భూమిని కేటాయిస్తే.. వారికి వారి కుటుంబానికి సామాజిక, ఆర్థిక ప్రయోజనం చేకూరుతుంది లాంటి వివరాలన్నీ సమగ్రంగా సేకరించి, వాటిని నిశితంగా, పారదర్శకంగా పరిశీలించి 'ఆచార్య వినోబా భావే' దృష్టికి తీసుకు రావాలి.

ఆయన వాటిపై వారితో చర్చలు జరిపి సంతృప్తి చెందిన తరువాత ఆయా భూముల పంపిణీ విషయంలో ఒక సరైన నిర్ణయం తీసుకుని, తదనుగుణంగా ఆ భూముల పంపిణీకి కావలసిన విధి విధానాలను, భూ వితరణ పత్రాలను, సిద్ధం చేసి, బోర్డు తీర్మానం చేసి, ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళి, ప్రభుత్వం చేత అంగీకరింప జేసి, దానికి తదనుగుణంగా సదరు భూమిని భద్రపరిచిని ప్రభుత్వ అధికారిక గెజిట్'ను సవరింపజేసి, ఆ సవరించబడిన 'గెజిట్'లో ఆ భూమి పంపణీ నిమిత్తమై ఎంపిక చేయబడిన లబ్దిదారులను, వారికి కేటాయిస్తున్న భూమి సామర్థ్య వివరాలను పొందుపరచి, ఆ విధంగా సంపూర్ణమైన వివరాలతో పూరింపబడిన 'గెజిట్'ను మరలా ప్రభుత్వంతో అధికారికంగా ఆమోదింపజేసి, ఆ అధికారిక 'గెజిట్'లోని వివరాలను ఆధారంగా చేసుకొని, అధికారికంగానే ఆయా లబ్దిదారులకు ఆయా భూములను పంపిణీ చేయాలి. ఆ తరువాత ఆ భూములను దానం పొందిన గ్రహీతలు సక్రమంగా వాటిని వినియోగించుకుంటున్నారా? లేదా? అనే సమీక్ష కూడా తరచూ జరపుతూ, వాటికి తదనుగుణ చర్యలు కూడా తీసుకోవాలి. ఇదీ ఆయా 'భూదాన్ యజ్ఞ బోర్డు' సభ్యులు పారదర్శకంగా చేయవలసిన పనులు, ఈ విధంగా 'ఆచార్య వినోబా భావే' ఆదేశాలతో దేశంలోని అనేక రాష్ట్రాలలో అనేక పర్యాయాలు 'భూదాన్ యజ్ఞ బోర్డు'లు ఏర్పడి వాటి బాధ్యతలను అవి నెరవేర్చాయి. ఈ ప్రక్రియ అంతా 1982, నవంబరు 15 వరకు సజావుగానే జరిగింది. కానీ 1982, నవంబరు 15న ఆచార్య వినోబా భావే'కు హఠాన్మరణం సంభవించింది. ఆయన మరణం భారత దేశాన్ని, సామాన్యుడి హృదయాంతరంగాన్ని ఎంతగానో కుదిపివేసిందన్నది అక్షర సత్యం. ఆయన మరణించక ముందు వరకు దేశం మొత్తం మీద 50 శాతానికి పైగా భూదాన్ భూములు నిరుపేద ప్రజలకు పంచబడ్డాయి. ఆ తరువాత ఆయన తీసుకు వచ్చిన 'భూదాన్-గ్రామదాన్' చట్టం అమలు విధానాలు అనేక రాష్ట్రాలలో మెల్ల మెల్లగా సన్నగిల్లుతూ వచ్చాయి. అందులో మన ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ కూడా ఉండడం మన దురదృష్టకరమనే చెప్పాలి.

ప్రస్తుతం భూదాన్ భూములు ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితులు..

భారత దేశంలో మహారాష్ట్ర, ఒరిస్సా, చత్తీస్ ఘడ్, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్ లాంటి పలు రాష్ట్రాలలో 1965 'భూదాన్-గ్రామడాన్' చట్టం ఎంతో పటిష్టంగా అమలు జరుగుతుంది. కానీ మన ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్తో పాటు కొన్ని రాష్ట్రాలలో మాత్రం చాలా విభిన్నమైన గడ్డు పరిస్థితులు ఈ చట్టాన్ని పూర్తిగా మరుగున పడేశాయి. ముఖ్యంగా ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 'భూదాన్ యజ్ఞ బోర్డు' కార్యకలాపాలు ఎలా జరిగాయి, ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాలలో ఎలా జరుగుతున్నాయి అనే కోణంలో గనుక మనం పరిశీలన చేసినట్లయితే మన తెలుగు రాష్ట్రాలలో ఈ చట్టానికి ఎన్ని తూట్లు పడ్డాయో చాలా స్పష్టంగా తెలుస్తుంది.

## గ్లోబల్ ఫండ్ అడ్మినిస్ట్రేషన్ మార్కెట్‌లోకి ఫిన్‌టెక్‌లు చేస్తుంది

ముంబై : ఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ (ఫిన్‌టెక్h), గ్లోబల్ అసెట్‌మేనేజర్‌లకు ఇన్వెస్టర్ మరియు ఇష్యూయర్ సొల్యూషన్స్ అందించే ప్రముఖ ప్రొవైడర్, ఆస్కస్ట్ ఫండ్ సర్వీసెస్ పిటిఈతో ఒప్పందం కుదుర్చుకుంది. 34.7 మిలియన్ల యుఎస్ డాలర్లకు 51% నియంత్రణ వాటాను పొందేందుకు, రాబోయే ఐదు సంవత్సరాలలో 100% యాజమాన్యానికి మార్గం. ఈ లావాదేవీ తర్వాత, ఫన్‌టెక్ ఆస్కస్ట్ ఏకైక ప్రమోటర్ అవుతుంది మరియు అవశేష 49% వాటా వరుసగా 2028, 2029 మరియు 2030 ఆర్థిక సంవత్సరం ముగిసిన తర్వాత ఒక్కొక్కటి 16.33% చొప్పున మూడు సమాన విడతలుగా కొనుగోలు చేయబడుతుంది. లావాదేవీ సంప్రదాయ నియంత్రణ ఆమోదాలకు లోబడి ఉంటుంది.

ఫిన్‌టెక్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీకాంత్ నాదెళ్ల మాట్లాడుతూ, "అసెంట్ ఫండ్ సేవలను కొనుగోలు చేయడం గురించి మేము సంతోషిస్తున్నాము. ఆస్కస్ట్ గ్లోబల్ ఫుట్ ప్రింట్, లోతైన డొమైన్ నైపుణ్యం, క్లయింట్-కేంద్రీకృత విధానం మరియు ప్రతిష్టాత్మక బృందం మా అభిరుచి మరియు దృష్టిని పంచుకుంటుంది. అన్ని అసెట్ క్లాసులు మరియు అన్ని వ్యాపార ప్రక్రియలలో భారతదేశం నుండి మొదటి గ్లోబల్ ఫండ్ అడ్మినిస్ట్రేటర్‌గా అవతరించడం ఫిన్ టెక్ యొక్క దృష్టి, బహుళ-ఆస్తి, బహుళ-కరెన్సీ మరియు బహుళ-భౌగోళిక ఫండ్ అడ్మినిస్ట్రేషన్ సామర్థ్యాలతో గ్లోబల్ అసెట్ మేనేజర్ లకు వినూత్నమైన మరియు సాంకేతికతతో నడిచే పరిష్కారాలను అందించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.

## గెలాక్సీ ఎం56 5జిని విడుదల చేసిన సామ్‌సంగ్



గురుగ్రామ్ : భారతదేశపు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్‌సంగ్, నేడు తమ విభాగంలోనే అత్యంత సన్నని స్మార్ట్‌ఫోన్ అయిన గెలాక్సీ ఎం 56 5జిని విడుదల చేస్తున్నట్లు వెల్లడించింది. ప్రసిద్ధ గెలాక్సీ ఎం సిరీస్కి తాజాగా జోడించిన ఈ స్మార్ట్‌ఫోన్ వినియోగదారులకు ముందు మరియు వెనుక రెండింటిలోనూ గొరిల్లా గ్లాస్ విక్టస్ం రక్షణ, ఓఐఎస్‌తో కూడిన 50ఎంపి ట్రిపుల్ కెమెరా మరియు 12 ఎంపి ఫ్రంట్ హెచ్‌డిఆర్ కెమెరా మరియు అధునాతన ఏఐ ఎడిటింగ్ సాధనాలతో ఉన్నతమైన స్మార్ట్ ఫోన్ అనుభవాన్ని అందిస్తుంది. "అర్థవంతమైన ఆవిష్కరణలను అందించడంలో మా అచంచలమైన నిబద్ధతలో భాగంగా, మేము గెలాక్సీ ఎం56 5జి ని విడుదల చేయటానికి గర్విస్తున్నాము - ఇది మునుపెన్నడూ లేని విధంగా శైలి, మన్నిక మరియు పనితీరు యొక్క శక్తివంతమైన సమ్మేళనం. ఇది దాని విభాగంలో అత్యంత సన్నని ఫోన్, అయినప్పటికీ దీర్ఘకాలిక మన్నిక కోసం నిర్మించబడింది, ముందు మరియు వెనుక రెండింటిలోనూ గొరిల్లా గ్లాస్ విక్టస్+ రక్షణను కలిగి ఉంది, ఇది ఇప్పటివరకు అత్యంత కఠినమైన ఎం సిరీస్ ఫోన్‌గా నిలిచింది. మీరు ఫ్రంట్ హెచ్‌డిఆర్ కెమెరాతో జ్ఞాపకాలను సంగ్రహిస్తున్నా లేదా అధునాతన ఏఐ ఎడిటింగ్ సాధనాలతో సృజనాత్మక అవకాశాలను అన్వేషిస్తున్నా, గెలాక్సీ ఎం56 5జి, దాని పవర్-ప్యాక్డ్ ఫీచర్లతో, స్మార్ట్ఫోన్ అనుభవాన్ని పునర్నిర్వచిం చటానికి రూపొందించబడింది," అని సామ్‌సంగ్ ఇండియా ఎంఎక్స్ బిజినెస్ డైరెక్టర్ అక్షయ్ ఎస్ రావు అన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌లో ప్యూర్ కొత్త షోరూమ్ ప్రారంభం



అనకాపల్లి 5 - భారతదేశంలోని ప్రముఖ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీదారులలో ఒకటైన ప్యూర్, ఆంధ్రప్రదేశ్లోని అనకాపల్లిలో తన సరికొత్త షోరూమ్ శ్రీ సాయి లక్ష్మి ఈ బైక్‌ల ప్రారంభోత్సవాన్ని సగర్వంగా ప్రకటించింది. ఆధునిక 750 చదరపు అడుగుల స్థలంలో విస్తరించి ఉంది, కొత్త షోరూమ్ భారతదేశంలో తన పాదముద్రను విస్తరించడానికి మరియు అభివృద్ధి చెందుతున్న వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా క్లీన్ మొబిలిటీ ఉత్పత్తులను అందించడానికి ప్యూర్నిబద్ధతను బలపరుస్తుంది.

ప్రారంభోత్సవంలో ప్యూర్ సీఈఓ & కో-ఫౌండర్ రోహిత్ వదేరా మాట్లాడుతూ, "మా అత్యాధునిక ఎలక్ట్రిక్ మొబిలిటీ మరియు ఎనర్జీ స్టోరేజ్ ఉత్పత్తులను అనకాపల్లికి తీసుకురావడం మాకు సంతోషంగా ఉంది. మేము మా నెట్‌వర్క్‌ని ఆంధ్ర ప్రదేశ్ మరియు అంతటా విస్తరింపజేస్తున్నందున, ఈ షోరూమ్ కస్టమర్లకు మా అధునాతన ఈవీ సాంకేతికత మరియు క్లీన్ ఎనర్జీ ఆవిష్కరణలను అనుభవించడానికి కీలకమైన టచ్ పాయింట్గా ఉపయోగపడుతుంది. ఈ ప్రాంతానికి విప్లవాత్మకమైన ప్యూర్ పవర్ ఎనర్జీ స్టోరేజ్ ఉత్పత్తులు.లభ్యయంగా ఉన్నాయన్నారు.

## మే 24న 'హ్యుందాయ్ స్పాట్‌లైట్'




గురుగ్రామ్ : హ్యుందాయ్ స్పాట్ లైట్ కచేరీలతో కస్టమర్లను ఆకర్షించేందుకు హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ సిద్ధంగా ఉంది. జావేద్ అలీ, మామే ఖాన్, కార్తీక్ మరియు నరేష్ అయ్యర్లతో సహా భారతదేశంలోని ప్రముఖ సంగీత ప్రతిభను కలిగి ఉన్న హ్యుందాయ్ స్పాట్ లైట్ కచేరీల 2025 ఎడిషన్ ను జైపూర్ మరియు హైదరాబాద్‌లో కంపెనీ ఈరోజు ప్రకటించింది. కాన్సర్ట్ సిరీస్ అనేది ప్రత్యేకంగా హ్యుందాయ్ కస్టమర్ల కోసం రూపొందించబడిన ప్రత్యేకమైన సంగీత వేడుక, ఇది అద్భుతమైన ప్రదర్శనలు, అధిక-శక్తి ప్రకంపనలు మరియు స్వచ్ఛమైన వినోదాన్ని అందిస్తుంది. హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ హోల్-టైమ్ డైరెక్టర్ మరియు చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ తరుణ్ గార్గ్ మాట్లాడుతూ, "హ్యుందాయ్ వద్ద, చలనశీలతకు మించిన అర్థవంతమైన అనుభవాలను సృష్టించాలని మేము విశ్వసిస్తున్నాము. 'హ్యుందాయ్ స్పాట్ లైట్' మా కస్టమర్లతో సంగీతం మరియు సంస్కృతి యొక్క శక్తి ద్వారా కనెక్ట్ అవ్వడానికి మా ప్రయత్నం. అన్నారు. ప్రఖ్యాత జావేద్ అలీ మరియు రాజస్థానీ జానపద దిగ్గజం మామే ఖాన్ ఉన్నారు. కార్తీక్ మరియు నరేష్ అయ్యర్ల ఆకర్షణీయమైన ప్రదర్శనలతో, సంగీత ప్రయాణం మే 24, 2025న హైదరాబాద్కు కొనసాగుతుందన్నారు.

## హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఆర్థిక ఫలితాలు

మార్చి 31, 2025తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆర్థిక ఫలితాలు (ఇండియన్ గ్యాప్) హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ డైరెక్టర్ల బోర్డ్ మార్చి 31, 2025తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి సంబంధించిన బ్యాంక్ (ఇండియన్ GAAP) ఫలితాలను ఏప్రిల్ 19, 2025 శనివారం ముంబైలో జరిగిన సమావేశంలో ఆమోదించింది. ఖాతాలు బ్యాంక్ చట్టబద్ధమైన ఆడిటర్లచే ఆడిట్ కు గురయ్యాయి. మార్చి 31, 2025తో ముగిసిన త్రైమాసికంలో బ్యాంక్ ఏకీకృత నికర ఆదాయం 732.8 బిలియన్లు. మార్చి 31, 2025తో ముగిసిన త్రైమాసికంలో పన్ను తర్వాత ఏకీకృత లాభం 188.3 బిలియన్లు. ఏకీకృత పాట్ ట్రేడింగ్ కోసం సర్దుబాటు చేయబడింది మరియు మార్కెట్ లాభాలకు గుర్తుగా, ముందు సంవత్సరం వన్-ఆఫ్ ప్రొవిజన్‌లు మరియు మునుపటి సంవత్సరం పన్ను క్రెడిట్‌లు సుమారు 10% పెరిగాయి. మార్చి 31, 2025తో ముగిసిన సంవత్సరానికి ఏకీకృత పాట్ 707.9 బిలియన్లు. మార్చి 31, 2025తో ముగిసిన త్రైమాసికంలో ఒక్కో షేరుకు రూ. 24.6 మరియు మార్చి 31, 2025తో ముగిసిన సంవత్సరానికి 92.8. మార్చి 31, 2025 నాటికి ఒక్కో షేరుకు బుక్ విలువ 681.9. మార్చి 31, 2025తో ముగిసిన త్రైమాసికంలో కేటాయింపులు మరియు ఆకస్మిక పరిస్థితులు 31.9 బిలియన్లు కాగా, మార్చి 31, 2024తో ముగిసిన త్రైమాసికంలో 135.1 బిలియన్లు (ఇందులో ఫ్లోటింగ్ ప్రొవిజన్లు 109.0 బిలియన్లు కూడా ఉన్నాయి). మార్చి 31, 2025తో ముగిసిన త్రైమాసికంలో పన్నుకు ముందు లాభం 233.4 బిలియన్లుగా ఉంది. ఈ త్రైమాసికంలో పన్ను తర్వాత లాభం 176.2 బిలియన్లుగా ఉంది. PAT, ట్రేడింగ్ కోసం సర్దుబాటు చేయబడింది మరియు మార్కెట్ లాభాలకు మార్కు, ముందు సంవత్సరం వన్-ఆఫ్ ప్రొవిజన్‌లు మరియు పూర్వ సంవత్సరం పన్ను క్రెడిట్‌లు, మార్చి 31, 2024తో ముగిసిన త్రైమాసికంలో సుమారు 10% వృద్ధి చెందాయి.

## మిలియన్ టన్నుల మైలురాయిని దాటిన టాటా స్టీల్ ట్యూబ్స్

జంషెడ్పూర్ : టాటా స్టీల్ యొక్క ట్యూబ్స్ విభాగం FY25లో ఒకమిలియన్ టన్నుల ఉత్పత్తి మరియు అమ్మకాల యొక్క ముఖ్యమైన మైలురాయిని అధిగమించి, టాటా స్టీల్‌ను దేశంలోనే అత్యంత విభిన్నమైన ట్యూబ్‌ల ప్లేయర్‌గా చేసింది. భారీ స్థాయి నిర్మాణం, మెట్రోలు, విమానా శ్రయాలు మరియు రైల్వేలతో సహా మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల నుండి గిడ్డంగులు వంటి పారిశ్రామిక వెంచర్‌ల వరకు, టాటా స్టీల్ ట్యూబ్స్ పరిశ్రమ ప్రమాణాలను సెట్ చేస్తూనే ఉంది.

దీని ఉత్పత్తులు ఆటోమోటివ్ పరిశ్రమతో సహా విస్తృత శ్రేణి రంగాలను అందిస్తాయి, ద్విచక్ర వాహనాలు మరియు నాలుగు చక్రాల తయారీదారులు, చమురు మరియు గ్యాస్ రంగం మరియు దేశ వ్యాప్తంగా విస్తృతమైన నెట్‌వర్క్ ద్వారా పంపిణీ చేయబడిన పైకప్పు షెడ్లు మరియు గేట్లు వంటి వివిధ రిటైల్ అప్లికేషన్‌లకు సేవలు అందిస్తోంది.

విస్తృతమైన ఉత్పత్తి పోర్ట్‌ఫోలియోతో పాటు, టాటా స్టీల్ ట్యూబ్స్ సేవలు మరియు పరిష్కారాలలో ముందంజలో ఉంది, డోర్ మరియు విండో ఫ్రేమ్ లు, హ్యాండ్ రెయిల్‌లు మరియు హై యాస్పెక్ట్ రేషియో ట్యూబ్‌లు వంటి విలువ ఆధారిత ఆఫర్‌లను పరిచయం చేసింది.

ఈ వ్యూహాత్మక విస్తరణ దాని వినియోగదారులకు అత్యుత్తమ నాణ్యత, మన్నిక మరియు వినూత్న పరిష్కారాలను అందించడంలో కంపెనీ యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.

ఈ విజయాన్ని గురించి మార్కెటింగ్ & సేల్స్ (ఫ్లాట్ ప్రొడక్ట్స్) వైస్ ప్రెసిడెంట్ మరియు ట్యూబ్స్ ప్రాఫిట్ సెంటర్ కౌన్సిల్ చైర్ పర్సన్ ప్రభాత్ కుమార్ మాట్లాడుతూ "1 మిలియన్ టన్నుల మార్కును దాటడం ఆవిష్కరణ, కార్యాచరణ నైపుణ్యం మరియు కస్టమర్-కేంద్రీకృతతపై మా అచంచలమైన దృష్టికి నిదర్శనం.

బహుళ పరిశ్రమల డిమాండ్లను ఈ మైలురాయి సుస్థిర పరిష్కారాల ద్వారా వృద్ధిని నడపడానికి మరియు భారతదేశ మౌలిక సదుపాయాలు మరియు పారిశ్రామిక అభివృద్ధికి దోహద పడేందుకు మా సంకల్పాన్ని మరింత బలప రుస్తుందన్నారు.

## కెఎల్‌హెచ్ ఎన్ఎస్ఎస్ రక్తదాన కార్యక్రమం



హైదరాబాద్‌లోని పివి నరసింహారావు మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిర్వహించిన రక్తదాన శిబిరంతో ఆశల కేంద్రంగా తమ క్యాంపస్‌ను కెఎల్‌హెచ్ అజీజ్‌నగర్‌లోని ఎన్ఎస్-ఎస్ యూనిట్ మార్చింది! ఈ రక్తదాన శిబిరంలో విద్యార్థులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారి ఉత్సాహం ఈ శిబిరంలో స్పష్టంగా కనిపించింది, ఫలితంగా 150 యూనిట్లకు పైగా రక్తం సేకరించబడింది.

హైదరాబాద్‌లోని పివి నరసింహారావు మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ సీఈఓ డాక్టర్ ఎన్.వి. సుధాకిరణ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆపన్నుల సంక్షేమానికి చురుకుగా సహకరించడానికి, తద్వారా సామాజిక బాధ్యత యొక్క కీలకమైన లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లడానికి విద్యార్థులకు అవకాశాలను అందించడంలో చూపుతున్న నిబద్ధత కు కెఎల్ఈఎఫ్ విశ్వ విద్యాలయ యాజమాన్యానికి ఆయన హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

కెఎల్ఈఎఫ్ డీమ్డ్ టు బి యూనివర్సిటీవైస్ ప్రెసిడెంట్ కోనేరు లక్ష్మణ్ హవిష్, నిస్వార్థ దాతలను ప్రశంసించారు. ప్రాణాలను కాపాడేవారి స్వచ్ఛంద సహకారపు ప్రభావాన్ని నొక్కి చెప్పారు. సమాజానికి మరియు మానవాళికి సేవ చేయడానికి అందుబాటులో ఉన్న మార్గాలను స్వీకరించాలని ఆయన విద్యార్థులను ప్రోత్సహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ రామకృష్ణ మరియు కెఎల్‌హెచ్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎంపి మల్లేష్ అంకితభావంతో చేసిన ప్రయత్నాల ఫలితంగా ఈ కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ ప్రశంసా పత్రాలను అందజేసి సత్కరించారు.

## ఐ షో ఓకు ఏడుగురు పారిశ్రామికవేత్తల ఎంపిక




హైదరాబాద్: అమెరికన్ సొసైటీ ఆఫ్ మెకానికల్ ఇంజనీర్స్ ప్రతిష్టాత్మక ఐషో ఇండియా 2025ని ఏప్రిల్ 24-25 తేదీలలో హైదరాబాద్‌లోని టి-హబ్‌లో నిర్వహించనుంది. ఈ అద్భుతమైన ఈవెంట్ భారతదేశం అంతటా ఏడు హార్డ్ వేర్-ఆధారిత సామాజిక వెంచర్‌లను ఒకచోట చేర్చుతుంది, ప్రతి ఒక్కటి వ్యవసాయం, శక్తి, ఆరోగ్య సంరక్షణ మరియు రవాణాలో క్లిష్టమైన సవాళ్లను పరిష్కరించే లక్ష్యంతో వినూత్న పరిష్కారాలను ప్రదర్శిస్తుంది.

ఐషో ఇండియా వెంచర్స్ యొక్క ఆవిష్కరణలు వ్యవసాయ, శక్తి, ఆరోగ్య సంరక్షణ మరియు రవాణా సవాళ్లకు సరసమైన, స్థిరమైన హార్డ్ వేర్ సాంకేతిక పరిష్కారాలను అందిస్తాయి.

అవి: కరుణ మొబిలిటీ (పుదుచ్చేరి), డిఏఆర్ టిఎంఎల్ (కేరళ), ఫాస్ట్ సెన్స్ ఇన్నోవేషన్స్ (పుణె), కిసాన్ రోవర్ (జలావర్, రాజస్థాన్), నీన్వా ఇన్నోవేషన్ లిమిటెడ్ (కాన్పూర్).

న్యూరప్ టెక్ సొల్యూషన్స్ ప్రై.లి. లిమిటెడ్ (భువనేశ్వర్) రీ2బిల్ ఆన్. ఏఐ ప్రై లిమిటెడ్ (చెన్నై)రెండు రోజుల ఈవెంట్‌లో, ఈ స్టార్టప్‌లు ఇంటెన్సివ్ యాక్సిలరేటర్ ప్రోగ్రామ్‌లో పాల్గొంటాయి, టాప్ డిజైన్ మరియు ఇంజనీరింగ్ నిపుణుల నుండి అమూల్యమైన ఫీడ్ బ్యాక్ మరియు మెంటార్ షిప్ నుండి ప్రయోజనం పొందుతాయి.

వారు ISHOW 2025 కోహోర్ట్‌లో గౌరవనీయమైన స్థానం మరియు గ్రాంట్ ఫండింగ్‌లో $30,000 వాటా కోసం పోటీపడతారు, ఇది వారి ప్రభావవం తమైన ఆవిష్కరణల అభివృద్ధి మరియు మార్కెట్ ప్రారంభాన్ని వేగవంతం చేయడంలో సహాయప డటానికి రూపొందించబడింది.

ఈవెంట్ ఏప్రిల్ 25న డైనమిక్ ప్రోడక్ట్ షోకేస్‌తో ముగుస్తుంది, ఆ తర్వాత హై-ప్రొఫైల్ అవార్డుల వేడుక జరుగుతుంది.

వేడుకలో, ISHOW 2025 కోహోర్ట్‌లో చేరడానికి మూడు వెంచర్‌లు ఎంపిక చేయబడతాయి, సాంకేతిక మద్దతు, డిజైన్ సేవలు మరియు ASME యొక్క విస్తారమైన గ్లోబల్ నెట్‌వర్క్‌కు ప్రాప్యత పొందడం ద్వారా వారి సంచలనాత్మక పరిష్కారాలను మార్కెట్లోకి తీసుకురావడంలో సహాయపడతాయి.

'రాగ్ రాగ్ లాల్ హై' ప్రచారంలో

## 'అశ్వమేధ'ను ఫ్లాగ్ చేసిన మహీంద్రా ట్రాక్టర్స్



నాగ్‌పూర్ : మహీంద్రా గ్రూప్‌లో భాగమైన మరియు ప్రపంచంలోనే అతిపెద్ద ట్రాక్టర్ తయారీదారు అయిన మహీంద్రా ట్రాక్టర్స్ ఈ రోజు తన స్ఫూర్తిదాయకమైన జాతీయ ప్రచారం 'రాగ్ రాగ్ లాల్ హై'లో భాగంగా కీలకమైన 'అశ్వమేధ'ను ఫ్లాగ్ చేసింది. ఈ ప్రచారం నాలుగు దశాబ్దాల భారతీయ ట్రాక్టర్ పరిశ్రమలో మహీంద్రా యొక్క అసమానమైన నాయకత్వాన్ని మరియు దేశ రైతుల పట్ల దాని శాశ్వత నిబద్ధతను సూచిస్తుంది.

నాగ్‌పూర్‌లోని మహీంద్రా యొక్క మదర్ ప్లాంట్ నుండి ఉత్సవ ఫ్లాగ్-ఆఫ్‌తో ప్రచారం ప్రారంభమైంది, ఇక్కడ ప్రత్యేకంగా నియమించబడిన ఆరు ట్రాక్టర్‌లు ప్రతీకాత్మక మరియు ఉత్సాహభరితమైన ప్రయాణాన్ని ప్రారంభించాయి. 45 రోజుల వ్యవధిలో, అశ్వమేధ కాన్వాయ్ భారతదేశం యొక్క పొడవు మరియు వెడల్పులో ప్రయాణిస్తుంది, 500 కంటే ఎక్కువ మహీంద్రా డీలర్ షిప్‌లను సందర్శిస్తుంది మరియు లక్షలాది మంది రైతులతో నేరుగా నిమగ్నమై ఉంటుంది - గ్రామీణ భారతదేశంలో మహీంద్రా విజయానికి పునాది.

ఈ ప్రచారంపై మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్ ఫార్మ్ ఎక్విప్ మెంట్ సెక్టార్ ప్రెసిడెంట్ హేమంత్ సిక్కా వ్యాఖ్యానిస్తూ, ""రాగ్ రాగ్ లాల్ హై' అనేది ఒక ప్రచారం కంటే చాలా ఎక్కువ - ఇది హృదయపూర్వక కృతజ్ఞత మరియు అనుబంధాన్ని తెలియజేస్తుంది.

ఇది ప్రతి మహీంద్రా ట్రాక్టర్‌లో మరియు ముఖ్యంగా మన రైతు, మహీంద్రా కుటుంబంలోని ప్రతి వ్యక్తి, మన భాగస్వామి, మహీంద్రా ఛానెల్ ద్వారా నడిచే స్ఫూర్తిని సూచిస్తుంది.

మరియు వారి కుటుంబాలు మరియు మేము నాలుగు దశాబ్దాలుగా కలిసి నిర్మించిన పురోగతి, మహీంద్రా ట్రాక్టర్‌లను అలంకరించే ఎరుపు రంగు, మా బ్రాండ్ గుర్తింపును మాత్రమే కాకుండా, భారతదేశానికి గర్వంగా మరియు మా ఉద్దేశ్యంతో సేవ చేయడానికి మమ్మల్ని నడిపించే అభిరుచి, బలం మరియు నాయకత్వానికి ప్రతీక. అన్నారు.

తలసేమియా ఇంటర్నేషనల్ ఫెడరేషన్ సహకార కేంద్రంగా

## కమల హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఎంపిక



ఖమ్మం : హైదరాబాద్‌లోని తలసేమియా అండ్ సికిల్ సెల్ సొసైటీ కింద పనిచేస్తున్న కమల హాస్పిటల్అండ్ రీసెర్చ్ సెంటర్ ఫర్ తలసేమియా అండ్ సికిల్ సెల్ డిసీజ్... భారతదేశంలోని ప్రతిష్టాత్మక తలసేమియా ఇంటర్నేషనల్ ఫెడరేషన్ సహకార కేంద్రాలలో ఒకటిగా అధికారికంగా నియమించబడింది.

ఈ గుర్తింపు తలసేమియా, సికిల్ సెల్ డిసీజ్‌తో సహా హిమోగ్లోబినోపతి రంగంలో సంరక్షణ, విద్య, పరిశోధన ప్రమాణాలను పెంచడానికి కట్టుబడి ఉన్న ప్రపంచవ్యాప్త ఉన్నత కేంద్రాల నెట్వర్క్లో చేర్చబడుతుంది. ఇది భారతదేశ ఆరోగ్య సంరక్షణ రంగంలో ఒక ముఖ్యమైన విజయంగా నిలిచింది.

ఈ ప్రతిష్టాత్మక ఎంపిక ప్రపంచ ప్రఖ్యాత నిపుణులు నిర్వహించిన కఠినమైన, బహుళ-దశల అంతర్జాతీయ ఎంపిక ప్రక్రియ ఫలితంగా జరిగింది, ఇందులో భాగంగా కమలా హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ ప్రస్తుతం తలసేమియా ఇంటర్నేషనల్ ఫెడరేషన్ నేతృత్వంలోని శక్తివంతమైన ప్రపంచ వేదికలో చేరింది. ఇది వ్యాధి తీవ్రత, భారం ఎక్కువగా ఉన్న దేశాలలో సమగ్ర సంరక్షణను మెరుగుపర చడానికి, వైద్య శిక్షణను బలోపేతం చేయడానికి, సామర్థ్యాన్ని పెంపొందించడానికి ఉద్దేశించ బడింది.

ఈ ప్రకటన సందర్భంగా రితేష్ దేవ్డా, శివరతన్, రత్నావళి కొత్తపల్లి -తలసేమియా అండ్ సికిల్ సెల్ సొసైటీ ఉపాధ్యక్షులు, డాక్టర్ చంద్రకాంత్ అగర్వాల్ - TSCS అధ్యక్షులు, డాక్టర్ సుమన్ జైన్ - తలసేమియా అండ్ సికిల్ సెల్ సొసైటీ కార్యదర్శి &సిఈఓ, శ్రీ అలీమ్ బేగ్- తలసేమియా అండ్ సికిల్ సెల్ సొసైటీ జాయింట్ సెక్రటరీ, మొహమ్మద్ అమీన్ ఉన్నారు.

ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో ప్రొఫెసర్ ఆంటోనియో పిగా, ప్రొఫెసర్ డిమిట్రియోస్ ఫార్మాకిస్తో కూడిన నిపుణుల బృందం అధికారిక ఆన్-సైట్ పరిశీలన చేసింది.

వారి తనిఖీలో హైదరాబాద్‌లోని కమలా హాస్పిటల్ & రీసెర్చ్ సెంటర్ న్యూఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (AIIMS), పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ చైల్డ్ హెల్త్, నోయిడా ఉన్నాయి.

## జెఈఈ మెయిన్స్ 2025లో ఆకాష్ జయకేతనం



హైదరాబాద్: టెస్ట్ ప్రిపరేటరీ సర్వీసెస్‌లో జాతీయ అగ్రగామిగా ఉన్న ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ మెయిన్స్ 2025 (సెషన్- 2)లో అసాధారణమైన విజయాన్ని సాధించిందని సగర్వంగా ప్రకటిం చింది. హైదరాబాద్కు చెందిన హర్ష్ ఎ గుప్తా 100 పర్సంటైల్ స్కోర్ చేసి తెలంగాణ స్టేట్ టాపర్‌గా నిలిచాడు. అదనంగా, 99.99 పర్సంటైల్ ఏఐఆర్ 179తో కోతా ధనుష్ రెడ్డి, 99.98 పర్సంటైల్ AIR 203తో సంహిత పొలాడి, 99.97 పర్సంటైల్ ఏఐఆర్ 417తో రాఘవన్ ఏపూరి మరియు 99.95 పర్సంటైల్ ఏఐఆర్ 821తో భరత్ నాయుడు కిలారి టాప్ స్కోరర్లు. ఈ ఫలితాలు భారతదేశంలోని అత్యంత సవాలుగా ఉన్న పరీక్షలలో ఒకటైన విద్యార్థుల అంకితభావం మరియు విద్యా నైపుణ్యాన్ని హైలైట్ చేస్తాయి. ఈ సంవత్సరం షెడ్యూల్ చేయబడిన రెండవ మరియు చివరి జెఈఈ సెషన్ ముగింపును సూచిస్తూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఫలితాలను ప్రకటించింది.

విద్యార్థులను అభినందిస్తూ, ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ చీఫ్ అకడమిక్ అండ్ బిజినెస్ హెడ్ ధీరజ్ కుమార్ మిశ్రా, అద్భుతమైన ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. "జెఈఈమెయిన్ 2025లో మా విద్యార్థులు సాధించిన విజయాలకు మేము గర్విస్తున్నాము. వారి కృషి మరియు సంకల్పం, సరైన కోచింగ్‌తో కలిసి ఈ అద్భుతమైన ఫలితాలకు దారితీశాయి. ఆకాష్‌లో, విద్యార్థులు వారి పూర్తి సామర్థ్యాన్ని చేరుకోవడానికి సహాయపడే నాణ్యమైన విద్యను అందించడంపై మేము దృష్టి పెడుతున్నాము. మా విజయవంతమైన విద్యార్థులందరికీ అభినందనలు, మరియు వారి ప్రయాణంలో తదుపరి దశలకు మేము ఉత్తమంగా ఉండాలని కోరుకుంటు న్నామన్నారు.

## టాప్ మిడ్ సైజ్ కంపెనీల ఇండియా లిస్ట్

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రొఫెషనల్ నెట్వర్క్ అయిన లింక్డ్ఇన్ ఈ రోజు 2025 టాప్ మిడ్ సైజ్ కంపెనీల ఇండియా జాబితాను ఆవిష్కరించింది, ఇందులో ప్రపంచవ్యాప్తంగా 5,000 కంటే తక్కువ మంది ఉద్యోగులు మరియు భారతదేశంలో కనీసం 250 మంది ఉద్యోగులతో 15 కంపెనీలు ఉన్నాయి, ఇక్కడ నిపుణులు తమ కెరీర్లను నిర్మించుకోవచ్చు మరియు పెంచుకోవచ్చు. ప్లాట్‌ఫారమ్‌లోని మిలియన్ల మంది నిపుణుల కార్యాచరణ ఆధారంగా, జాబితా డిమాండ్‌లో ఉన్న నైపుణ్యాలు, అగ్ర స్థానాలు మరియు ఈ కంపెనీల్లో అతిపెద్ద జాబ్ ఫంక్షన్లపై అంతర్దృష్టులను అందిస్తుంది, ఉద్యోగార్థులకు వారి తదుపరి అవకాశాన్ని కనుగొనడంలో సహాయపడు తుంది. ఎనిమిది స్తంభాలలోని లింక్డ్ఇన్ డేటా నుండి తీసుకోబడింది - ముందడుగు వేయగల సామర్థ్యం, నైపుణ్యాల పెరుగుదల, బాహ్య అవకాశం మరియు కంపెనీ అనుబంధంతో సహా - ఈ జాబితా ప్రతిభపై పెట్టుబడి పెట్టే మరియు పోటీ జాబ్ మార్కెట్ లో చురుకుగా నియామకం చేసే సంస్థలను హైలైట్ చేస్తుంది. ఖైతాన్ & కో (#1) ఈ సంవత్సరం జాబితాలో ముందుంది, మేక్ మైట్రిప్ (#2) మరియు శార్దూల్ అమర్ చంద్ మంగళదాస్ & కో (#3), భారతదేశం అంతటా కెరీర్ అవకాశాలను సృష్టించడంలో న్యాయ మరియు ప్రయాణ రంగాల బలాన్ని ప్రతిబింబిస్తుంది. వారు లాయర్, లీగల్ అసోసియేట్, అకౌంట్ మేనేజర్ మరియు బిజినెస్ డెవలప్ మెంట్ మేనేజర్ వంటి పాత్రల కోసం నియమిస్తున్నారు, రాజ్యాంగ చట్టం, ట్రావెల్ మేనేజ్ మెంట్ మరియు రెవెన్యూ అనాలిసిస్ వంటి నైపుణ్యాల కోసం బలమైన డిమాండ్ ఉంది. అత్యధిక నియామకాలు ముంబై, గురుగ్రామ్ మరియు ఢిల్లీ-ఎన్ సిఆర్‌లలో కేంద్రీకృతమై ఉన్నాయి. లింక్డ్ఇన్ కెరీర్ ఎక్స్ పర్ట్ మరియు ఇండియా సీనియర్ మేనేజింగ్ ఎడిటర్ నిరజితా బెనర్జీ మాట్లాడుతూ, "ఈ సంవత్సరం జాబితా టీమ్‌లు సన్నగా ఉండే కంపెనీలలో వృద్ధి అవకాశాలను వెలుగులోకి తెచ్చింది మరియు ప్రత్యక్ష వ్యాపార ప్రభావాన్ని సృష్టించే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. 15 కంపెనీలలో పద్నాలుగు ప్రధాన కార్యాలయం ముంబై, ఢిల్లీ-ఎన్సిఆర్, బెంగళూరు మరియు హైదరాబాద్‌లో లీగల్ ఫర్మ్‌లో ఉన్నాయి. ప్రతిభ, బెంగళూరు సాఫ్ట్ వేర్ టెస్టింగ్ మరియు ఏఐ అప్లికేషన్‌ల పాత్రల కోసం నియమించబడుతోంది మరియు డొమైన్ పరిజ్ఞానం, సాంకేతిక నైపుణ్యం మరియు బలమైన కమ్యూనికేషన్ మరియు సమస్య పరిష్కార నైపుణ్యాల మిశ్రమంతో ఫార్మా, సెమీకండక్టర్స్ మరియు మీడియా కార్యకలాపాలలో డిమాండ్‌ను పెంచుతోంది.

## బీమా పరిశ్రమలో ఏఐ



న్యూఢిల్లీ: బీమా పరిశ్రమ 2025లో కీలకమైన తరుణంలో ఉంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనేది ఇప్పుడు అభివృద్ధి చెందుతున్న ట్రెండ్ కాదు-ఇది బీమా పరిశ్రమకు గేమ్-ఛేంజర్, సమర్థత, ప్రాప్యత మరియు ఆర్థిక వృద్ధిలో కొత్త సరిహద్దులను అన్‌లాక్ చేస్తుంది. సవాలుతో కూడిన ల్యాండ్ స్కేప్ ఉన్నప్పటికీ, చాలా మంది భీమాదారులు ఇప్పటికీ పైలట్ మోడ్ లో చిక్కుకున్నారు, బిసిజి కొత్త నివేదిక, "ఏఐతో బీమాదారులు వారి వ్యూహాన్ని ఎ సూపర్ ఛార్జ్ చేయవచ్చు"- బిసిజి ఇండియా లీడర్-ఇన్సూరెన్స్ ప్రాక్టీస్ రిపోర్ట్ శ్రీమతి పల్లవి మలాని మాట్లాడుతూ, "జనరేటివ్ ఏఐ బీమా పరిశ్రమను పునర్నిర్మిస్తోంది. అండర్ రైటింగ్ మరియు క్లెయిమ్‌ల ఆటోమేషన్ నుండి కస్టమర్ సర్వీస్ మరియు ఏఐ ఎనేబుల్డ్ ఏజెన్సీ ఛానెల్ వరకు - ఏఐ నిర్మాణాత్మకంగా పరిశ్రమను మారుస్తుందని మేము ఆశిస్తున్నాము. స్కేల్ అప్‌స్కేల్ చేయబడలేదు, టెక్ మరియు డేటాను దాటి 1వ రోజు నుండి వ్యాపారాన్ని వెనుకకు తీసుకువెళ్లడం మరియు ప్రక్రియను పునరుద్ధరించడం మరియు నిర్వహణను మార్చడం జెన్ ఏఐ వినియోగ కేసులను స్కేల్ చేయడం మరియు వ్యాపార ప్రభావాన్ని గ్రహించడం చాలా కీలకం".

**ముఖ్య అన్వేషణలు:** పూచీకత్తు రీమాజిన్ చేయబడింది: అండర్ రైటింగ్‌ను పెంపొందించడానికి AIని ఉపయోగించే బీమా సంస్థలు నిర్మాణాత్మక మరియు నిర్మాణాత్మక డేటాను తెలివిగా ఉపయోగించడం ద్వారా 36% సమర్థత లాభాలను చూస్తున్నాయి. కస్టమర్ సేవ రూపాంతరం చెందింది: నాలెడ్జ్ అసిస్టెంట్‌ల వంటి ఏఐ సాధనాలు 30%+ ఉత్పాదకతను పెంచుతాయి, సిబ్బంది సమయాన్ని ఖాళీ చేస్తాయి మరియు సేవా నాణ్యతను పెంచుతాయి. స్కేల్లో క్లెయిమ్‌ల ఆటోమేషన్: AI 70% వరకు సాధారణ క్లెయిమ్ ల కోసం నిజ-సమయ రిజల్యూషన్ ను ఎనేబుల్ చేస్తోంది, కార్యాచరణ ఖర్చులను 30-50% తగ్గించి, కస్టమర్ అనుభవాన్ని బాగా మెరుగుపరుస్తుంది.

ఐటి గ్రోత్ ఇంజిన్‌గా: ఏఐ నేతృత్వంలోని "స్మార్ట్ మైగ్రేషన్" క్లౌడ్ ట్రాన్సిషన్ సమయాన్ని 50% మరియు ఖర్చులను 30% తగ్గించడంలో బీమా సంస్థలకు సహాయం చేస్తుంది, అయితే కోడింగ్ అసిస్టెంట్‌లు మరియు వర్చువల్ ఏజెంట్లుఐటి కార్యకలాపాలను పునర్నిర్మిస్తున్నారు. సందేశం స్పష్టంగా ఉంది: అధిక-ప్రభావ ప్రాంతాలపై ఏఐ పెట్టుబడులను కేంద్రీకరించే బీమా సంస్థలు- మరియు ప్రతిభ మరియు ప్రక్రియతో సాంకేతికతను సమలేఖనం చేయడం- వేగంగా ముందుకు సాగుతున్నాయి.

# ఈడీ ఛార్జిషీట్‌తో భయపడే ప్రసక్తే లేదు - ఖర్గే

వక్ఫ్ (సవరణ) చట్టంలో పలు అంశాలపై కాంగ్రెస్ సహా ఇతర విపక్ష పార్టీలు లేవనెత్తిన అంశాలకు సుప్రీం కోర్టు కూడా ప్రాధాన్యం కల్పించిందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. వక్ఫ్ ఆస్తులపై వివాదాన్ని సృష్టించేందుకే ప్రభుత్వం 'వక్ఫ్ బై యూజర్' అంశాన్ని లేవనెత్తిందన్నారు. పార్టీ జనరల్ సెక్రటరీలు, ఇంఛార్జీల సమావేశంలో మాట్లాడిన ఆయన.. ప్రతీకార రాజకీయాల్లో భాగంగానే ఈడీ ఛార్జిషీటులో సోనియా, రాహుల్ పేర్లను పేర్కొన్నారని ఆరోపించారు.

"పెద్ద కుట్రలో భాగంగానే నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ దాఖలు చేసిన ఛార్జిషీటులో సోనియా, రాహుల్ గాంధీ పేర్లను పెట్టారని తెలుస్తుంది. ఎవరి పేర్లు పెట్టుకున్నా.. భయపడే ప్రసక్తే లేదు. దీనికి రెండు, మూడు రోజుల ముందే ఢిల్లీ, లఖ్‌నవూ, ముంబయిల్లోని నేషనల్ హెరాల్డ్ ఆస్తులను అటాచ్ చేశారు. ప్రతీకార రాజకీయాల్లో భాగంగానే ఇవన్నీ జరుగుతున్నాయనడంలో ఎలాంటి సందేహం లేదు" అని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే పేర్కొన్నారు.

యంగ్ ఇండియన్ అనేది లాభార్జన కంపెనీ కాదని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ఉద్ఘాటించారు. వీటి షేర్లు, ఆస్తులు లేదా లాభాలను ఎవ్వరూ తీసుకోలేరని, బదిలీ కూడా చేసుకోలేరని అన్నారు. భాజపా వాళ్లు అబద్ధాలు చెబుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, ప్రజలకు వాస్తవాలు చెప్పాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు.



ఇదిలాఉంటే, నేషనల్ హెరాల్డ్ కేసులో షేర్లు కారుచౌకగా బదలాయించుకుని రూ.కోట్ల ఆస్తుల్ని కొల్లగొట్టేశారని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాఖలు చేసిన అభియోగ పత్రంలో పేర్కొన్న సంగతి తెలిసిందే. రూ.988 కోట్ల మేర అక్రమ నగదు చలామణికి సోనియా, రాహుల్‌లు పాల్పడ్డారని అందులో ఆరోపించింది.

# వాణిజ్య యుద్ధంపై భారత్-అమెరికా నడుమ చర్చలు

- 23 నుంచి ఇరు దేశాలు చర్చలు జరపనున్నాయంటూ సమాచారం
- భారత్ - అమెరికా 'ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం'
- 'టర్మ్స్ ఆఫ్ రెఫరెన్సెస్'తో 19 అధ్యాయాలు

న్యూఢిల్లీ : ట్రంప్ విధించిన సుంకాలతో ప్రపంచ మార్కెట్లు కుదేల్ అయిపోయాయి. లక్షల కోట్ల సంపద ఆవిరైపోయింది. అన్ని దేశాల నుంచి, ఆర్థిక నిపుణుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. దీంతో ట్రంప్ వెనుకడుగు వేశారు. దాదాపు 90 రోజుల పాటు సుంకాలను వాయిదా వేశారు.

ఇదిలా ఉంటే అమెరికాతో భారత్‌కు మంచి సంబంధాలు ఉన్నాయి. దీంతో సుంకాలపై ట్రంప్‌తో మోడీ చర్చలు కూడా జరిపారు. ఇరువురి మధ్య సానుకూల వాతావరణం నెలకొన్నట్లుగా ఆ మధ్య ప్రెస్మీట్‌లో ట్రంప్ చెప్పుకొచ్చారు. మొత్తానికి ఈనెల 23న ఇదే అంశంపై ఇరు దేశాలు చర్చించనున్నారు. దాదాపు 19 ఒప్పందాలకు సంబంధించిన అంశలపై నిబంధనలు ఖరారయ్యాయి. ఈనెల 23 నుంచి వాషింగ్టన్ తో భారత్ చర్చలు ఉంటాయని వర్గాలు పేర్కొన్నాయి. ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 500 బిలియన్లకు పెంచే ఆలోచనతో ఇరు దేశాలు ఉన్నట్లు సమాచారం. ఇరు దేశాల చర్చలు చాలా సానుకూలంగా ఉండే అవకాశం ఉందని వార్తలు వినిపిస్తున్నాయి.

ఒప్పందంలో వస్తువుల వాణిజ్యం, సేవలు, పెట్టుబడులు, కస్టమ్స్ విధానాలు వంటి వివధ రంగాలకు సంబంధించి దాదాపు 19 విభాగాలు ఉండనున్నాయి. చర్చల కోసం భారత్ నుంచి సీనియర్ ప్రతినిధి బృందం వచ్చే వారం వాషింగ్టన్కు వెళ్లనున్నట్లు సమాచారం. అదనపు కార్యదర్శి రాజేష్ అగర్వాల్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి భారత ప్రతినిధి బృందం వెళ్లనుంది. ఏప్రిల్ 23 నుంచి వాషింగ్టన్లో మూడు రోజుల వ్యక్తిగత వాణిజ్య చర్చలు ఉండనున్నాయి.

వాణిజ్య ఒప్పందంలో ఎలక్ట్రిక్ వాహనాలు, కొన్ని పారిశ్రామిక వస్తువులు, వైన్లు, పాడి, పెట్రోకెమికల్స్, ఆపిల్స్, అల్ఫాల్ఫా ఎండుగడ్డి, చెట్టు గింజలు వంటి ఉత్పత్తులకు అమెరికా సుంకాలు తగ్గించే ఛాన్సుంది. అలాగే భారతదేశం కూడా వస్త్రాలు, రత్నాలు, ఆభరణాలు, తోలు వస్తువులు, రసాయనాలు, ప్లాస్టిక్లు, రొయ్యలు, నూనెగింజలు, ఉద్యానవన ఉత్పత్తులు వంటి రంగాలకు రాయితీలు ఇవ్వాలని చూస్తోంది. మొత్తానికి చర్చలు సఫలీకృతం అవుతాయని ఇరుపక్షాలు భావిస్తున్నాయి.

**ఏప్రిల్ 23 నుంచి వాషింగ్టన్లో చర్చలు**

ప్రతిపాదిత 'ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం'పై ఏప్రిల్ 23 (బుధవారం) నుంచి భారత్ – అమెరికా ప్రభుత్వ ప్రతినిధులు వాషింగ్టన్ వేదికగా మూడు రోజుల పాటు చర్చలు జరపనున్నారు. బీటీఏ విషయంలో ఇరుదేశాలు అభ్యంతరం తెలుపుతున్న అంశాలపై ప్రధాన డిస్కషన్ జరగనుంది. వాటిపై ఏకాభిప్రాయానికి వచ్చే దిశగా చర్చలు జరగనున్నాయి. ఈ చర్చల్లో భారత్ తరఫున ప్రధాన సంధానకర్తగా రాజేశ్ అగర్వాల్ వ్యవహరిస్తారు. ఈయన ప్రస్తుతం భారత వాణిజ్యశాఖ అదనపు కార్యదర్శిగా ఉన్నారు. భారత ప్రభుత్వ తదుపరి వాణిజ్య శాఖ కార్యదర్శిగా రాజేశ్ అగర్వాల్ వ్యవహరిస్తారని ఏప్రిల్ 18న కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. అక్టోబరు 1 నుంచి ఆయన ఈ బాధ్యతలను చేపడతారని వెల్లడించింది.



**90 రోజుల విరామ కాలమే టార్గెట్**

ఇటీవలే భారత్లో అమెరికా నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టీమ్ పర్యటించింది. అంతకుముందు మార్చి నెలలో భారత్ వేదికగా ఇరుదేశాల సీనియర్ ఉన్నతాధికారులు ద్వైపాక్షిక వాణిజ్య అంశాలపై చర్చలు జరిపారు. ఈ పరిణామాలన్నీ చోటుచేసుకున్న తర్వాత 'ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం'పై చర్చలను వేగవంతం చేసే దిశగా భారత్, అమెరికాలు అడుగులు వేస్తుండటం గమనార్హం. అమెరికాలోని ట్రంప్ సర్కారు దిగుమతి సుంకాల విధింపు విషయంలో తమ మిత్రదేశాలకు 90 రోజుల విరామ కాలాన్ని ప్రకటించారు. ఈ వ్యవధిని ఇరుదేశాలు వీలైనంత ప్రయోజనకరంగా వినియోగించుకోవాలనే లక్ష్యంతోనే 'ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం'పై భారత్, అమెరికాలు ముమ్మర కసరత్తు చేస్తున్నాయి. ఏప్రిల్ 15న భారత వాణిజ్యశాఖ కార్యదర్శి సునీల్ బర్థ్వాల్ మాట్లాడుతూ, "అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలను వీలైనంత త్వరగా ముగించాలని మేం భావిస్తున్నాం. అమెరికాతో వాణిజ్యం విషయంలో మేం సరళీకరణ మార్గాన్ని కోరుకుంటున్నాం" అని స్పష్టం చేశారు.

## అఫ్గాన్‌లో భూకంపం.. ఢిల్లీలోనూ ప్రకంపనలు



అఫ్గానిస్థాన్– తజికిస్థాన్ సరిహద్దుల్లో శనివారం మధ్యాహ్నం భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 5.8గా నమోదైంది. 86 కిలోమీటర్ల దూరంలో ప్రకంపనలు చోటు చేసుకున్నాయని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ తెలిపింది. మరోవైపు.. భూకంపం కారణంగా ఢిల్లీ, జమ్మూకశ్మీర్‌తో సహా ఉత్తర భారతదేశంలోని కొన్ని ప్రాంతాల్లో ప్రకంపనలు సంభవించాయి. దీంతో ఒక్కసారిగా భయాందోళనకు గురయిన ప్రజలు ఇళ్లల్లోంచి బయటకు పరుగులు తీశారు.

## "సుప్రీంకోర్టు చట్టాలు చేస్తే పార్లమెంట్ మూసేయాలి": బీజేపీ ఎంపీ



పార్లమెంట్ ఉభయసభల ఆమోదం, రాష్ట్రపతి సంతకంతో చట్టంగా మారిన "వక్ఫ్ సవరణ బిల్లు"ని వ్యతిరేకిస్తూ ఇటీవల కొందరు సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. వీటిని బుధవారం నుంచి అత్యున్నత న్యాయస్థానం విచారించడం ప్రారంభించింది. ముస్లిమేతరుల్ని వక్ఫ్ బోర్డులో చేర్చడం, వక్ఫ్ బై యూజర్ వంటి ఆస్తుల్ని డీనోటిఫై చేయడం వంటి చట్టంలోని కొన్ని నిబంధనలు రాజ్యాంగ హక్కుల్ని ఉల్లంఘిస్తున్నాయని పిటిషనర్లు వాదించారు. తదుపరి కోర్టు ఆదేశాలు వచ్చే వరకు వక్ఫ్ బోర్డులు, కౌన్సిళ్లలోకి ముస్లింయేతరుల నియామకాలు జరగవని కేంద్రం నుంచి సుప్రీంకోర్టుకు హామీ లభించింది. ఇప్పటికే నోటిఫై చేయబడిన లేదా నమోదు చేయబడిన "వక్ఫ్-బై-యూజర్" ఆస్తులతో సహా ఏ వక్ఫ్ ఆస్తులను డీనోటిఫై చేయబో మని, ఈ కాలంలో జిల్లా కలెక్టర్లు వాటి స్థితిని మార్చరని ప్రభుత్వం ఇచ్చిన హామీని కూడా కోర్టు రికార్డ్ చేసింది. దీంతో సుప్రీంకోర్టు దీనిపై స్టేటస్ కో విధిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. ఈ వ్యవహారంపై పలువురు బీజేపీ ఎంపీలు సుప్రీంకోర్టుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే మాట్లాడుతూ.. న్యాయవ్యవస్థ చట్టాలు చేయాలనుకుంటే, పార్లమెంట్ ఉనికిలో ఉండాల్సిన అవసరం లేదని అన్నారు. సుప్రీంకోర్టు చట్టాలు చేస్తే పార్లమెంట్ భవనాన్ని మూసివేయాలి అని దూబే ఎక్స్ పోస్టులో పరోక్షంగా సుప్రీంకోర్టు సమీక్షల్ని ప్రస్తావించారు. ఈ చట్టంపై కేంద్రం తన ప్రతిస్పందన తెలియజేయడానికి ఒక వారం సమయం ఇచ్చింది. తదుపరి విచారణ మే5న జరగనుంది. 1995 వక్ఫ్ చట్టానికి 2025 సవరణల రాజ్యాంగ చెల్లుబాటును సవాలు చేస్తూ, ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా, న్యాయమూర్తులు సంజయ్ కుమార్, కెవి విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం గురువారం వరుసగా రెండవ రోజు కూడా పిటిషన్లను విచారించింది. బుధవారం జరిగిన విచారణలో వక్ఫ్ చట్టంలోని అనేక నిబంధనలపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. కొన్ని నిబంధనలు రాజ్యాంగ పరిశీలనలో ఉండకపోవచ్చని సూచించింది.

# నా పని నన్ను చేసుకోనివ్వండి.. అమెరికాను గ్రేట్‌గా మారుస్తా: ట్రంప్



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న డిపోర్టేషన్ విధానంపై ఇతర దేశాల్లోనే కాకుండా అగ్రరాజ్యంలోనూ వ్యతిరేకతలు నెలకొంటున్నాయి. కిల్మార్ అబ్రెగో గార్సియా అనే వ్యక్తిని ట్రంప్ యంత్రాంగం ఎల్ సాల్వెడార్‌కు బహిష్కరించిన విషయంపై తీవ్ర దుమారం రేగింది. ట్రంప్ నిర్ణయాలను ఆయన రాజకీయ ప్రత్యర్థులు వ్యతిరేకిస్తున్నారు.

కాగా ఎల్ సాల్వెడార్‌కు బహిష్కరించిన కిల్మార్ అబ్రెగో గార్సియా 'ఎం-13' క్రిమినల్ ముఠాలో సభ్యుడని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొంటూ.. షేర్ చేసిన ఫొటో.. మార్ఫింగ్ ఫొటో అని రాజకీయ ప్రత్యర్థులు విమర్శలు గుప్పిస్తున్నారు.

దీనిపై అమెరికా అధ్యక్షుడు స్పందిస్తూ.. ఎల్ సాల్వెడార్‌కు బహిష్కరించిన కిల్మార్ అబ్రెగో గార్సియా 'ఎం-13' క్రిమినల్ ముఠాలో సభ్యుడని.. గ్యాంగ్ పేరుతో అతడు టాటూ కూడా వేయించుకున్నాడన్నారు. న్యాయస్థానాలు కూడా ఈవిషయాన్ని ధ్రువీకరించాయని, అమెరికాను గ్రేట్‌గా మార్చడానికే ఇటువంటి చర్యలు తీసుకుంటున్నానన్నారు. దయచేసి తన పనిని తాను చేసుకోనివ్వాలని ప్రతిపక్షాలకు సూచించారు.

శుక్రవారం ట్రంప్ గార్సియా చేతివేళ్లకు సంబంధించిన ఫొటోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. "ఇటువంటి హింసాత్మక ముఠా సభ్యుడికి మద్దతిస్తూ.. ప్రతిపక్ష డెమోక్రాట్లు అతడిని అమాయకుడిగా పేర్కొంటున్నారు. అతడు క్రూర స్వభావం కలవాడని.. భార్యని తీవ్రంగా కొట్టి హింసిస్తాడని..అధికారులు పేర్కొన్నారు. అవన్నీ దృష్టిలోపెట్టుకొని ఇటువంటి చెడు స్వభావం గల వ్యక్తులను అమెరికా నుంచి బహిష్కరిస్తూ.. దేశాన్ని మళ్లీ గొప్పగా చేయడానికి కృషి చేస్తున్నాను" అని సోషల్ మీడియాలో రాసుకొచ్చారు.

అయితే ఇది ఆ వ్యక్తికి సంబంధించిన టాటూ కాదని.. చేతివేళ్ల ఫొటో తీసి దానిపై టాటూను టైప్ చేసినట్లుగా ఉందని పలువురు నెటిజన్లు అనుమానం వ్యక్తంచేశారు. మిన్నెసోటా రాష్ట్ర మాజీ సెనేటర్ లిండా హిగ్గిన్స్ దీనిపై స్పందిస్తూ.. ట్రంప్ తను చేస్తున్న చట్టవిరుద్ధమైన చర్యలు బాగా కనిపించేలా ఫొటోను రూపొందించారని అన్నారు. ఫొటోషాప్ గురించి ఆయనకు ఎవరైనా నేర్పించాల్సి ఉంటుందన్నారు. పలువురు నెటిజన్లు గార్సియాకు సంబంధించిన పాత చిత్రాలను పంచుకుంటూ.. ఆయన చేతివేళ్లపై 'ఎం-13' అక్షరాలు లేవని పేర్కొంటున్నారు.

## ట్రంప్ వారించినా
## ఇరాన్ అణు స్థావరాలపై దాడికి ఇజ్రాయెల్ వ్యూహం!



ఇరాన్‌తో న్యూక్లియర్ డీల్ కుదుర్చుకోవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భావిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇరాన్ అణు స్థావరాలపై దాడి చేసే యోచనలో ఉన్న ఇజ్రాయెల్‌ను అమెరికా అధ్యక్షుడు వారిస్తూనే ఉన్నారు. అయినప్పటికీ రానున్న రోజుల్లో ఇరాన్ స్థావరాలపై దాడులను తోసిపుచ్చలేమని ఇజ్రాయెల్ అధికారులు చెబుతుండటం గమనార్హం. అణు ఒప్పందానికి సంబంధించి అమెరికా-ఇరాన్‌ల మధ్య రెండో దఫా చర్చలు రోమ్‌లో జరుగుతున్న వేళ తాజా అంశం వెలుగులోకి వచ్చింది.

ఇరాన్ అణుస్థావరాలపై దాడికి సంబంధించి ట్రంప్ యంత్రాగానికి ఇజ్రాయెల్ కొంతకాలంగా పలు ప్రతిపాదనలు చేసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. కొన్ని నెలల్లో లేదా ఓ సంవత్సర కాలంలో టెహ్రాన్ అణు సామర్థ్యాన్ని దెబ్బతీసేందుకు వైమానిక దాడులతోపాటు కమాండో ఆపరేషన్లు చేపట్టాలని ఇజ్రాయెల్ సూచించినట్లు తెలిసింది.

అయితే, ఇటీవల వైట్‌హౌస్‌లో నెతన్యాహుతో జరిగిన భేటీలో ఇదే అంశంపై చర్చించిన ట్రంప్.. స్వల్పకాలంలో దాడులకు మద్దతు ఇవ్వలేనని తేల్చి చెప్పినట్లు తెలిసింది. ఇరాన్‌తో దౌత్యపర చర్చలకే తాను ప్రాధాన్యం ఇస్తానని స్పష్టం చేసినట్లు సమాచారం. అయినప్పటికీ అమెరికా మద్దతు లేకుండానే ఇరాన్ స్థావరాలపై పరిమిత దాడులు చేయాలనే ఆలోచనలో నెతన్యాహు అధికారులు ఉన్నట్లు తాజాగా వార్తలు వినిపిస్తున్నాయి. ఇరాన్-అమెరికా మధ్య కీలక చర్చలు జరుగుతున్న వేళ ఇజ్రాయెల్ చర్యలు ఎటువంటి పరిణామాలకు దారితీస్తాయన్నది చర్చనీయాంశమైంది.

# ఆఫ్రికా నుంచి భారత్‌కు మరో 8 చీతాలు రాక

భోపాల్: దక్షిణ ఆఫ్రికాలోని బోట్స్‌వానా నుంచి భారత్‌కు మరో 8 చీతాలు రానున్నాయి. రెండు విడతల్లో బోట్స్‌వానా నుంచి రానున్నట్లు మధ్యప్రదేశ్ ప్రభుత్వానికి జాతీయ పులుల సంరక్షణ అథారిటీ సమాచారం ఇచ్చింది. మేలో 4 చీతాలు భారత్‌కు చేరుకుంటాయని అధికారులు తెలిపారు. తర్వాత మరో నాలుగుచిరుతలను తీసుకురానున్నట్లు వెల్లడించారు.కేంద్ర పర్యావరణ, అటవీ వాతావరణ మార్పుల మంత్రి భూపేంద్ర యాదవ్, రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ నేతృత్వంలో భోపాల్‌లో జరిగిన చిరుత ప్రాజెక్ట్ సమీక్ష సమావేశంలో ఎన్‌టీసీఏ అధికారులు ఈవిషయాన్ని వెల్లడించినట్లు తెలుస్తోంది.

దేశంలో చిరుత ప్రాజెక్ట్ కోసం ఇప్పటివరకు రూ.112 కోట్లకు పైగా ఖర్చు చేశామని, అందులో 67 శాతం మధ్యప్రదేశ్‌లో చిరుత పునరావాసానికి వెళ్లిందని అధికారులు తెలియజేశారు. 'ప్రాజెక్ట్ చీతా' కింద చిరుతలను రాజస్థాన్ సరిహద్దును ఆనుకొని ఉన్న గాంధీ సాగర్ అభయారణ్యంలోకి దశలవారీగా తరలించనున్నట్లు పేర్కొన్నారు. కాబట్టి మధ్యప్రదేశ్.. రాజస్థాన్ మధ్య అంతర్-రాష్ట్ర చిరుత సంరక్షణ ప్రాంతాన్ని ఏర్పాటుచేయడానికి సూత్రప్రాయంగా ఒప్పందం కుదిరిందని తెలిపారు.



ప్రస్తుతం కునో నేషనల్ పార్క్‌లో 26 చిరుతలు ఉన్నాయని అటవీ అధికారులు పేర్కొన్నారు. వాటిలో 16 బహిరంగ అడవిలో.. 10 ఎన్‌క్లోజర్లలో ఉన్నాయి. ఆడ చీతాలు జ్వాలా, ఆశా, గామిని, వీరా పిల్లలకు జన్మనిచ్చాయి. కునోలో చిరుత సఫారీని ప్రారంభించడానికి అనుమతి కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై అత్యున్నత న్యాయస్థానం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది

## 'హిందీ' తప్పనిసరి వేళ.. ఠాక్రేలు ఏకం కానున్నారా..?



ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకూ హిందీ, మరాఠీ మీడియం బడి పిల్లలందరికీ హిందీ విధిగా బోధించాలని మహారాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. దీనిని 'మహారాష్ట్ర నవ నిర్మాణ సేన' అధ్యక్షుడు రాజ్ ఠాక్రే ఇప్పటికే ఖండించగా.. తాజాగా ఉద్ధవ్ ఠాక్రే కూడా తీవ్రంగా వ్యతిరేకించారు. ఇదే సమయంలో దీనిపై సమైక్యంగా పోరాడేందుకు ఠాక్రేలు ఏకం కానున్నారనే చర్చ మొదలైంది. బాలీవుడ్ నటుడు, దర్శక నిరాత మహేశ్ మంజ్రేకర్ పాడ్‌కాస్ట్‌లో ఎంఎన్‌ఎస్ అధినేత రాజ్ ఠాక్రే మాట్లాడారు. ఈ సందర్భంగా ఉద్ధవ్‌తో ఉన్న విభేదాలపై స్పందిస్తూ.. మహారాష్ట్ర ప్రయోజనాలు, మరాఠీ భాషను రక్షించుకునేందుకు తమ మధ్య నెలకొన్న చిన్న వివాదాలను పక్కన పెట్టేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. శివసేన (యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే సిద్ధంగా ఉంటే ఆయనతో పనిచేసేందుకు తనకు ఎటువంటి అభ్యంతరం లేదని 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలోనూ చెప్పిన విషయం తెలిసిందే. "పెద్ద సమస్యలు ఎదురైనప్పుడు.. మనమధ్య ఉన్న వివాదాలు చిన్నవిగా కనిపిస్తాయి. మా మధ్య విభేదాలను మహారాష్ట్ర, మరాఠీలు అంతగా పట్టించుకోరు. కలిసి పనిచేయడం పెద్ద కష్టమేం కాదు. కానీ, ఆ సంకల్పం ఉందా? అన్నదే ప్రశ్న?" అని రాజ్‌ఠాక్రే పేర్కొన్నారు. ఇందులో వ్యక్తిగత ఇష్టాలు ఏమీ లేవని, విస్తృత ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవడం ముఖ్యమన్నారు.

**ఒక కండిషన్..!**

ఇదే అంశంపై ఉద్ధవ్ ఠాక్రే స్పందిస్తూ.. మరాఠా ప్రయోజనాల కోసం తమ మధ్య ఉన్న విభేదాలను పక్కనపెట్టేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. శివసేనలో ఒకప్పుడు బాల్ ఠాక్రేకు వారసుడి పేరొందిన రాజ్ ఠాక్రే.. ఉద్ధవ్ తీరుతో ఆ పార్టీ నుంచి 2005లో బయటకు వచ్చారు. అనంతరం మరుసటి ఏడాది ఎంఎన్‌ఎస్ పేరుతో సొంతంగా పార్టీ స్థాపించారు. అయితే, ఐదోతరగతి వరకు హిందీని తప్పనిసరిగా బోధించాలని మహారాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడంపై ఆయా వర్గాల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతోంది. దీనికి వ్యతిరేకంగా పోరాడేందుకు ఠాక్రేలు ఏకమవుతారనే వార్తలు వినిపిస్తున్నాయి.

# ఆధ్యాత్మిక యాత్రికులపై సైబర్ నేరగాళ్ల కన్ను.. కేంద్రం అలర్ట్!



దిల్లీ: దేశంలో వేగంగా వృద్ధి చెందుతున్న ఆధ్యాత్మిక పర్యటకంపై సైబర్ నేరగాళ్ల కన్నుపడింది. ఈ పర్యటనకు వెళ్లేవారే లక్ష్యంగా ఆన్‌లైన్ కేటుగాళ్లు ఉచ్చులు పన్నుతున్నారు. ఫేక్ వెబ్‌సైట్లు, ఫేస్‌బుక్ పోస్టులు, గూగుల్ వంటి సెర్చింజన్లలో నకిలీ పెయిడ్ అడ్వర్టైజ్‌మెంట్లతో బోల్తా కొట్టిస్తున్నారు. ఈ విషయాలు కేంద్రం దృష్టికి రావడంతో అప్రమత్తమైంది. ఛార్‌దామ్ యాత్రికులు, ఇతర పర్యటకులే లక్ష్యంగా ఈ మోసాలు జరుగుతున్నాయని పేర్కొంది. ఈమేరకు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ పరిధిలోని ఇండియన్ సైబర్ క్రైమ్ కో ఆర్డినేషన్ సెంటర్ పౌరులను అప్రమత్తం చేస్తూ ఓ ప్రకటన విడుదల చేసింది. పర్యటకానికి సంబంధించి సేవలందిస్తామన్న పేరుతో నకిలీ వెబ్‌సైట్లను సృష్టించడం, సోషల్‌మీడియా ప్రొఫైళ్లు, వాట్సప్ అకౌంట్ల నుంచి సందేశాలు పంపుతున్నట్లు కేంద్రం దృష్టికి వచ్చింది. ముఖ్యంగా కేదార్‌నాథ్ యాత్రికులకు హెలికాప్టర్ బుకింగ్‌లు, ఛార్‌దామ్ యాత్రికులకు అతిథిగృహాలు, హోటల్ బుకింగ్స్, ఆన్‌లైన్ క్యాబ్, ట్యాక్సీ బుకింగ్, హాలిడే ప్యాకేజీల పేరిట ఈ మోసాలు జరుగుతున్నాయని సైబర్ క్రైమ్ విభాగం పేర్కొంది. ఈ మోసపూరిత వెబ్‌సైట్లను నమ్మి చెల్లింపులు చేసినవారికి సేవలకు సంబంధించిన సందేశాలు రాకపోగా..వారిచ్చిన కాంటాక్ట్ నంబర్లను సంప్రదించినప్పుడు స్పందన ఉండడం లేదన్నారు. కాబట్టి ఆధ్యాత్మిక పర్యటకులు అప్రమత్తంగా ఉండాలని సైబర్ విభాగం సూచించింది. 'స్పాన్సర్డ్' పేరుతో ఉండే లింకులు, ఫేస్‌బుక్, వాట్సప్‌లో వచ్చే లింకులను క్లిక్ చేసే ముందు అవి అసలైనావా? నకిలీవా? ధ్రువీకరించుకోవాలని సూచించింది. వీలైనంతవరకు ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్లను లేదా నమ్మదగిన ప్రైవేటు ఏజెన్సీలను ఆశ్రయించాలని సూచించింది. ఇలాంటి ఘటనలు ఏవైనా పౌరుల దృష్టికి వస్తే cybercrime.gov.in పోర్టల్‌లో లేదా 1930కు కాల్ చేసి రిపోర్ట్ చేయాలని సూచించింది. ఇలాంటి మోసాలు జరగకుండా కేంద్రం కూడా తమవంతుగా గూగుల్, వాట్సప్, ఫేస్‌బుక్‌తో సమన్వయం చేసుకొని చర్యలు చేపడుతున్నట్లు తెలిపింది.

## మారథాన్‌లో మనుషులతో పాటు పరుగుపెట్టిన రోబోలు!




చైనా : కాలంతో పాటు మారుతున్న సాంకేతికత.. ప్రజల జీవితాలను ఎంతో సులభతరం చేస్తోంది. ఇప్పటికే వార్తలు చదివే రోబో... హోటళ్లల్లో సర్వ్ చేసే రోబో, ఇంటి పనులకో రోబోల గురించి మనం విన్నాం.. చూశాం. తాజాగా మారథాన్‌లో మనుషులతో పోటీపడే రోబోలు వచ్చేశాయి. చైనాలో జరిగిన హాఫ్- మారథాన్‌లో ఈ రోబోలను మనం చూడొచ్చు.

ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి రంగాల్లో చైనా తన ఆధిపత్యాన్ని సాధించాలని చూస్తోంది.

అందుకుతగ్గట్టుగానే అడుగులు వేస్తోంది.ఈక్రమంలో బీజింగ్‌లో యిజువాంగ్ హాఫ్- మారథాన్‌ను నిర్వహించారు. ఈ మారథాన్‌లో 21 కిలోమీటర్లు పరుగులు పెట్టేందుకు వేలాదిమంది రన్నర్లతో పాటు 21 రోబోలు కూడా పోటీపడ్డాయి.

ఈ పోటీకి కొన్ని వారాల ముందే వీటిని పరీక్షించి మరీ బరిలోకి దింపినట్లు ఆ దేశ మీడియా సంస్థలు వెల్లడిస్తున్నాయి. డ్రాగన్ దేశంలో గతంలో జరిగిన అనేక మారథాన్‌లలో రోబోలు కనిపించాయి. అయితే, మనుషులతో కలిసి పోటీపడటం మాత్రం ఇదే తొలిసారి.

# బంగ్లాలో హిందూనేత హత్య.. తీవ్రంగా స్పందించిన భారత్

బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై జరుగుతోన్న దాడులపై తాజాగా భారత ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. మైనారిటీల రక్షణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. బంగ్లాలో దినాజ్‌పుర్‌లో భబేశ్ చంద్ర మృతి ఘటన వేళ విదేశాంగశాఖ స్పందన వచ్చింది.

"బంగ్లాదేశ్‌లో హిందూ మైనార్టీ నేత భబేశ్ చంద్ర రాయ్ కిడ్నాప్, దారుణ హత్య గురించి మా దృష్టికి వచ్చింది. ఆ ఘటన ఎంతగానో కలచివేసింది. బంగ్లాలో తాత్కాలిక ప్రభుత్వపాలనలో హిందూ మైనారిటీలపై జరుగుతోన్న దాడుల్లో ఇది ఇంకో ఘటన. గతంలో ఈ తరహా దాడులకు పాల్పడినవారు ఎలాంటి శిక్ష లేకుండా స్వేచ్ఛగా తిరుగుతున్నారు. ఈ ఘటనను మేం తీవ్రంగా ఖండిస్తున్నాం. ఎలాంటి సాకులు, వివక్ష లేకుండా మైనారిటీలను రక్షించే బాధ్యత ఈ తాత్కాలిక ప్రభుత్వం నిర్వహించాలని మరోసారి గుర్తుచేస్తున్నాం" అని విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తన ప్రకటనలో స్పష్టం చేశారు.

ఉత్తర బంగ్లాదేశ్‌లోని దినాజ్‌పుర్‌కు చెందిన భబేశ్ చంద్రరాయ్‌కు గురువారం సాయంత్రం ఓ ఫోన్ కాల్ వచ్చింది. తాను ఇంట్లోనే ఉన్నానని భబేశ్ అవతలి వ్యక్తికి చెప్పారు. అరగంట తర్వాత నలుగురు వ్యక్తులు ఆయన ఇంటికి వచ్చి బలవంతంగా తీసుకెళ్లినట్లు కుటుంబసభ్యులు వెల్లడించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు గాలింపుచర్యలు చేపట్టిన పోలీసులకు నరబరి గ్రామంలో భబేశ్ తీవ్రగాయాలపాలై కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతూ కన్పించారు.



వెంటనే ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే ఆయన మృతి చెందారు. దుండగులు అతడిని తీవ్రంగా కొట్టినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

మాజీ ప్రధాని షేక్‌హసీనా దేశం విడిచివెళ్లిన తర్వాత బంగ్లాదేశ్‌లో మైనారిటీలు, హిందువులపై క్రమంగా దాడులు జరుగుతున్న సంగతి తెలిసిందే. దీనిపై భారత్ కూడా స్పందించింది. పొరుగుదేశంలో పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయని పేర్కొంది. వీటిని నివారించడానికి ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వం మైనారిటీలు, హిందువుల భద్రతకు తగిన చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నట్లు తెలిపింది.

## గగనతలంలో 'స్మైలీ ఫేస్'.. ఆవిష్కృతం కానున్న అద్భుతం..!



ఎన్నో అద్భుతాలకు నెలవైన ఖగోళంలో ఓ అందమైన దృశ్యం ఆవిష్కృతం కానుంది. సౌర కుటుంబంలోని రెండు గ్రహాలు, నెలవంక (చంద్రుడు) సమీపంలోకి రానుండటంతో గగనతలంలో 'స్మైలీ ఫేస్' ఏర్పడనుంది. ఏప్రిల్ 25న ఈ దృశ్యం కనిపించనుందని సైన్స్ వెబ్‌సైట్ లైవ్‌సైన్స్ వెల్లడించింది

ఏప్రిల్ 25న తెల్లవారుజాముకు ముందు శుక్రుడు, శని, నెలవంక అతి సమీపంలోకి రానున్నాయి. ఒక దగ్గరే కనిపించనున్న ఆ మూడు.. స్మైలీ ఫేస్ ఆకృతిని ప్రతిబింబించనున్నాయి. ఆకాశం నిర్మలంగా ఉంటే.. సూర్యోదయానికి ముందు అతికొద్ది సమయం మాత్రమే కనిపించనున్న ఈ దృశ్యాన్ని ప్రపంచంలో ఎక్కడినుంచైనా వీక్షించేందుకు అవకాశం ఉంది. తూర్పు దిశగా భూమి లేక సముద్రం.. ఒక రేఖ వద్ద ఆకాశంతో కలుస్తున్నట్టుగా ఉన్నదగ్గర దీనిని చూడవచ్చు. ఆ గీతకు ఎగువన శుక్రుడు, కిందివైపు శని.. ఇంకా కిందికి నెలవంక ఒక దగ్గరకు రానున్నాయి. ఈ రెండు గ్రహాలు నయనాలుగా, నెలవంక చిరునవ్వుతో ఉన్న పెదాలుగా కనిపించనుంది.

ఈ వివరాలను అమెరికా అంతరిక్ష సంస్థ నాసా సోలార్ సిస్టమ్ అంబాసిడర్ బ్రెండా కల్‌బర్ట్సన్ వెల్లడించారు. శుక్రుడు, శని ప్రకాశవంతంగా ఉండటంతో వాటిని మామూలుగా వీక్షించవచ్చు. అయితే స్మైల్ ఇమేజ్‌ను చూసేందుకు మాత్రం స్టార్‌గేజింగ్ బైనాక్యులర్, టెలిస్కోప్ అవసరం కానున్నాయి. ఆకాశంలో ఎలాంటి మేఘాలు లేకపోతే.. అదే సమయంలో ఈ మూడింటి



# భవిష్యత్ రాజకీయంపై పార్టీ క్యాడర్‌కు జగన్ దిశానిర్దేశం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పీలో గతేడాది సార్వత్రిక ఎన్నికల్లో చిత్తుగా ఓటమిపాలైన తర్వాత భవిష్యత్ రాజకీయంపై జగన్ పూర్తిస్థాయిలో మేథోమథనం చేయలేదు. అదే సమయంలో కూటమి సర్కార్ పాత కేసులతో వైసీపీ నేతల్ని తరుముతుతోంది. అటు కేంద్రంలో ఎన్డీయే సర్కార్ కు అండగా నిలవాలా లేక పోరాటం చేయాలా అన్న దానిపై క్లారిటీ లేదు. ఈ నేపథ్యంలో సొంత పార్టీ నేతలకు భవిష్యత్ రాజకీయంపై దిశానిర్దేశం చేసేందుకు జగన్ సిద్ధమవుతున్నారు. ఇందుకోసం రెండు కీలక భేటీలు నిర్వహించబోతున్నారు. ఈ నెల 22, 23 తేదీల్లో తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీకి సంబంధించిన కీలక నేతలతో జగన్ భేటీ కాబోతున్నారు. ఇందులో 22వ తేదీన వైసీపీ పొలిటికల్ ఎఫైర్స్ కమిటీతో జగన్ సమావేశం కాబోతున్నారు. ఇందులో తాజా రాజకీయ పరిణామాలతో పాటు భవిష్యత్ కార్యాచరణపై జగన్ చర్చించనున్నారు. అలాగే పార్టీ భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలపై నేతలకు దిశానిర్దేశం కూడా చేయబోతున్నారు. మరోవైపు ఈ నెల 23న జిల్లా సోషల్ మీడియా, వైసీపీ అధ్యక్షులతో వైఎస్ జగన్ సమావేశం అవుతారు. ఇందులో వైసీపీ సోషల్ మీడియా తిరిగి యాక్టివ్ కావడంపై దిశానిర్దేశం చేయబోతున్నారు. అసలే కూటమి సర్కార్ కేసులతో వైసీపీ సోషల్ మీడియా పూర్తిగా డల్ అయిపోయింది. దీంతో భవిష్యత్తులో ఎలాంటి వ్యూహంతో ముందుకెళ్లాలన్న దానిపై సోషల్ టీమ్స్ కు జగన్ దిశానిర్దేశం చేస్తారు. అలాగే జిల్లాల అధ్యక్షులు ఆయా జిల్లాల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రభుత్వ తప్పిదాలు, ఎన్నికల హామీల ఉల్లంఘనపై జనంలోకి వెళ్లి ఎలా వివరించాలో జగన్ సూచనలు చేయబోతున్నారు. వైసీపీని, ఎంపీ పదవినీ, రాజకీయాల్ని వీడిపోయిన విజయసాయిరెడ్డి ఇప్పుడు తన చుట్టూ కోటరీ ఉందంటూ పలుమార్లు చేసిన విమర్శలపై జగన్ ఈ భేటీల్లో క్లారిటీ ఇచ్చే అవకాశం ఉంది. అలాగే మద్యం కుంభకోణం పేరుతో కూటమి సర్కార్ తమను టార్గెట్ చేస్తున్న తీరుపైనా నేతలకు వివరిస్తారు. దీంతో పాటు కేంద్రంలో ఎన్డీయే సర్కార్ తో వ్యవహరించాల్సిన తీరుపైనా ఎంపీలకు కీలక సూచనలు చేస్తారని తెలుస్తోంది.

# జగన్ మున్సిపల్ నిధులు మళ్ళించారు

## • చెత్తపై పన్ను విధంచారే కాని పారిశుద్ధ్యం పట్టించుకోలేదు
## • మున్సిపల్ ఇంజినీర్లతో మంత్రి టెలీకాన్ఫరెన్స్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైసీపీ ప్రభుత్వం చెత్తపన్నుపై పెట్టిన శ్రద్ధ పారిశుద్ధ్యంపై పెట్టలేదని మంత్రి నారాయణ మండిపడ్డారు. మున్సిపాలిటీల నిధులను కూడా జగన్ ప్రభుత్వం దారి మళ్లించిందని ఆరోపించారు. పన్నులతో వచ్చే ఆదాయాన్ని.. మున్సిపాలిటీల అభివృ‌ద్ధికే కేటాయి స్తామని మంత్రి నారాయణ ప్రకటించారు. స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛదివస్ కార్యక్రమంపై మున్సిపల్ కమిషనర్లు, ఇంజనీర్లతో ఇవాళ(శనివారం) ఉదయం 6 గంటలకు మంత్రి నారాయణ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. టెలికాన్ఫరెన్స్‌కు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ అనిల్ కుమార్ రెడ్డి హాజరయ్యారు.ఏపీ సీఎం చంద్రబాబు విదేశీ పర్యటనలో ఉండటంతో మొత్తం ఈ కార్యక్రమం బాధ్యతలు మంత్రి నారాయణకు అప్పగించారు. నెల్లూ రులో లాంఛనంగా మంత్రి నారాయణ ప్రారంభించారు. ముందుగా అల్లీపురంలోని డంపింగ్ కేంద్రాన్ని మంత్రి నారాయణ పరిశీలించారు. ఏపీవ్యాప్తంగా ప్రతిష్ఠా త్మకంగా నిర్వహించాలని అధికారులకు నారాయణ ఆదే శాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లా డుతూ.... అన్ని మున్సిపాలిటీల్లో ఈ - వేస్ట్ సేకరణ భారీగా చేయాలని సూచించారు. స్థానిక ఎమ్మె ల్యేలు, అన్ని శాఖల అధికారులు, ప్రజల సహకారంతో ఈ కార్య క్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ - వేస్ట్ సేకరణ నిరంతరం జరిగేలా కలెక్షన్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మున్సిపాలిటీల్లో ఎలక్ట్రానిక్ వ్యర్థాలపై ర్యాలీ నిర్వాహణ ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించాలని చెప్పారు. ఈరోజు నిర్వహించే కార్యక్ర మానికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు తనకు పంపించాలని ఆదేశాలు జారీ చేశారు. స్వచ్ఛంధ్ర - స్వచ్ఛ దివస్ నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యంగా ఉండవద్దని మంత్రి నారాయణ ఆదేశించారు. నెల్లూరు నగరంలో మంత్రి నారాయణ ఆధ్వర్యంలో శనివారం నాడు స్వర్ణ ఆంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ తీశారు. వీఆర్సీ కూడలి నుంచి నర్తకి సెంటర్ వరకు ఈ ర్యాలీ సాగింది. ర్యాలీలో నగర ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ వేస్ట్‌పై పోరాటం చేయాలని నారాయణ పిలువుకు విశేష స్పందన వచ్చింది. నర్తకి సెంటర్‌లో ఈ వేస్ట్ సేకరణ వాహనాలను మంత్రి నారాయణ ప్రారంభించారు. విద్యార్థిని, విద్యార్థులు, ప్రజల చేత మంత్రి నారాయణ స్వర్ణ ఆంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడారు. మనస్సు స్వచ్ఛంగా ఉండి.. ఇళ్లు, పరిసరాలు స్వచ్ఛంగా ఉంటే అదే స్వచ్ఛత అని మంత్రి నారాయణ తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఆలోచనలకు అనుగుణంగా ఏపీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వచ్ఛ కార్యక్రమం చేపట్టారని మంత్రి నారాయణ గుర్తు చేశారు. ముఖ్య మంత్రి చంద్రబాబు విదేశాల్లో ఉండటంతో ఏపీ వ్యాప్తంగా మంత్రులు, ఎమ్మెల్యేలు స్వచ్ఛ కార్యక్రమంలో పాల్గొంటున్నారని అన్నారు. 2014 నుంచి 2019 వరకు స్వచ్ఛ కార్యక్రమం సరిగానే జరిగిందని తెలిపారు. 2019 నుంచి గత జగన్ ప్రభుత్వం స్వచ్ఛ కార్యక్రమాన్ని వదిలేసిందని అన్నారు. గత ఐదేళ్లు చెత్తపై చెత్త పన్ను వేసిన చెత్త ప్రభుత్వం నడిచిందని ఆరోపించారు. గత జగన్ ప్రభుత్వం 85 లక్షల టన్నుల చెత్త మనకు ఇచ్చి వెళ్లిందని అన్నారు. ముఖ్యమంత్రి ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా రాష్ట్రంలో ఉన్న చెత్త శుభ్రం చేయాలని ఆదేశించారని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# మరో గోవాలా బారువా తీరం

## • మే 2, 3 తేదీల నుంచి బీచ్ ఫెస్టివల్స్ • కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సర్దార్ గౌతు లచ్చన స్ఫూర్తితో బారువా బీచ్‌ను ప్రత్యేక చర్యలతో మరో గోవా త్రాలో టూరిజం స్పాట్‌గా తీర్చిదిద్దుతామ్ని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. శ్రీకాకుళం జిల్లా సోంపేట మండలంలోని సుందర బారువ సాగర తీరంలో మే 2, 3 తేదీల నుంచి బీచ్ ఫెస్టివల్స్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. బారువా తీరం ఒక అద్భుత వేడుకకు వేదిక కానుందని, ఇది రెండో గోవా రీతిలో తలపించేట్టుగా అన్ని రకాల హంగులతో అభివృ‌ద్ధి చేస్తామని అన్నారు. స్థానికుల సహకారంతో ప్లాస్టిక్ రహిత బీచ్‌గా తీర్చిదిద్ది, అన్ని రాష్ట్రాల ప్రజలకు గొప్ప పర్యాటక కేంద్రంగా బారువ సముద్రతీరాన్ని తీర్చిదిద్దటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు.

**ప్లాస్టిక్ ర్హితంగా చేస్తే మ్రింత అభివృ‌ద్ధి..**

స్థానిక ప్రజలు ప్లాస్టిక్ రహిత బీచ్‌గా తీర్చిదిద్దినప్పుడే ఈ ప్రాంతానికి సీఎం చంద్రబాబుని తీసుకువచ్చి అన్ని విధాలుగా అభివృ‌ద్ధికి ప్రత్యేక ప్రణాళికతో చర్యలు తీసుకుంటామ్ని కేంద్ర మంత్రి రామ్మోహ్న్ అన్నారు. ఉదయం ఒలివ్ రిడ్లీ తాబేలు ఉత్సవంలో పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో తాబేలు పిల్లలను సముద్రంలోకి విడిచిపెట్టి ప్రకృ‌తి ప్రేమికులకు, పర్యావరణ కార్యకర్తలకు ప్రత్యేక అనుభూతిని పరిచయం చేశారు. శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ వుండ్కర్ ఆలోచనతో రూపుదిద్దుకున్న ఈ కార్యక్రమాన్ని అటవీ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

**సాగర తీరంలో పండుగ సందడి**

ఫ్రమ్ షోర్ టూ సీ ఏ జర్నీ టూ సెలెబ్రేట్ అనే స్ఫూర్తిదాయక నినాదంతో బీచ్ లోపల ఆటలు పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అంతరించిపోతున్న ఒలివ్ రిడ్లీ తాబేళ్ల ప్రాముఖ్యతను ప్రజా ప్రతినిధులు అధికారులు వివరించారు. ఈ ఉత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాదని భావితరాలకు అందించే అడుగని జీవావరణాన్ని కాపాడవలసిన బాధ్యత అందరిపై ఉందని గుర్తు చేశారు.

ఈ సంద్ర్భంగా జ్రిగిన సంప్రదాయ పడవ పోటీల్లో లోకల్ మత్స్యకారులు నైపుణ్యాన్ని చాటుకున్నారు. బీచ్ వాలీబాల్ పోటీలు ఉత్సాహాన్ని నింపాయి.

తీర ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజా ప్రతినిధులు అధికారులు తీరంలో ప్లాస్టిక్ కవర్లు, చెత్తను సేకరించి ప్లాస్టిక్ రహిత సముద్రతీరంగా తీర్చిదిద్దాలని స్థానికులకు విజ్ఞప్తి చేశారు.

# సోలార్ పార్క్, గ్రీన్ కో ప్రాజెక్టును పరిశీలించిన కేంద్రమంత్రి

## • ఈ ప్రాజెక్టు 60 సంవత్సరాలలకు పైగా పనిచేసే సామర్థ్యం కలిగి ఉందన్నారు
## • కేవలం సోలార్ విద్యుత్‌పైనే ఆదారపడి ఉండికూడదు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఓర్వకల్లు మండలం గని సమీపంలో ఉన్న సోలార్ పార్క్, గ్రీన్ కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్, విండ్ పవర్ ప్రాజెక్ట్ లను పరిశీలించారు. అనంతరం కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి అప్పర్ ఇన్ టేక్ పాయింట్ రిజర్వాయర్ నుండి నీటిని పైపు ల ద్వారా టర్బైన్ ల వరకు సరఫరా చేసే విధానాన్ని పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్, కర్నూల్ పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు, పాణ్యం ఎమ్మెల్యే చరిత వెంకటరెడ్డి వెంకటరెడ్డి తో పాటు గ్రీన్ కో సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సంద్రభ్ంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాల వల్ల ప్రజలు పేదరికం నుండి బయటపడ్డారని ఇది కేంద్ర ప్రభుత్వ పని చేసే విధానమని తెలిపారు. ఈ ప్రాజెక్టు 60 సంవత్సరాలు పైగా పనిచేసే సామర్థ్యం కలదని ఈ ప్రాజెక్టు అతి త్వరలో పూర్తి సామర్థ్యంతో పనిచేస్తుందన్నారు. కేవలం సోలార్ విద్యుత్ పైనే ఆధారపడి ఉండకూడదని ప్రత్యామ్నాయంగా గాలి విద్యుత్తు, నీటి విద్యుత్తు ను వినియోగించుకొని అభివృ‌ద్ధి చెందాలన్నారు. ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్‌లో 4,000 మెగా వాట్స్, సౌర, 1,000 మెగావాట్స్ పవన మరియు 1,680 మెగా వాట్స్ పంప్ చేయబడిన జలవిద్యుత్ ఉత్పత్తి ఉన్నాయని తెలిపారు. గ్రీన్ కో కంపెనీ హైడ్రోజన్ పవర్ గ్రీన్ అమోనియా ప్రాజెక్టులపై పనిచేస్తున్నారని దేశంలోని 20 రాష్ట్రాలలో వీరు వీటిని ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు.ఈ విధంగా దేశాభివృ‌ద్ధికి కృ‌షి చేస్తున్న గ్రీన్ కో మేనేజింగ్ డైరెక్టర్ చలమల శెట్టి అనిల్ కుమార్ కు శుభాకాంక్షలు అభినందలు తెలియజేశారు. విలేకరుల సమావేశంలో నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, చిక్బల్లావూర్ ఎంపీ జి.సుధాకర్ రెడ్డి, గ్రీన్ కో మేనేజింగ్ డైరెక్టర్ చలమల శెట్టి అనిల్ కుమార్, కర్నూల్ ఆర్డీఓ సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. గ్రీన్ కో సంస్థ ఎండి చలమలశెట్టి అనిల్ కుమార్ మాట్లాడుతూ.. వేగంగా అభివృ‌ద్ధి చెందుతున్న ఈ ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత, ఈ ప్రాంతంలో ఆర్థిక వృ‌ద్ధిని పెంచుతుందని, అనుబంధ పరిశ్రమల అభివృ‌ద్ధిని ప్రోత్సహిస్తుందని అదే విధంగా ఉపాధి అవకాశాలను సృ‌ష్టిస్తుందని తెలిపారు. స్వచ్ఛమైన ఇంధన ఉత్పత్తి, నిల్వ డిమాండ్‌పై సరఫరా కోసం రూపొందించబడిన ఈ ప్రాజెక్ట్ భారతదేశ ఇంధన భద్రతను పెంచడంలో, పర్యావరణ అనుకూల వనరులకు పరివర్తనను వేగవంతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ కో సంస్థ ప్రతినిధులతో పాటు కర్నూలు బిజెపి జిల్లా ఇన్చార్జి అంకాల రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రామకృ‌ష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# దారి చూపే దార్శనికుడు సీఏం చంద్రబాబు

## • సీఎం చంద్రబాబు నాయుడుకు పుట్టినరోజు శుభాకాంక్షలు • నవ్యాంధ్ర రూప శిల్పి నేతృత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతుందన్న మంత్రి దుర్గేష్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సీఎం చంద్రబాబు నాయుడి 45 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం అత్యంత స్ఫూర్తిదాయకమని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. నేడు(ఏప్రిల్ 20) సీఎం చంద్రబాబు నాయుడు వుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. పదిహేనేళ్లు ముఖ్యమంత్రిగా, ప్రతిపక్షనేతగా పనిచేయడం రాష్ట్ర చరిత్రలో ఎప్పటికీ రికార్డే అని ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వునరుద్ధరణ ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించిన చంద్రబాబు నాయుడు సాధించిన విజయాల్ని తరచి చూస్తే వాటి వెనుక ఎన్నో త్యాగాలు, అవిశ్రాంత కృ‌షి, క్రమశిక్షణ కనిపిస్తాయి.అవి ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తాయన్నారు.అభివృ‌ద్ధిని, సంక్షేమాన్ని సమతూకం చేసుకుంటూ పరిపాలనను పరుగులు పెట్టించారు. పెట్టిస్తూనే ఉన్నారు అని పేర్కొన్నారు. సంక్షోభం నుంచి అవకాశాలు సృ‌ష్టించుకోవాలన్నది చంద్రబాబునాయుడు తరచూ చెప్పే మాట.. చెప్పడమే కాదు దాన్ని ఆయన ఆచరణలో చూపించిన గొప్ప వ్యక్తి అన్నారు. అపార పరిపాలనా అనుభవం, దార్శనికత ఉన్న చంద్రబాబు నాయుడు నేతృ‌త్వంలో నవ్యాంధ్ర అభివృ‌ద్ధి జరిగి తీరుతుందన్నారు. సుదీర్ఘ రాజకీయ జీవితంలో చంద్రబాబు నాయుడు అనేక ఆటుపోట్లు ఎదుర్కొన్నారు. కిందపడిన ప్రతిసారీ అంతే ఉత్సాహంతో పోరాటం ప్రారంభించి మళ్లీ గెలిచి చూపించారు.. అది ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయ మన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, నవ్యాంధ్రలకు ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రజలకు కొత్త తరహా పాలనను పరిచయం చేశారు. శ్రమదానం, ప్రజల వద్దకు పాలన, జన్మభూమి, పచ్చదనం-పరిశుభ్రత, గ్రామీణ మహిళల ఆర్థిక అభ్యున్నతికి డ్వాక్రాసంఘాల ఏర్పాటు, రైతుబజార్ల ఏర్పాటు, వాట్సాప్ గవర్నెన్స్ వంటి అనేక కార్యక్రమాలు చేపట్టారు. ఆయన స్థాపించిన స్వయం సహాయక సంఘాలు గ్రామీణ పేద మహిళల జీవితాల్లో విప్ల వాత్మక మార్పులు తెచ్చాయి. డ్వాక్రా సంఘాల విజయ గాథలు తెలుసుకోవడానికి దేశ, విదేశీ ప్రముఖులు రాష్ట్రాన్ని సందర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లో సాధించిన మహిళా ఆర్థిక స్వావలంబన గురించి బ్రిటన్ పార్లమెంటులో ప్రత్యేకంగా ప్రస్తావించారని గుర్తుచేశారు.

కీ. శే. ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెబితే వారిలోని ఆత్మ విశ్వాసాన్ని, ప్రతిభా పాటవాల్ని ప్రపంచ దేశాలకు పరిచయం చేసిన నాయకుడిగా చంద్రబాబు చరిత్రలో నిలిచిపోతారని తెలిపారు. గతంలో సీఎం చంద్రబాబు నాయుడు సినిమా టోగ్రఫీకి మంత్రిగా పని చేస్తే అదే శాఖకు తాను ప్రస్తుతం మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించడం సంతోషంగా ఉంద న్నారు. సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించి దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను అన్నారు.

మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలనలో దెబ్బతిన్న వ్యవస్థల్ని గాడిన పెట్టి, రాష్ట్రాన్ని వునర్నిర్మించాల్సిన బృ‌హత్తర బాధ్యత చేపట్టడం, తీవ్ర నిరాశా నిస్పృ‌హల్లో కూరుకుపోయిన యువతకు మళ్లీ భరోసా ఇచ్చి ఉపాధి కల్పనకు బాటలు వేయడం, ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడం, అమరావతి, పోలవరం ప్రాజెక్టులను వూర్తిచేయడం, పెట్టుబడిదారుల్లో మళ్లీ విశ్వాసాన్ని పాదుకొల్పి పరిశ్రమల్ని తేవడం వంటి కీలక బాధ్యతలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని ఈ సందర్భంగా మంత్రి కందల దుర్గేష్ పేర్కొన్నారు.

# పోలవరం ప్రాజెక్ట్ సందర్శించిన మహారాష్ట్ర జలవనరుల శాఖ అధికారులు

## • మహారాష్ట్ర జలవనరుల శాఖ అధికారులు పోలవరం సందర్శన • సాంకేతిక పరిజ్ఞానం, యంత్రాలు, మెటీరియల్ వివరాల సేకరణ
## • పంప్ హౌస్, ఫోర్‌బేలను పరిశీలన



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మహారాష్ట్ర జలవనరుల శాఖ అధికారులు శనివారం పోలవరం ప్రాజెక్ట్ , పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని సందర్శించారు. మహారాష్ట్ర జలవనరుల శాఖ కార్యదర్శి సంజయ్ బెల్సారే, గోదావరి నది నిర్వహణ ఔరంగాబాద్ విభాగం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంతోష్ తీర్మన్వర్,జలవనరులవిభాగం వుణె చీఫ్ ఇంజనీర్ హనుమంత్ గుణాలే,సీడీఓ నాసిక్ విభాగం చీఫ్ ఇంజనీర్ ఆశీష్ డియోగడే పోలవరం ప్రాజెక్టు, పట్టిసీమలను సందర్శించారు.పోలవరం ప్రాజెక్ట్ లో స్పిల్ వే, స్పిల్ వే గేట్లు, ఫిష్ లేడర్, ఎగువ, దిగువ కాఫర్ డామ్స్, డయాఫ్రం వాల్ నిర్మాణ ప్రాంతం, పోలవరం జల విద్యుత్తు కేంద్రం తదితరాలను వీరు ఆసాంతం పరిశీలించారు.డయాఫ్రమ్ వాల్ నిర్మాణానికి వినియోగిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం, దాని నిర్మాణానికి ఉపయోగించే యంత్రాలు, మెటీరియల్ వివరాలను వారు తెలుసుకున్నారు. పోలవరం ప్రాజెక్టులో ఫిష్ లేడర్ ప్రత్యేకతను ఏపీ జలవనరుల శాఖ అధికారులు ప్రత్యేకంగా వివరించారు. గోదావరి నదికి వరద సమయంలో వులస చేప వరదకు ఎదురీదుతూ వస్తుందని, ప్రత్యేకంగా ఆ చేపల కోసమే ఫిష్ లేడర్ నిర్మించామని, దేశంలో మరెక్కడా ఇలాంటి నిర్మాణం లేదని మన అధికారులు మహారాష్ట్ర అధికారులకు వివరించారు.పోలవరం ప్రాజెక్టు నుంచి మహారాష్ట్ర అధికారులు పట్టిసీమ ఎత్తిపోతల పథకం సందర్శించారు. అక్కడ పంప్ హౌస్, ఫోర్ బే లను పరిశీలించారు. గోదావరి నది కి వరద వచ్చే సమయం లో ఆ నీటిని పట్టిసీమ ద్వారా తరలించి కృ‌ష్ణా డెల్టా తో పాటు ఇతర ప్రాంతాలకు సాగునీరు అందిస్తామని, రికార్డు సమయంలో ఈ ఎత్తిపోతల పథకాన్ని నిర్మించామని అధికారులు తెలిపారు.పోలవరం ప్రాజెక్టు, పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని సందర్శించిన మహారాష్ట్ర అధికారులను ప్రాజెక్ట్ సిఈ కే నరసింహమూర్తి శాలువా కప్పి సత్కరించారు. మహారాష్ట్ర అధికారులకు పోలవరం ప్రాజెక్టు, పట్టిసీమ ఎత్తిపోతల పథకం గురించి సిఈ కే నరసింహమూర్తి, ఈఈ డి శ్రీనివాస్, ఏఈఈలు పద్మకుమార్, అనీల్ కుమార్, మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సతీష్ బాబు అంగర, డి జీ ఎం మురళి పమ్మి వివరించారు.

# జీవీఎంసీకి మంచి రోజులు



విశాఖ : జీవీఎంసీ మేయర్ పై అవిశ్వాసం నెగ్గిన సందర్భంగా కూటమి కార్పొరేటర్లకు అభినందనలు.జీవీఎంసీలో వైసీపీ అరాచకాలు భరించలేకనే కార్పొరేటర్లు మేయర్ పై తిరుగుబాటు జెండా ఎగరేసారు. అవిశ్వాసం నెగ్గి నగరాభివృ‌ద్ధి పాటుపడేందుకు కార్పొరేటర్లు పాటుపడ్డారు. గత వైసీపీ పాలనలో జీవీఎంసీలో జరిగిన అభివృ‌ద్ధి శూన్యం. విశాఖ మహా నగరాన్ని అన్ని విధాల అభివృ‌ద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృ‌షి చేస్తున్నారు. ఈ విజయంతో విశాఖ నగర వాసుల ఆకాంక్షలు నెరవేరాయి. జివిఎంసికి మంచి రోజులొచ్చాయి. కూటమి పాలనలో విశాఖను మరింత అభివృ‌ద్ధి చేస్తాం.

# సిట్ ముందు మిథున్ రెడ్డి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మద్యం కుంభకోణం కేసులో వైఎస్సార్‌సీపీ ఎంపీ మిథున్ రెడ్డిపై సిట్ దర్యాప్తు ముగిసింది. ఈరోజు విజయవాడ సిట్ కార్యాలయానికి వచ్చిన మిథున్ రెడ్డిని సిట్ అధికారులు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు దాదావు 8 గంటల పాటు విచారించారు. కోర్టు ఆదేశాల మేరకు అధికారులు న్యాయవాది సమక్షంలో మిథున్ రెడ్డిని వివిధ అంశాలపై విచారించారు. అనంత్రం మిథున్ రెడ్డి స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేసి ఆయన సంతకాలను తీసుకున్నారు సిట్ అధికారులు. ఈ కేసులో మిథున్ రెడ్డిని మరోసారి విచారణకు పిలిచే అవకాశం ఉందని తెలుస్తోంది.

# విజయసాయిరెడ్డి బట్టేబాజ్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్‌లో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న రాజ్ కసిరెడ్డి.. ఎట్టకేలకు స్పందించాడు. అయితే, ప్రత్యక్షంగా కాకుండా.. ఓ ఆడియో సందేశం పంపి సంచలనానికి తెరలేపాడు. ఇంతకీ రాజ్ తన ఆడియో మెసేజ్‌లో ఏం చెప్పాడు.. తనపై వస్తున్న ఆరోపణలపై ఎలాంటి క్లారిటీ ఇచ్చాడు.. అసలు అతను ఎక్కడ ఉన్నానన్నాడు.. పూర్తి వివరాలను ఇప్పుడు చూద్దాం. లిక్కర్ స్కామ్‌లో ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న రాజ్ కసిరెడ్డి శనివారం నాడు ఒక ఆడియో మెసేజ్ రిలీజ్ చేశాడు. తనపై వస్తున్న ఆరోపణలకు క్లారిటీ ఇచ్చాడు. అంతేకాదు.. తనపై ఆరోపణలు చేసిన వారిపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశాడు. ముఖ్యంగా మాజీ ఎంపీ విజయసాయి రెడ్డిని లక్ష్యంగా చేసుకుని సంచలన కామెంట్స్ చేశాడు. లిక్కర్ స్కామ్ వ్యవహారంలో తనకు సిట్ బ్యూ ఎందం ఇచ్చిన నోటీసులపై లీగల్‌గా పోరాడుతున్నానని రాజ్ కసిరెడ్డి తెలిపారు. తనకు రెండుసార్లు నోటీసులు ఇచ్చారని ఆడియో మెసేజ్‌లో పేర్కొన్నారు. దీనిపై తాను కోర్టుకు వెళ్లగా.. నిర్ణీత సమయం ఇచ్చి నోటీసులు ఇవ్వాలని ఆదేశించారని కసిరెడ్డి పేర్కొన్నారు.

**నాకు సంబంధం లేదు..**

మద్యం కుంభకోణంతో తనకు ఎలాంటి సంబంధం లేదని రాజ్ కసిరెడ్డి తేల్చి చెప్పారు. తనపై ఆరోపణలు చేసిన విజయసాయి రెడ్డిపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. విజయసాయిరెడ్డి బట్టేబాజ్ అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తన న్యాయ పోరాటం పూర్తయిన తరువాత.. విజయసాయి రెడ్డి చరిత్ర బయటపెడతానని రాజ్ కసిరెడ్డి ప్రకటించారు. మీడియా ప్రతినిధులందరినీ పిలిచి బట్టేబాజ్ విజయసాయిరెడ్డి చరిత్ర మొత్తం బయటపెడతానని చెప్పారు. ఒకవైపు వాదన విని కథనాలు రాయొద్దంటూ మీడియాను కోరారు రాజ్. తనపై అసత్య కథనాలు సరికాదని విజ్ఞప్తి చేశారు.

# టీటీడీ బోర్డులో అన్యమతస్తుల తొలగింపు

## పద్మావతీ మహిళా పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్‌పై తొలివేటు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు (టీటీడీ బోర్డు) పరిధిలో అన్యమతస్తులు పనిచేయకుండా తొలగిస్తామని గతంలో సీఎం చంద్రబాబు చేసిన ప్రకటన అమల్లోకి వచ్చింది. ఈ మేరకు టీటీటీ పరిధిలో ఉన్న సంస్థల్లో పనిచేస్తున్న అన్యమతస్తుల్ని తొలగించే ప్రక్రియను టీడీడీ ప్రారంభించింది. ఇందులో భాగంగా ఇవాళ ఓ విద్యాసంస్థలో ప్రిన్సిపాల్ స్థాయిలో పనిచేస్తున్న ఉద్యోగిని బదిలీ చేస్తూ టీటీడీ ఉత్తర్వులు ఇచ్చింది. తిరుమల వెంకన్నకు ఉన్న పవిత్రతను దృ‌ష్టిలో ఉంచుకుని టీడీడీ పరిధిలో అన్యమత ఉద్యోగులు లేకుండా చూస్తామని గతంలో సీఎం చంద్రబాబు ప్రకటించారు. దీంతో టీటీడీ ఆ మేరకు తమ పరిధిలో పనిచేస్తున్న అన్యమత ఉద్యోగుల్ని బదిలీలు చేసే ప్రక్రియ ప్రారంభించింది. ఇందులో భాగంగా ఇవాళ పద్మావతీ మహిళా పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ గా పనిచేస్తున్న జి.అసుంతను బదిలీ చేస్తూ నిర్ణయం తీసుకుంది. పద్మావతీ మహిళా పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ అసుంతను నరసింగాపురంలోని ఆయుర్వేద ఫార్మసీకి బదిలీచేస్తూ టీటీడీ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సీఈవో ఆదేశాలు జారీ చేశారు. క్రైస్తవ మత సంప్రదాయాలు పాటిస్తూ పూజ చేయకుండా, హారతి ఇవ్వకుండా, తీర్థ ప్రసాదాలు తీసుకోని అసుంతపై వచ్చిన ఆరోపణలు నిర్ధారణ కావడంతో ఆమెను డిప్యూటేషన్ పై నరసింగావురంలోని ఆయుర్వేద ఫార్మసీకి బదిలీ చేస్తున్నట్లు టీటీడీ ఈవో ఉత్తర్వులు ఇచ్చారు. ఆమెపై ల్యాబ్ పరికరాల మాయం సహా ఇతర ఆరోపణలు కూడా ఉన్నట్లు టీటీడీ తెలిపింది. టీటీడీలో అన్యమత ఉద్యోగుల్ని తొలగించాలని ఎప్పటి నుంచో భక్తులు డిమాండ్ చేస్తున్నారు. గతంలో వైఎస్ హయాంలో ఎక్కువ మంది అన్యమత ఉద్యోగుల్ని టీడీడీలో నియమించారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో వీరి తొలగింపుకు ఎప్పటి నుంచో డిమాండ్లు ఉన్నాయి. తాజాగా బీజేపీతో కలిసి అధకారంలోకి వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు ఈ మేరకు అన్యమత ఉద్యోగుల తొలగింపుకు ఆదేశాలు ఇచ్చారు. ఇప్పుడు టీటీడీ వాటిని అమల్లో పెట్టింది.

# పర్మిట్ రూమ్‌లకు అనుమతి?

## ఎక్సైజ్ శాఖ కసరత్తు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : లిక్కర్ అమ్మకాలు రికార్డు స్థాయిలో జరుగుతున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరు వాత కొత్త మద్యం పాలసీ తీసుకొచ్చింది. ప్రయివేటు వ్యక్తులకే మద్యం దుకాణాలు అప్పగించింది. ఇదే సమయంలో రూ 99 క్వార్టర్ మద్యం కు డిమాండ్ పెరిగింది. ఈ సమయంలోనే కొత్త బార్ల పాలసీ పైన ఎక్సైజ్ శాఖ కసరత్తు చేస్తోంది. కాగా, మద్యం దుకాణాల వద్దే మందుబాబులు లిక్కర్ తీసుకొని.. అక్కడే ఉండటం సమస్యగా మారుతోంది. దీంతో.. ఇప్పుడు ఎక్సైజ్ శాఖ ప్రభుత్వానికి కీలక ప్రతిపాదనలు సమర్పించింది. పర్మిట్ రూమ్స్ కు అనుమతి ఇవ్వాలని కోరింది. షాపుల వద్దే తాగుతూ మద్యం దుకాణాల వద్దే మందుబాబులు నిలబడి సేవిస్తున్నారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఈ తరహా మద్యం అమ్మకాల పైన ఫిర్యాదులు వస్తున్నాయి. గతంలో ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉప సంఘం మద్యం దుకాణాల వద్ద తాగేందుకు అనుమతి ఇవ్వద్దని సిఫార్సు చేసింది. అయితే, మందుబాబులు మాత్రం దుకాణాల వద్దే రోడ్ల మీద మద్యం తీసుకుంటున్నారు. దీంతో, ఇప్పుడు ఎక్సైజ్ శాఖ కీలక ప్రతిపాదనలు చేసింది. గతంలో మద్యం షాపులకు అనుబంధంగా నిలబడి మాత్రమే తాగేందుకు వీలుగా ఏర్పాటుచేసే పర్మిట్ రూమ్‌లకు అనుమతి ఇవ్వొద్దని మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం తీసుకుంది. కాగా, ఇప్పుడు దాని వల్ల తలెత్తే ఇబ్బందులను వివరించడం లో ఎక్సైజ్ అధికారులు విఫలమయ్యారు. పర్మిట్ రూమ్‌ల రద్దు నిర్ణయం వల్ల ప్రభుత్వం రూ.175 కోట్ల ఆదాయం కోల్పోయిన విషయాన్ని వివరిస్తున్నారు. పర్మిట్ రూమ్స్ కోసం మద్యం దుకాణాల వద్ద పర్మిట్ రూమ్ లేకపోయినా సరే మందుబాబులు సీసాలు కొనుక్కుని షాపుల దగ్గరే తాగుతున్నారు. దీంతో మళ్లీ పర్మిట్ రూమ్‌లు పెట్టాలని ఎక్సైజ్ శాఖ ఆలోచన చేస్తోంది. తాజాగా తిరుపతిలో జరిగిన ఎక్సైజ్ సమీక్ష సమావేశంలో ఈ అంశం చర్చకు వచ్చింది. పర్మిట్ రూమ్‌లకు అనుమతి ఇవ్వడమే మంచిదని, దానివల్ల బహిరంగ ప్రదేశాల్లో తాగుడు గోల పోతుందని ఎక్కువ మంది అధికారులు అభిప్రాయపడ్డారు. దీంతో దీనిపై ఓ కమిటీ వేయాలని ఎక్సైజ్ శాఖ భావిస్తోంది. దీని ద్వారా షాపు ముందు, రోడ్లపై తాగకుండా ఎక్సైజ్ శాఖ పర్మిట్ రూమ్‌లకు అనుమతిస్తుంది. షాపు లైసెన్సీ అక్కడే ఒక చిన్న రూమ్ ఏర్పాటుచేసి తాగేందుకు అవకాశం కల్పిస్తారు. అందుకోసం లైసెన్సీ ఏడాదికి రూ.5లక్షలు ఎక్సైజ్ శాఖకు చెల్లించాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారు.



# రాజకీయ దార్శనీకుడు చంద్రబాబు

## ఐదు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ జీవితం
## శ్రమ ఆతని ఆయుధం... అందుకే విజయం దాసోహం

**శ్రమని ఆయుధంగా మలుచుకుని, విజయాన్ని బానిసగా చేసుకుని ఐదు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ జీవితంలో చంద్రబాబు ధృవతారగా నిలిచారు. రాజకీయ నాయకుడు వచ్చే ఎన్నికల గురించి ఆలోచిస్తాడు. రాజనీతిజ్ఞుడు వచ్చేతరం గురించి ఆలోచిస్తాడు. ఆ కోవకు చెందిన వ్యక్తి చంద్రబాబునాయుడు. దేశ రాజకీయరంగంలో అరుదైన విలక్షణ లక్షణాలు కలిగిన వ్యక్తిగా చంద్రబాబును మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్ పేయి కొనియాడారు. అభ్యుదయ సమాజం కోసం ఆర్థిక, సామాజిక రంగాల్లో ప్రపంచ రూపురేఖల్ని మార్చగలిగిన కొద్దిమంది వ్యక్తుల్ని వరల్డ్ ఎకానమీ ఫోరం గుర్తించింది. వరల్డ్ డ్రీమ్ కేబినెట్ కు 14 మందిని ఎంపిక చేసింది. అందులో చంద్రబాబునాయుడుకు స్థానం లభించడం తెలుగువారికి దక్కిన అరుదైన గౌరవం. భారత రాజకీయ చరిత్రలో తనకంటూ ప్రత్యేక పేజీని లిఖించుకున్నారు. ఆయన జీవితంలో ప్రతి అడుగు నేటి యువతకు స్ఫూర్తిదాయకం. ఆయన 74 వసంతాలు పూర్తిచేసుకుని 75లోకి అడుగుపెడుతున్న సందర్భంగా ప్రత్యేక కథనం...**

భారతదేశ రాజకీయ రణరంగంలో అలుపెరుగని బాటసారి, రాజకీయ చతురుడు, అత్యధిక కాలం పాటు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రి, అసెంబ్లీ ప్రతిపక్ష నాయకుడిగా సేవలు అందించిన రైతు బిడ్డ ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ సిఎం నారా చంద్రబాబు నాయుడు. 20 ఏప్రిల్ 1950 రోజున ఏపీ రాష్ట్ర తిరుపతి సమీప చిన్న గ్రామం నారావారిపల్లిలో అమ్మనమ్మ-కార్జిన నాయుడు దంపతులకు జన్మించిన నారా చంద్ర బాబు నాయుడు శేషాపురంలో ప్రాథమిక పాఠశాల, చంద్రగిరిలో ఉన్నత పాఠశాల, 1972లో శ్రీ వెంకటేశ్వర ఆర్ట్స్ కళాశాల నుంచి బి ఏ, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ నుంచి ఎకనమిక్స్లో ఎం ఏ పట్టా పొందారు. పువ్వు పుట్టగానే పరిమళిస్తుందన్నట్లు 1970 దశకంలో కళాశాల విద్యార్థిగా నాయకత్వ లక్షణాలను పుణికిపుచ్చుకొని విద్యార్థి యూనియన్ లీడర్గా రుజువు చేసుకొని యూత్ కాంగ్రేస్ నాయకుడిగా రాజకీయరంగ ప్రవేశం చేశారు. చిన్ననాటి నుండి కృషి, పట్టుదల, అంకితభావం, కఠోరశ్రమ అలవరుచుకున్న నాయకుడు చంద్రబాబు. పల్లె నుంచి వచ్చినా ప్రపంచస్థాయి ఆలోచనా విధానం అలవరచుకున్నారు. పాలనలో ప్రజలే ముందు, ప్రజలే ముఖ్యం అని భావించారు. పాలనలో మానవీయత మరువద్దని చెప్పి ఆచరించారు. ఆయన ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాతే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో నూతన అధ్యాయం ఆరంభమైంది. స్వర్ణాంధ్ర స్వాప్నికుడు, నిర్విరామ శ్రామికుడిగా కీర్తి గడించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం విజన్ 2020 డాక్యుమెంటును రూపొందించారు. ఆర్థిక సంస్కరణలు అమలు చేసి సంపద సృష్టికి బీజం వేశారు.

**యువజన కాంగ్రేస్ నాయకుడు నారా:**

1975 ఎమర్జన్సీ కాలంలో సంజయ్ గాంధీతో దగ్గరి సంబంధాలను కలిగి కాందగ్రేస్ ముఖ్య నాయకుల దృష్టిని ఆకర్షించారు. 1978 - 83 మధ్య కాంగ్రేస్ తరఫున చంద్రగిరి నుంచి ఏపీ అసెంబ్లీకి ఎన్నికైనారు. తర్వాత స్వల్ప కాలం పాటు రాష్ట్ర చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి సంస్థకు డైరెక్టర్గా, తర్వాత తన 28వ ఏటనే రాష్ట్ర సినిమాటోగ్రఫీ, సాంకేతిక విద్య, పశు సంవర్ధకశాఖ, పాడి పరిశ్రమ, చిన్న తరహా నీటి పారుదలశాఖా మంత్రిగా పదవిని చేపట్టారు.

**తెలుగు దేశం పార్టీ నాయకుడిగా సేవలు:**

ఆంధ్ర రాష్టాన్ని ఏకపక్షంగా పాలిస్తున్న కాంగ్రేస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా 1982లో ఎన్టిఆర్ స్థాపించిన తెలుగు దేశం పార్టీ జోరులో 1983లో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రేస్ను ఓడించి ఎన్ టి ఆర్ తెలుగు దేశం ప్రభుత్వం ఏర్పడడం, ఆ ఎన్నికలో కాంగ్రేస్ అభ్యర్థిగా నారా ఓడిపోవడం జరిగింది. ఎన్ టి ఆర్ నాయకత్వంలో తెలుగు దేశం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కాంగ్రేస్ పార్టీని వదిలి తెలుగు దేశం పార్టీలో చేరిపోయారు చంద్రబాబు. టిడిపీలో చేరిన నాయుడు త్వరగానే పార్టీ విధివిధానాల రూపకల్పనలో చురుకైన భూమికను నిర్వహిస్తూ పార్టీ తెర వెనుక సూపర్ పవర్ స్థాయికి ఎదిగి పోతూ 1985లో పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించబడ్డారు. 1984లో తెలుగుదేశం ప్రధాన నాయకులు నాదెండ్ల భాస్కర్ రావుతో చేతులు కలిపిన కాంగ్రేస్ ఎన్ టి ఆర్కు వ్యతిరేకంగా దొడ్డిదారిలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం, ఈ సందర్భంలో నారా చంద్రబాబు నాయుడు తన రాజకీయ చతు-రతను ప్రదర్శించి 31 రోజుల్లో తిరిగి ఎన్ టి ఆర్ ప్రభుత్వాన్ని ఏర్పరచగలిగారు. 1989లో జరిగిన ఎన్నికల్లో బాబు ఎంఎల్ఏగా గెలిచినప్పటికీ మెజారిటీ సాధించని కారణంగా తెలుగు దేశం పార్టీ ప్రతిపక్షనాయకుడిగా నారా సేవలు అందించారు.

**అత్యధిక కాలం పాటు ముఖ్యమంత్రిగా విశిష్ట సేవలు:**

1995-99, 1999-2004, 2014-19, 2024 నుంచి నేటి వరకు ముఖ్య మంత్రిగా విశిష్ట సేవలు అందించిన చంద్రబాబు, హైదరాబాదును సైబరాబాదుగా, భారత ఐటి హబ్గా మార్చడానికి ఆద్యుడిగా తనదైన ప్రత్యేకతను చాటుకున్నారు. 1994లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపీ గెలవడంతో ఎన్ చి ఆర్ తిరిగి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. లక్ష్మి పార్వతిని ఎన్ టి ఆర్ వివాహమాడడం, పాలనలో ఆమె జోక్యం పెరగడంతో మామపై తిరుగుబాటు చేసి 1995లో మొదటి సారి సిఎంగా పదవి చేపట్టడంతో మొదలైన రాజకీయ చాతుర్యం దేశ రాజకీయాలలోనే సంచలనం కలిగించారు. 1995 - 2004 మధ్య 9 ఏండ్ల పాటు (1999 ఎన్నికల విజయం) ఉమ్మడి ఏపీకి సిఎంగా పని చేస్తూ హైదరాబాదులో ఐటీ రంగానికి పునాదులు వేయడం ప్రారంభించారు. నాటి అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్, యూకె ఒకప్రధానాంశం టోనీ బ్లేయిర్లను హైదరాబాదుకు రప్పించిన సమావేశం ఏర్పాటు చేసి సంచలనం సృష్టించడా ప్రపంచ దృష్టిని సహితం ఆకర్షించగలిగారు. నాటి ఆంధ్రప్రదేశ్ను భారత దేశ సరి "కొత్త సమాచార-సాంకేతిక కేంద్రం"గా మార్చగ˘లిగారు. "విజన్ 2020" పేరుతో తక్కువ ఖర్చుతో విద్య, వైద్యం, గ్రామీణ ఉపాధి, పారిశ్రామిక అభివృద్ధిని పరుగులెత్తించగలిగారు. సాగుబడి లాభసాటి కాదనే నినాదంతో 2004 ఎన్నికల్లో రైతుల ఆక్రోశంతో ఘోరంగా ఓటమి చవి చూడడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత 2014లో జరిగిన ఎన్నికల్లో ఇతర పార్టీలతో కలిసి గెలిసి తొలి ఏపీ సిఎంగా పదవిని చేపట్టారు. 2019 ఎన్నికల్లో జగన్ మోహన్ రెడ్డి నాయకత్వాన వై ఎస్ ఆర్ పార్టీ చేతుల్లో ఓటమి చవి చూసారు. ఇటీవల 2024లో జరిగిన ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా, జనసేన కూటమితో టిడిపీ గెలిచి మరో మారు ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణం చేసి రాష్ట్రంలో అభివృద్ధిని పరుగులెత్తించే ప్రయత్నాలు చేస్తున్నారు. వయస్సుకు సంబంధించిన సమస్యలను అధిగమిస్తూ నేటి ఆంధ్రప్రదేశ్ రాష్టాన్ని అగ్ర స్థానంలో నిలుపడానికి భాజపాతో కలిసి పావులు కదుపుతూనే, అమరావతి కేంద్రంగా రాష్ట్ర సుస్థిరాభివృద్ధిని పరుగులు పెట్టించే విశ్వ ప్రయత్నాలను చేస్తున్నారు. నారా సి. నాయుడు తన లక్ష్యాలను అధిగమించడానికి అన్ని రకాలుగా సఫలం కావాలని కోరుకోవడం దేశ ప్రజలుగా మనందరి బాధ్యత.

### కర్మయోగిలా కార్యాచరణ

ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మ గౌరవ చిహ్నం అయితే, చంద్రబాబు తెలుగువారి ఆత్మ విశ్వాస ప్రతీకగా నిలిచారు. రాష్ట్ర విభజన అనంతరం కారు చీకట్లలోనూ కర్తవ్యపాలన చేసి శిథిలమైన నవ్యాంధ్రను ఐదేళ్లలో శిఖరాగ్రానికి చేర్చారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో తానే మొదటి కూలీనంటూ పరిపాలన ప్రారంభించారు. ఒక్కరోజు కూడా విశ్రమించకుండా దార్శనికతతో భవ్యభవితకు బలమైన పునాది వేశారు. కష్టాల సుడిగుండంలో ఉన్న రాష్ట్రాన్ని ఒడ్డుకుచేర్చడానికి ఒక కర్మయోగిలా కార్యాచరణకు శ్రీకారం చుట్టారు. కూర్చోవడానికి కుర్చీ లేదు, సమావేశాలకు వేదికలు లేవు. బస్సులో పడుకొని పరిపాలన సాగించి రాష్ట్రాన్ని అభివృద్ధి బాట పట్టించారు.





**సంక్షేమ పథకాలు అమలులో దేశానికి ఆదర్శం**

ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతున్నా సంక్షేమ పథకాలు అమలులో దేశంలోనే ఏపీని ఆదర్శంగా నిలిపారు. పెట్టుబడులు పెట్టడానికి దేశంలోనే వ్యాపార అనుకూల రాష్ట్రాల్లో మొదటిస్థానంలో నిలిపారు. ఆయన ఒక్క పిలుపునకు స్పందించి రైతులు రాజధాని నిర్మాణానికి 33 వేల ఎకరాల భూములు ఇవ్వడం గర్వకారణం. ఇది ప్రపంచ చరిత్రలో ఎక్కడా జరగలేదు. ప్రజాహితానికి సంబంధించి రేపటి ఆలోచన ఏదైనా నిన్ననే స్వప్నించి నేడే అంది పుచ్చుకొనే నాయకుడు, దార్శనికుడు. ఆయన హయాం లో సాధించిన గ్రోత్ ని, చూపిం చిన ఫలితాలు ఏ కొలతతో కొలవగలం? భారతీయులు మనసు పెట్టి 18 గంటలు కష్ట పడతారని తెలుసు.. కానీ ఒక ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి అం త˘కంటే ఎక్కువ శ్రమ పడతారని ఊహించలేదంటూ ఎయిర్ బస్ ఛైర్మన్ ఇచ్చిన కాంప్లిమెంట్ ఒక్కటి చాలు.

**జాతీయ రాజకీయాల్లో**

జాతీయ రాజకీయాల్లో చంద్రబాబు బలమైన ముద్ర వేశారు. 1996%- %1998 మధ్య యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వంలోనూ, ఆ తర్వాత వాజపేయి ప్రభుత్వంలోనూ ఆయన ప్రధాన భూమిక పోషించారు. దేశ రాజకీయాల్లో క్రియాశీలంగా ఉన్న అతి కొద్దిమంది సీనియర్ నాయకుల్లో చంద్రబాబు ఒకరు. అనేక మంది ఆర్థిక వేత్తలు, సాంకేతిక నిపుణులు, జర్నలిస్టులు, యూకే, అమెరికా యూనివర్సిటీల్లో పలువురు పరిశోధకులు తాము రాసిన పుస్తకాల్లో చంద్రబాబును గొప్పగా ప్రశంసిం చారు. అమెరికా అధ్యక్షుడు క్లింటన్ కూడా మై లైఫ్ చంద్రబాబు తనను హైటెక్ సిటీకి ఆహ్వానించి అబ్బురపరిచిన విషయాన్ని రికార్డు చేశారు. బిల్గేట్స్ వంటి వారు చంద్రబాబు తన మిత్రుడని చెప్పడం విశేషం. రాజకీయాల్లో తన భవిష్యత్తు తనకు తాను నిర్మించుకు న్నారు. ఆయన ఎమ్మెల్యే అయ్యేనాటికి మోదీ ఆర్ఎస్ఎస్లో విభాగ్ ప్రచారక్ మాత్రమే. అనేకమంది నేతలతో పోలిస్తే అత్యంత ప్రజాస్వామికవాదిగా చంద్రబాబు పేరు తెచ్చుకున్నారు. తన వయసును, ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా నిత్యం ప్రజల కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం రాజీలేని పోరాటం చేస్తున్నారు.

**పది నెలల పాలనలో రూ.6లక్షల కోట్ల పెట్టుబడులు**

విద్వేష పాలకులు విధ్వంసం చేసిన రాష్ట్ర రూపురేఖలు వేగంగా మార్చాలన్న ఆతృత చంద్రబాబుది. ఆదాయం పెంచుకోవడానికి మౌలికవసతుల కల్పన, మానవ వనరుల అభివృద్ధికి గల అవకాశాలను తెలుసుకుంటున్నారు. కూటమి ప్రభుత్వ పది నెలల పాలనలోనే 60 కి పైగా కంపెనీలు రూ.6లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చాయి. ఈ పరిశ్రమల ద్వారా 5 లక్షల మందికి ఉద్యోగాలు రానున్నాయి. పరోక్షంగా లక్షలాది మందికి జీవనోపాధి లభిస్తుంది. వృద్ధాప్య పెన్షన్ ను రూ.4వేలకు పెంచారు. దీపం పథకం, అన్నా క్యాంటీన్ లను తిరిగి ప్రారంభించారు. డీఎస్సీ ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తున్నారు. పెద్దఎత్తున సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. దేశంలో అతివేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా నిలిపారు. పది నెలల్లోనే రాష్ట్రం 8.21 శాతం వృద్ధి సాధించడం గర్వించదగ్గ విషయం. ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతున్నా వృద్ధిరేటులో దేశంలో రెండవ స్థానంలో నిలిచింది. పి-4 విధానం ద్వారా రాష్ట్రంలోని పేదరికాన్ని సమూలంగా నిర్మూలించాలని లక్ష్యంగా పెట్టకున్నారు. సమాజంలో సంపన్నులుగా ఉన్న పది శాతం మంది చేయూత ద్వారా అట్టడుగున ఉన్న ఇరవై శాతం మందిని ఆర్థికంగా పైకి తీసుకురావడమే పీ-4 విధానం. సంపన్నులు పేదలను అక్కున చేర్చుకునే మార్గదర్శకులుగా నిలవాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఆయన చేసిన విజ్ఞప్తులకు బాగానే స్పందన లభిస్తోంది. జాతికోసం, ప్రగతి కోసం 47 ఏళ్లుగా నిరంతరం శ్రమిస్తున్న ఆ మహానాయకుడు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ తెలుగు ప్రజల తరపున, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కోట్లాది అభిమానుల తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం

**-మన్నవ సుబ్బారావు,**
**- డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

### నాయుడును వరించిన పురస్కారాలు
**చుట్టు ముట్టిన వివాదాలు**

28వ ఏటనే శాసనసభ సభ్యుడిగా, మంత్రిగా పని చేసిన చంద్రుడు ఉమ్మడి ఏపీకి అత్యధిక కాలం సిఎంగా సేవలు అందించారు. విభజన తర్వాత ఏపీ తొలి సిఎంగా ఎన్నికై తనదైన పాలనను కొనసాగించగలిగారు. ఏపీ అసెంబ్లీ ప్రతి పక్షనాయకుడిగా పని చేసిన నాయుడు "సౌత్ ఏసియన్ ఆఫ్ ది ఇయర్", "ఐటి ఇండియన్ ఆఫ్ ది మిలినియం", "బిజినెస్ పర్సన్ ఆఫ్ ది ఇయర్", "సిఈఓ ఆఫ్ ఆంధ్రప్రదేశ్", "ఆదర్శ సిఎం", "ట్రాన్స్ఫర్మాటివ్ సిఎం" లాంటి పలు పురస్కారాలు/గుర్తింపులు పొందిన నారా చంద్రబాబు నాయుడు పలు సందర్భాల్లో గాఢమైన విమర్శలు, వివాదాలను కూడా ఎదుర్కొన్నారు. ఓటుకు నోటు కేసు, టిటిడీ బోర్డు అవకతవకలు, స్కిల్ డెవలప్మెంట్ స్కామ్ లాంటి వివాదాలను ఎదుర్కొంటూనే, రెండు వారాల పాటు రిమాండ్ విధింపును సహితం అనుభవించారు. బాబుకు ఏకైక సంతానంగా నారా లోకేశ్ ప్రస్తుతం ఏపీ మంత్రిగా కొనసాగుతున్నారు.



### అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్

విజన్ తో అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ గా మారారు. విద్య, వైద్య రంగాల వికాసానికి బాటలు వేశారు. 19 ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి విద్యా సంస్థలు స్థాపించి విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చారు. కోటి 11 లక్షల మంది సభ్యులతో డ్వాక్రాను దేశంలో మొదటి స్థానంలో నిలిపారు. జీనోమ్ వ్యాలీకి ముందుచూపుతో పునాది వేయడం ద్వారా కరోనా మహమ్మారికి వ్యాక్సిన్ కనుగొనడానికి మార్గం సుగమమైంది. ఒకప్పుడు ఇంద్రుడు పాలించిన అమరావతి నగరాన్ని హైదరాబాద్ ను మించేటట్టు అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తున్నారు. రాజధాని, పోలవరం నిర్మాణం, ఏపీని తిరిగి నిలబెట్టడానికి తనే ఒక సైన్యంలా యుద్ధం చేస్తున్న సాధకుడు ఆయన. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ఆయన ధ్యాస, శ్వాస. ఆయనొక పెర్ఫార్మర్, ఒక రిఫార్మర్. విశ్రాంతి అవసరంలేని, సమయం తెలియని నాయకుడు. ఆయన రాష్ట్రాభివృద్ధికి చేపట్టిన వినూత్న కార్యక్రమాలు యావత్ ప్రపంచ ఆర్థిక నిపుణులను ఆకర్షించాయి. హైదారాబాద్ లో ఐటీ రంగాన్ని అభివృద్ధి చేశారు. ఐటీ ద్వారా పరిపాలనలో సంస్కరణల వేగాన్ని పెంచారు. హైదరాబాద్ ను ప్రపంచపటంలో నిలిపారు. ఎలక్ట్రానిక్ పరిపాలన, సుపరిపాలనతో హైటెక్ ముఖ్యమంత్రిగా చంద్రబాబుకు ముద్రపడింది. 1998లో హైటెక్ సిటీని నిర్మించి హైదరాబాద్ ను సాఫ్ట్ వేర్ రంగానికి తలమానికంగా నిలిపారు. ఐటీ ఇండియన్ ఆఫ్ ది మిలినీయంగా అభివృద్ధి చెందడంతో చంద్రబాబు ఖ్యాతి అర్థమైంది.

# పోరాడి ఓడిన రాజస్థాన్..

## రెండు పరుగుల తేడాతో లఖ్‌నవూ విజయం







జైపుర్: ఐపీఎల్ 18 సీజన్‌లో భాగంగా రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ 2 పరుగుల తేడాతో విజయం సాధించింది. 181 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ ఆరంభించిన రాజస్థాన్ 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 178 పరుగులు చేసింది. యశస్వి జైస్వాల్ (74), రియాన్ పరాగ్ (39), వైభవ్ సూర్యవంశీ (34) పరుగులు చేశారు. ఆఖరి ఓవర్‌లో రాజస్థాన్ విజయానికి 9 పరుగులు అవసరం కాగా.. అవేశ్ ఖాన్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. 6 పరుగులే ఇచ్చి హెట్‌మయర్ (12)ను ఔట్ చేశాడు. లఖ్‌నవూ బౌలర్లలో అవేశ్ ఖాన్ 3, శార్దూల్ ఠాకూర్, మార్‌క్రమ్ చెరో వికెట్ తీశారు.

తొలుత బ్యాటింగ్ చేసిన లఖ్‌నవూ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 180 పరుగులు చేసింది. ఓపెనర్ ఐడెన్ మార్‌క్రమ్ (66బీ 45 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సలు), మిడిల్ ఆర్డర్ బ్యాటర్ ఆయుష్ బదోని (50బీ 34 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ శతకాలు బాదారు. ఇన్నింగ్స్ చివరి ఓవర్‌లో అబ్దుల్ సమద్ (30లిబీ 10 బంతుల్లో) నాలుగు సిక్సలు బాదడంతో స్కోరు 180కి చేరింది. మిచెల్ మార్ష్ (4), నికోలస్ పూరన్ (11), రిషభ్ పంత్ (3) విఫలమయ్యారు. ఈ క్రమంలో మార్‌క్రమ్, బదోని జోడీ నాలుగో వికెట్‌కు 76 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. మార్‌క్రమ్ 31 బంతుల్లో అర్ధ శతకం పూర్తి చేసుకున్నాడు. 33 బంతుల్లో హాఫ్ సెంచరీ అందుకున్న బదోని.. తర్వాత బంతికే ఔటయ్యాడు. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లలో వానిందు హసరంగ 2, జోఫ్రా ఆర్చర్, సందీప్ శర్మ, తుషార్ దేశ్‌పాండే ఒక్కో వికెట్ పడగొట్టారు.







# బాదేసిన బట్లర్..

## గుజరాత్ టైటాన్స్ కు ఐదో విజయం - ఢిల్లీ క్యాపిటల్స్ పై7 వికెట్ల తేడాతో విజయం



అహ్మదాబాద్: ఐపీఎల్ 2025లో గుజరాత్ టైటాన్స్ ఐదో విజయం అందుకుంది. సొంతగడ్డపై దిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్లో గుజరాత్ 7 వికెట్ల తేడాతో గెలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన డీసీ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 203 పరుగులు చేసింది. ఈ భారీ లక్ష్యాన్ని గుజరాత్ 19.2 ఓవర్లలో ఛేదించింది. వన్డౌన్ బ్యాటర్ జోస్ బట్లర్ (97లిబీ 54 బంతుల్లో 48 బంతుల్లో 11 ఫోర్లు, 4 సిక్సు) త్రుటిలో సెంచరీ మిస్ చేసుకున్నాడు. ఓపెనర్ సాయి సుదర్శన్ (36బీ 21 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) దూకుడుగా ఆడాడు. షెర్ఫాన్ రూథర్ఫోర్డ్ (43బీ 33 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్సు) రాణించాడు. ఏడు మ్యాచ్లో దిల్లీకిది ఇది రెండో ఓటమి.

ఢిల్లీ బ్యాటర్లలో అక్షర్ 39, అశుతోష్ శర్మ 37, కరుణ్ నాయర్, ట్రిస్టన్ స్టబ్స్ తలో 31, కేఎల్ రాహుల్ 28, అభిషేక్ పోరెల్ 18, విప్రాజ్ నిగమ్ 0, డొనోవన్ ఫెరియెరా 1, స్టార్క్ 2 (నాటౌట్), కుల్దీప్ 4 (నాటౌట్) పరుగులు చేశారు. గుజరాత్ బౌలర్లలో ప్రసిద్ద్ కృష్ణ 4 వికెట్లు తీయగా.. సిరాజ్, అర్షద్ ఖాన్, ఇషాంత్ శర్మ, సాయికిషోర్ తలో వికెట్ పడగొట్టారు.

అనంతరం భారీ లక్ష్య ఛేదనకు దిగిన గుజరాత్ ఆదిలోనే శుభ్మన్ గిల్ (7) వికెట్ కోల్పోయినప్పటికీ.. జోస్ బట్లర్ వీరోచిత ఇన్నింగ్స్ (97 నాటౌట్) కారణంగా 19.2 ఓవర్లలో (3 వికెట్ల నష్టానికి) లక్ష్యాన్ని చేరుకుంది.

గుజరాత్ బ్యాటర్లలో సాయి సుదర్శన్ 36, రూథర్ఫోర్డ్ 43, తెవాతియా 11 పరుగులు (నాటౌట్) చేశారు. ఆఖర్లో బట్లర్కు సెంచరీ చేసే అవకాశం ఉన్నా తెవాతియా చివరి ఓవర్లో వరుసగా సిక్సర్, బౌండరీ కొట్టి గుజరాత్ను విజయతీరాలకు చేర్చాడు. ఢిల్లీ బౌలర్లలో ముకేశ్ కుమార్, కుల్దీప్ యాదవ్ తలో వికెట్ పడగొట్టారు. ఈ గెలుపుతో గుజరాత్ ఢిల్లీని వెనక్కు నెట్టి పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి ఎగబాకింది. ప్రస్తుతం గుజరాత్, ఢిల్లీ, పంజాబ్ తలో 10 పాయింట్లతో తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి.

**హాఫ్ సెంచరీ పూర్తి చేసిన బట్లర్**

12.5వ ఓవర్– మోహిత్ శర్మ బౌలింగ్లో బౌండరీ బాది బట్లర్ హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. బట్లర్ ఇన్నింగ్స్లో 3 ఫోర్లు, 3 సిక్సర్లు ఉన్నాయి. బట్లర్కు జతగా రూథర్ఫోర్డ్ క్రీజ్లో ఉన్నాడు. ఇదే ఓవర్లో రూథర్ఫోర్డ్ తొలి రెండు బంతులకు రెండు సిక్సర్లు బాదాడు. 13 ఓవర్ల తర్వాత గుజరాత్ స్కోర్ 129/2గా ఉంది. బట్లర్ 52, రూథర్ఫోర్డ్ 31 పరుగులతో క్రీజ్లో ఉన్నారు.

suryachitramagazine@gmail.com



# అక్కినేని హీరో డిమాండ్



టాలీవుడ్ క్రేజీ హీరోల సినిమాల బడ్జెట్ ఇప్పుడు ఇండియా వైడ్‌గా హాట్ టాపిక్‌గా నిలుస్తున్న విషయం తెలిసిందే. బాహుబలి, ట్రిపుల్‌ఆర్ వంటి భారీ బడ్జెట్ పాన్ ఇండియా సినిమాల తరువాత ప్రతి హీరో అభిమాని కన్ను బడ్జెట్‌పైనే ఉంటోంది. అంతే కాకుండా పెరిగిన తెలుగు మూవీ మార్కెట్‌ని దృష్టిలో పెట్టుకుని చాలా మంది హీరోలు మ్యాగ్జిమమ్ పాన్ ఇండియా మార్కెట్‌నే టార్గెట్‌గా పెట్టుకుని ప్రాజెక్ట్‌లని డిజైన్ చేసుకుంటున్నారు. ఇప్పటికే టైర్ టూ హీరోల్లో నాని, విజయ్ దేవరకొండ వంటి హీరోల వరకు చాలా మంది హీరోలు వంద కోట్లని టార్గెట్‌గా పెట్టుకుని సినిమాలు చేస్తున్నారు. ఇప్పుడు ఇదే జాబితా లోకి కొత్తగా అక్కినేని వారి హీరో అక్కినేని నాగచైతన్య చేరిపోయాడు. వరుస ఫ్లాపుల తరువాత చైతూ చేసిన మూవీ తండేల్ ఇటీవల విడుదలై బాక్సాఫీస్ వద్ద 100 కోట్ల మార్కుని దాటడం తెలిసిందే. ఈ సినిమాతో వంద కోట్ల మార్కుని దాటిన హీరోల జాబితాలో చేరిన నాగచైతన్య తన తదుపరి సినిమాను కూడా ఇదే రేంజ్‌లో ప్లాన్ చేసుకుంటున్నాడట. తండేల్ మూవీ తరువాత చైతూ ఓ భారీ సినిమాకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. విరూపాక్షతో భారీ విజయాన్ని దక్కించుకున్న సుకుమార్ శిష్యుడు కార్తీక్ దండు ఈ భారీ మూవీకి దర్శకత్వం వహిస్తున్నాడు. క్రేజీ డైరెక్టర్, పుష్పతో వరల్డ్ వైడ్‌గా సంచలనం సృష్టించిన సుకుమార్ సమర్పణలో ఈ మూవీని బి.వి.ఎస్.ఎన్. ప్రసాద్ నిర్మిస్తున్నారు. మిస్టిక్ హారర్ థ్రిల్లర్‌గా తెరపైకి రానున్న ఈ మూవీ కోసం ఏకంగా వంద కోట్లు ఖర్చు చేయాలనే ఆలోచనలో సుక్కు, బి.వి.ఎస్.ఎన్ ఉన్నారని ఇన్ సైడ్ టాక్. అదే నిజమైతే నాగచైతన్యతో పాటు అక్కినేని హీరోల కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరపైకి రానున్న సినిమా ఇదే కానుంది. మీనాక్షీ చౌదరి తొలిసారి చైతూకు జోడీగా నటిస్తున్న ఈమూవీ షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్ సరిసరాల్లో జరుగతోంది.

# 'జింఖానా' అన్‌లిమిటెడ్ ఎంటర్‌టైన్‌మెంట్

మలయాళ బ్లాక్‌బస్టర్ ప్రేమలుతో అలరించిన నస్లెన్ 'జింఖానా'తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ఇది ఇప్పటికే మలయాళంలో బాక్సాఫీస్ వద్ద బిగ్ హిట్ అయ్యింది. ఇప్పుడు ఈ స్పోర్ట్స్-ప్యాక్డ్, యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ ఏప్రిల్ 25న తెలుగు థియేటర్లలోకి రానుంది. స్టార్ డైరెక్టర్ అనిల్ రావిపూడి ఈ సినిమా ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ట్రైలర్ మొత్తం వైబ్ - ఫన్, ఫైట్‌లతో అడిరి పోయింది. కొంతమంది యువకులు బాక్సింగ్ క్లాస్ కోసం సైన్ అప్ చేస్తారు, ఇదంతా సరదా , ఆటలు అని భావిస్తారు. వారు తమ నో నాన్సెన్స్ కోచ్‌ను కలిసినప్పుడు సీరియస్ బిజినెస్‌గా మారుతుంది. శిక్షణ ప్రారంభమైన కొద్దీ జీవిత పాఠాలు తెరపైకి వస్తాయి. బాక్సింగ్ అంటే పంచ్‌లు విసరడం మాత్రమే కాదని - ఇది క్రమశిక్షణ, విల్ పవర్ అని తెలుసుకుంటారు. వారిలో నిజంగా ఫైర్ పడుతుంది? తర్వాత ఏం జరిగిందనేది తెలియా లంటే సినిమా చూడా ల్సిందే. దర్శకుడు ఖలీద్ రెహమాన్ హ్యూమర్, సోల్, ఎక్సయిట్మెంట్, హై ఎనర్జీతో కూడిన పోరాట సన్నివేశాలను బ్లెండ్ చేసి, దీనిని అన్‌లిమిటెడ్ ఎంటర్‌టైన్ మెంట్‌గా రూపొందించారు. నస్లెన్ తన చార్మ్‌తో గ్యాంగ్‌ని నడిపిస్తాడు మొత్తం తారాగణం అమాయకత్వం, రియ లిజంని తెరపైకి తెస్తుంది. ఖలీద్ రెహమాన్, జోబిన్ జార్జ్, సమీర్ కారత్, సుబీష్ కన్నంచెరి ఈ చిత్రాన్ని నిర్మించారు.



# సీట్ ఎడ్జ్ థ్రిల్లర్ 'బ్లైండ్ స్పాట్'

వరుస ప్రాజెక్ట్‌తో బిజీగా వున్న వెరీ ట్యాలెంటెడ్ నవీన్ చంద్ర 'బ్లైండ్ స్పాట్' అనే మరో ఎక్సయిటింగ్ మూవీతో వస్తున్నారు. రాకేష్ వర్మ దర్శకత్వంలో మ్యాంగో మాస్ మీడియా బ్యానర్ పై రామ కృష్ణ వీరపనేని నిర్మించిన ఈ క్రైమ్ థ్రిల్లర్ అంచనాలను క్రమంగా పెంచుతోంది. నిర్మాతలు ఈ చిత్రం థియేట్రికల్ ట్రైలర్‌ను ఈరోజు



లాంచ్ చేశారు. ట్రైలర్ ఒక థ్రిల్లింగ్ సన్నివే శంతో ప్రారంభమ వుతుంది. పనిమనిషి తన భుజాలపై ఒక బిడ్డతో బెడ్‌రూమ్‌లోకి వెళుతుంది. ఓ మహిళ నిర్జీవంగా ఉరి వేసు కున్న దృశ్యం చూసి భయపడుతుంది. పవర్ ఫుల్ పోలీసు ఆఫీసర్ వచ్చి కేసుని పరిశీలి స్తాడు. ఇది ఆత్మహత్య కాదు హత్యని చెబు తాడు. తరువాత ప్రతి పాత్ర సిక్రెట్ కలిగి వుంటుంది. నిజమైన హంతకుడు ఎవరు? అనే క్యురియాసిటీని క్రియేట్ చేస్తూ చాలా ఎక్సయిటింగ్ ప్రజెంట్ చేశారు.హీరో నవీన్ చంద్ర మాట్లాడుతూ...అందరికీ నమస్కారం. రాకేష్ లాంటి డైరెక్టర్స్ ఇంకా ముందుకు రావాలి. తను చెప్పిన కథ చాలా గమ్మత్తుగా ఉంది. తను కథ చెప్పినప్పుడే సీట్ ఎడ్జ్ కూర్చున్న ఫీలింగ్ కలిగింది. ఈ స్క్రీన్ ప్లే చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. ఈ సినిమా నాకు చాలా డిఫరెంట్ ఎక్స్పీరియన్స్ ఇచ్చింది. రాశి చాలా ఇంటెన్స్ క్యారెక్టర్ చేసింది. ఈ సినిమాలో నా క్యారెక్టర్ ఇంత బాగా రావడానికి కారణం సినిమాలో యాక్టర్స్. వీళ్లంతా అద్భుతంగా పెర్ఫామ్ చేయడంతో నా క్యారెక్టర్ కూడా అద్భుతంగా ఎలివేట్ అయింది. ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు. కథను నమ్మి ఒక్కొక్క సినిమా చేసుకుంటూ ముందుకు వస్తున్నాను. ఎప్పటి లాగే మీ సపోర్టు ఉండాలని కోరుకుంటున్నాను. ఇది చాలా మంచి థ్రిల్లర్. త్వరలోనే రిలీజ్ డేట్ అనౌన్స్ చేస్తాం. ఈ సినిమా పోస్టర్లో ఒక క్లూ ఉంది. అది కనిపెట్టి నాకు మెసేజ్ చేస్తే వాళ్లతో కలిసి నేను సినిమా చూస్తాను. రాకేష్ ఆలోచన నన్ను కట్టిపడేసింది. ఈ సినిమా కోసం మా టీమ్ అంతా డే అండ్ నైట్ హార్డ్ వర్క్ చేసింది. రాకేష్ ఒక ఛాలెంజ్‌గా తీసుకుని ఈ సినిమా చేశాడు. ఈ సినిమా మిస్ అవ్వకండి. చాలా మంచి థ్రిల్లర్ ఇది' అన్నారు.

# 'అర్జున్ S/O వైజయంతి'ని బిగ్ హిట్ చేసిన ఆడియన్స్ కి పాదాభివందనాలు-విజయశాంతి

నందమూరి కళ్యాణ్ రామ్ ఎమోషనల్ బ్లాక్ బస్టర్ అర్జున్ %నా/నా% వైజయంతి. ఈ చిత్రంలో విజయశాంతి పవర్ ఫుల్ పాత్రలో నటించారు. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించి ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. ఏప్రిల్ 18న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ విడుదలైన ఈ మూవీ అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించి సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ బ్లాక్ బస్టర్ సక్సెస్ మీట్ నిర్వహించారు. విజయశాంతి మాట్లాడుతూ... ఈ సినిమాకి ఇంత గొప్ప విజయాన్ని ఇచ్చిన తెలుగు ప్రేక్షకులకు పాదాభివందనాలు. ప్రజలు లేకపోతే ప్రేక్షకులు లేకపోతే ఏ హీరో లేరు, ఏ హీరోయిన్ లేదు. సినిమా హిట్ అయిందంటే ఆ క్రెడిట్ మొత్తం



ప్రేక్షకులదే. హీరోలు హీరోయిన్లకు జోష్ ఇచ్చి నిలబెట్టేది ప్రేక్షకులు. వారిని జీవితాంతం వారిని గుండెల్లో పెట్టుకుంటాం. చాలా సంవత్సరాల తర్వాత శ్రీకాంత్ గారితో కలిసి పని చేయడం ఆనందంగా ఉంది. తనకి ఏ పాత్ర ఇచ్చిన చక్కగా ఒదిగిపోగలరు. బబ్లు నా తమ్ముడు. ఏ పాత్ర ఇచ్చిన అద్భుతంగా చేస్తాడు. డైరెక్టర్ ప్రదీప్ ప్రతి క్యారెక్టర్ని చాలా బ్యాలెన్స్ గా డీల్ చేశారు. ఈ సినిమా క్లైమాక్స్ లో ఒక సీన్ ఉంది. ఆ సీన్ ని వేరే హీరో అయితే ఒప్పుకోరు. ఇంపాజిబుల్. హీరోలకి ఇమేజ్ విషయంలో చాలా లెక్కలు ఉంటాయి. ఈ సినిమాలో కళ్యాణ్ బాబు అంతా రిస్క్ తీసుకుని లాస్ట్ 20 నిమిషాల్ని అద్భుతంగా మలచడంలో ప్రధాన పాత్ర పోషించారు. అంత రిస్క్ చేసిన బాబుకి నిజంగా హాట్సాఫ్ చెప్పాలి. బాబుకి హృదయపూర్వక అభినందనలు. డిఓపి రాంప్రసాద్ అందరినీ అద్భుతంగా చూపించారు. ఈ సినిమాలో ఫస్ట్ ఫైట్ చూసి అభిమానులు చాలా కొత్తగా ఉంది చాలా అద్భుతంగా చేశారు అక్క అని చెబుతుంటే ఆనందం అనిపించింది. ఈ ఫైట్ ని పృథ్వి కంపోజ్ చేశాడు. తనకి ముందే చెప్పాను నేను చాలా ఫైట్లు చేశాను ఇందులో ఏదో ఒక కొత్తదనం ఉంటేనే చేద్దాం అని చెప్పాను. తను ఒక ఐదు సరికొత్త మూమెంట్స్ ని కంపోస్ట్ చేసి చూపించాడు. ఈ సందర్భంగా తనకి థాంక్స్ చెబుతున్నాను .అలాగే క్లైమాక్స్‌లో ఫైట్ చేయించిన రామకృష్ణ మాస్టర్ మాస్టర్ కి థాంక్యూ. ఈ సినిమాకి పనిచేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. దేవుడు దయవల్ల ఈ సినిమా ప్రజలకు నచ్చింది. మా కష్టానికి తగిన ఫలితం దొరకడం ఆనందాన్ని ఇచ్చింది. నిర్మాతలు ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈ సినిమాని భారీగా తరకెక్కించారు. వారి గట్స్ కి హ్యాట్సాఫ్ .మహిళలు ఈ సినిమాకి వస్తున్నారు. అనేక చోట్ల నుంచి ఫోన్లు చేస్తున్నారు. సినిమా బాగుందని చెప్తున్నారు. తల్లి కొడుకుల ఎమోషన్తో కూడుకున్న కథ ఇది. మహిళలందరూ కూడా ఈ సినిమాకి వస్తున్నారు చూస్తున్నారు ఆస్వాదిస్తున్నారు. ప్రతి సినిమా ఆడాలని మేము కోరుకుంటున్నాం అన్నారు.



# నాలుగైదు రోజులపాటు మాట్లాడుకునేలా సారంగపాణి జాతకం

వెర్సటైల్ స్టార్ ప్రియదర్శి టైటిల్ రోల్ ప్లే చేసిన చిత్రం "సారంగపాణి జాతకం". "జెంటిల్ మ్యాన్, సమ్మోహనం" చిత్రాల అనంతరం ఇంద్రగంటి మోహనకృష్ణ - శివలెంక కృష్ణప్రసాద్ కలయికలో తెరకెక్కిన ఈ చిత్రం ఏప్రిల్ 25న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీదేవీ మూవీస్ బ్యానర్‌పై నిర్మించిన ఈ చిత్రంలో హీరోయిన్‌గా రూపా కొడవాయూర్, కీలక పాత్రల్లో వెన్నెల కిషోర్, వైవా హర్ష, అవసరాల శ్రీనివాస్, సాయి శ్రీనివాస్ వడ్లమాని తదితరులు నటించారు.

**చాలా రోజుల తర్వాత జంధ్యాల, ఈవీవీ మాదిరిగా ఒక పూర్తిస్థాయి వినోదాత్మక చిత్రాన్ని తీసుకొస్తున్నారు.. ఇదంతా ఎలా కుదిరింది?**

ఇంద్రగంటి మోహన కృష్ణ: ఒకప్పుడు తెలుగులో సంవత్సరానికి కనీసం ఐదారు పూర్తిస్థాయి వినోదాత్మక చిత్రాలు వచ్చేవి. ఇప్పుడు వాటి సంఖ్య తగ్గింది. ఎక్కువ యాక్షన్ వైపే వెళ్తున్నాము. ఒకటి రెండు కామెడీ చిత్రాలు వస్తున్నప్పటికీ.. కథ, క్యారెక్టర్ డిపెండెడ్ హ్యూమర్ కాకుండా కేవలం రెండు మూడు సీన్లకు కామెడీని పరిమితం చేస్తున్నారు. అలా కాకుండా ఒక కథ ఆధారంగా చేయాలనే కోరిక గత ఐదారు ఏళ్లుగా ఉంది. ఒక రఫ్ ఐడియా కూడా ఉంది. ఇక యశోద సినిమా తర్వాత ఒక రోజు నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్ సమ్మోహనం చేసి ఐదేళ్లు అయిపోయాయి. మళ్ళీ మనం ఒక సినిమా చేద్దామని నాతో అన్నారు. అప్పుడే నా దగ్గర ఉన్న ఐడియా గురించి చెప్పాను. ఆయనకు కూడా బాగా నచ్చింది. సినిమా చేద్దామన్నారు. కరెక్ట్‌గా అదే సమయంలో నేను ప్రియదర్శి నటించిన బలగం అనే సినిమా చూశాను. ఆ తర్వాత సేవ్ ద టైగర్స్ అనే వెబ్ సిరీస్, ఆహా కోసం అతను చేసిన మెయిల్ అనే సినిమా చేశాను. అవన్నీ చూసాక దర్శితో ఒక హ్యూమరస్ సినిమా చేయొచ్చని నాకు అనిపించింది. దర్శికి కాల్ చేసి విషయం చెప్పగా.. తప్పకుండా చేస్తా సార్ అని చెప్పడం జరిగింది. 2023 నవంబర్‌లో సినిమా చేద్దామని నిర్ణయించుకున్న తర్వాత పనులన్నీ టక టక జరిగిపోయాయి. 2024 మార్చిలో షూటింగ్ స్టార్ట్ చేశాము.

**సారంగపాణి జాతకం ఎలా ఉండబోతుంది?**

సాధారణంగా కామెడీ అనగానే ఒక స్టాండర్డ్ బంచ్ ఆఫ్ కమెడియన్స్ ఉంటారు. అలా కాకుండా ఈ సినిమాలో అందరూ అంతకు ముందు వేయనటువంటి కొత్త పాత్రలను చేశారు. ఇదొక ఫుల్ ఫ్లెడ్జ్ లైట్ హార్టెడ్ ఫన్ ఫిల్మ్. సమ్మర్‌లో సరదాగా సినిమాకు వెళ్లి చూసి నవ్వుకుంటూ అక్కడికక్కడే దులుపుకుని వచ్చేసేలాగా కాకుండా.. ఇంటికి వెళ్లాక కూడా నాలుగైదు రోజుల పాటు పాత్రలు, డైలాగ్స్ గురించి మాట్లాడుకునేలా ఉండాలి అనుకుని తీసిన సినిమా ఇది. అలాగే నాకు చాలా తృప్తిని ఇచ్చిన సినిమా ఇది. సాధారణంగా ప్రతి సినిమాతో ప్రతి దర్శకుడికి ఎంతోకొంత అసంతృప్తి ఉంటుంది. అంటే టెక్నికల్‌గానో, బడ్జెట్ పరంగానో.. అనుకు న్నట్లుగా సినిమా రాలేదని భావిస్తుంటారు. అలా చాలా తక్కువ అసంతృప్తి ఉన్న సినిమా ఇది. మ్యాగ్జిమం అనుకున్నట్లుగా సినిమాను తీయగలిగాను. మంచి నటులు దొరికారు.. వ్యక్తిగతంగా సారంగపాణి జాతకం సినిమాతో చాలా సంతోషంగా ఉన్నాను.

**ఈ సబ్జెక్ట్‌లో చూసుకుంటే అండర్ లైనింగ్ ఎలిమెంట్ జాతకం. మీరు జాతకాలను ఎంతవరకు నమ్ముతారు..? ఈ సబ్జెక్ట్ కోసం మీరు చేసిన హెూమ్ వర్క్ ఏంటి..?**

ఇంద్రగంటి మోహన కృష్ణ: సబ్జెక్ట్ ఏదైనా హెూమ్ వర్క్ అయితే కచ్చితంగా చేయాలి. అయితే జాతకాల విషయంలో నేను మధ్యంగా ఉన్నాను. ఎందుకంటే నాకు చెప్పినవి కొన్ని జరిగాయి.. కొన్ని జరగలేదు. 2016 జూన్ లో %-% జెంటిల్ మాన్ సినిమా విడుదలైంది.

# ఏప్రిల్ 25న 'సూర్యాపేట్ జంక్షన్'

ఈశ్వర్, నైనా సర్వర్ జంటగా అభిమన్యు సింగ్ కీలక పాత్రలో నటించిన మూవీ 'సూర్యాపేట్ జంక్షన్'. యోగాలక్ష్మి ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై అనీల్ కుమార్ కాట్రగడ్డ, ఎన్ శ్రీనివాసరావు నిర్మాణంలో, రాజేష్ నాదెండ్ల దర్శకత్వంలో రూపొందిన ఈ మూవీ ఈ నెల 25న థియేటర్ లలో విడుదల కాబోతుంది. ప్రముఖ నటుడు అభిమన్యుసింగ్ కీలక పాత్రలో నటించారు. గ్లోబల్ సినిమాస్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా తెలుగు రాష్ట్రాలలో గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో ఈశ్వర్ మాట్లాడుతూ... ఇప్పటికే రిలీజైన టీజర్, ట్రైలర్ కు డిజిటిల్ మీడియాలో మంచి రెస్పాన్స్ వచ్చింది. రీసెంట్ గా రిలీజైన "మ్యాచింగ్.. మ్యాచింగ్" సాంగ్ తో పాటు టీజర్ ట్రైలర్‌కు మంచి రెస్పాన్స్ రావడంతో సినిమాపై అంచనాలు మరింతగా పెరిగాయి. మంచి కథ ఉంటే తెలుగు ప్రేక్షకులు అదరిస్తారు, హిట్టు చేస్తారని ఎన్నో సార్లు రుజువైంది. అందుకే ఈ సినిమా చేశాం. సినిమాలో యాక్షన్ సీన్స్ కూడా చాలా సహజంగానే ఉంటాయి. ఈ నెల 25న రిలీజ్ అయ్యే ఈ సినిమాను థియేటర్ లలో చూసి మీరందరూ మమ్మల్ని అదరిస్తారని ఆశిస్తున్నాను" అని అన్నారు. ప్రొడ్యూసర్ అనిల్ కుమార్ కాట్రగడ్డ మాట్లాడుతూ... "మా సూర్యాపేట్ జంక్షన్ మూవీ ఈ నెల 25న ఆంధ్రా, తెలంగాణాలలో గ్లోబల్ సినిమా డిస్ట్రిబ్యూషన్ లో విడుదల కావడం ఆనందంగా ఉంది. ఈ సందర్భంగా సునీల్‌కి, రాంమోహన్‌కి ధన్యవాదాలు తెలుపుతున్నాం. మా సూర్యాపేట్ జంక్షన్ సినిమాని థియేటర్‌లలో ప్రతి ఒక్కరూ చూడాలని విజ్ఞప్తి చేస్తున్నాం" అని అన్నారు.



# 'డియర్ ఉమ' మహిళలందరికీ అంకితం

సుమ చిత్ర ఆర్ట్స్ బ్యానర్ మీద సుమయ రెడ్డి రచయితగా, నిర్మాతగా, హీరోయిన్‌గా నటించిన చిత్రం 'డియర్ ఉమ'. ఈ సినిమాను సాయి రాజేష్ మహదేవ్ తెరకెక్కించాడు. రధన్ సంగీత దర్శకుడిగా, రాజ్ తోట కెమెరామెన్‌గా పని చేశారు. ఇక ఈ చిత్రం ఏప్రిల్ 18న విడుదలై మంచి ఆదరణను దక్కించుకుంది. ప్రేక్షకులు డియర్ ఉమ చిత్రానికి మంచి విజయాన్ని అందిస్తున్నారు. ఈ క్రమంలో చిత్రయూనిట్ సక్సెస్ మీట్ నిర్వహించి ప్రేక్షకులకు థాంక్స్ చెప్పింది. ఈ కార్యక్రమంలో.. సుమయ రెడ్డి మాట్లాడుతూలి .. 'డియర్ ఉమ చిత్రానికి మీడియా ఎంతగానో సపోర్ట్ చేసింది. ఈ చిత్రానికి వస్తున్న రెస్పాన్స్ చూసి నాకు ఎంతో ఆనందమేస్తుది. ఎన్నో సినిమాలు ఇంకా బయటకు రావడం లేదు. కానీ మేం మాత్రం సక్సెస్ ఫుల్‌గా సినిమాను రిలీజ్ చేశాం. అదే నాకు పెద్ద సక్సెస్. మా సినిమాకు మంచి రెస్పాన్స్ వస్తోంది. ఆడియెన్స్ మా చిత్రాన్ని ఆదరిస్తున్నారు. రాష్ట్రంలో ఉన్న మహిళలందరికీ ఈ చిత్రాన్ని అంకితం చేస్తున్నాను. మా అమ్మ, తమ్ముడు, మా టీం సహకారం వల్లే ఈ స్థాయి



వరకు వచ్చాను. రధన్ సంగీతం అందరినీ ఆకట్టుకుంది. హాస్పిటల్‌లోనే మన జీవితం ప్రారంభం అవుతుంది.. అక్కడే మన జీవితం ముగుస్తుంది. ఇలాంటి ఓ మంచి సబ్జెక్ట్ మీద తీసిన మా డియర్ ఉమ చిత్రాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని కోరుతున్నాను. మా సినిమాను ఆదరిస్తున్న ప్రతీ ఒక్కరికీ థాంక్స్' అని అన్నారు. దర్శకుడు సాయి రాజేష్ మహదేవ్ మాట్లాడుతూలి .. 'ప్రస్తుతం జనాలు థియేటర్లకు రావడం లేదు. కానీ మీడియా, మౌత్ టాక్ వల్లే థియేటర్లకు ఆడియెన్స్ వస్తున్నారు. మా సినిమాను ఇంతగా సపోర్ట్ చేస్తున్న మీడియాకు థాంక్స్. మా చిత్రానికి మంచి రివ్యూలు ఇచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ కూడా మంచి సినిమాను ఎంకరేజ్ చేసి సక్సెస్ చేస్తూనే ఉంటారు అన్నారు.

**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**